

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

3-7-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 152 పేజీలు: 16 వెల: 6.50


బంగ్లా మాజీ అధ్యక్షురాలు హసీనాకు జైలు శిక్ష

వర్జిన్ ఎయిర్‌లైన్స్ విమానంలో పాము

5లో

# నా కష్టం పేదల కోసమే



బుధవారం కుప్పంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

## ఇంటికి పెద్ద కొడుకుగా సేవలు అందిస్తున్నా

## నాది అభివృద్ధి, సంక్షేమ యజ్ఞం

### కుప్పం ఎయిర్‌పోర్టుకు భూమిలిచ్చేవారికి పూర్తి న్యాయం చేస్తాం

### రూ. 1207 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**కుప్పం, జూలై 2 ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తానని ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ముఖ్యమంత్రిగా తాను కష్టపడేది పేదల కోసమేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రెండురోజుల కుప్పం పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం తులసినాయనపల్లి వద్ద బుధవారం నిర్వహించిన ప్రజావేదిక బహిరంగ సభలో సిఎం పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయంలో ప్రజలకు సంక్షేమం ఇస్తూ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం అభివృద్ధి కంటే సంక్షేమం స్పీడ్ అందుకుందని పేర్కొన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం కంటే డబుల్ సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నామన్నారు.

అప్పులతో సంక్షేమం శాశ్వతం కాదన్నారు. ఇంటికి పెద్ద కొడుకుగా తాను రాష్ట్ర ప్రజలకు సేవలు అందిస్తున్నానన్నారు. రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఉన్నా దిగమింగి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాను గతేడాది జూన్ నెలలో ఎన్నికల్లో గెలిస్తే ఏప్రిల్ నెలనుంచే పెన్షన్లు అందించానని గుర్తు చేశారు. దేశంలో మరెక్కడైనా నాలుగువేలు పెన్షన్ అందిస్తున్నారా? అని ప్రశ్నించారు. దివ్యాంగులకు 6వేలు, కిడ్నీబాధితులకు 10వేలు, మంచానికి పరిమితమైన వారికి 15వేల వంతున జీతంలా వారికి పెన్షన్ అందిస్తున్నామన్నారు. 12రెట్లు పెంచి పింఛన్ ఇస్తోంది ఎన్డీయే కూటమి ప్రభుత్వమేనన్నారు. తనకు అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని పేర్కొన్నారు. ప్రజలు కూడా ఏనాయకుడు తమకు అండగా ఉంటారో ఎవరినుంచి వారి జీవితాల్లో వెలుగులు వస్తాయో ఆలోచించాలని సూచించారు. తనది అభివృద్ధి, సంక్షేమ యజ్ఞం అని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాల కోసం >>2



## బ్రిక్స్ దేశాల మధ్య సంబంధాలు పటిష్టం

### రియో డి జనీరోలో వివిధ దేశాలతో భేటీ కానున్న ప్రధాని

### ఘనాలో మోడీకి ఘనస్వాగతం

**ఆక్రా(ఘనా),జులై 2:** ఐదుదేశాలపర్యటనలోభాగంగా బుధవారం ఆఫ్రికా దేశం ఘనా రాజధాని ఆక్రాకు చేరుకున్న ప్రధాని నరేంద్రమోడీకి ఘనస్వాగతం లభించింది. అక్కడి అంతర్జాతీయ విమానాశ్రయంలో అధ్యక్షుడు జాన్ డ్రమాని మహామా మోడీకి సాదర స్వాగతం పలికి తన మంత్రివర్గ సహచరులను పరిచయంచేసారు. అనంతరం సాయుధదళాల గౌరవ వందనం స్వీకరించారు. అధ్యక్ష భవనంలో ఘనా అధ్యక్షుడు మహామాతో ద్వైపాక్షిక భేటీ జరిపారు. భారత్ శాంతియుతమైన బహుళ ధృక్కోణాల అభివృద్ధి ప్రపంచాన్ని కోరుకుంటోందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. బ్రిక్స్ దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే లక్ష్యానికి కట్టుబడి భారత్ పనిచేస్తుందన్నారు. బ్రిక్స్‌లో ఒక వ్యవస్థాపక దేశం హోదాలో ఆ కూటమి బలోపేతానికి అన్ని రకాల చర్యలను చేపడతామని మోదీ వెల్లడించారు.

ఈ సదస్సు సందర్భంగా రియో డీ జనీరోలో తాను వివిధ దేశాల ప్రభుత్వాధినేతలతో భేటీ అయి, ద్వైపాక్షిక అంశాలపై చర్చిస్తానన్నారు. బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులాడిసిల్వతో జరిగే సమావేశంలో గ్లోబల్ సౌత్ దేశాల బలోపేతంపై ముఖ్య చర్చ జరుగుతుందన్నారు. ఐదు దేశాల పర్యటన కోసం ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ఉదయం ఢిల్లీ నుంచి బయలుదేరారు.



బుధవారం ఉపాధ్యాయురాలు కల్యాణి కుమారిని సత్కరిస్తున్న మంత్రి లోకేష్

# ప్రభుత్వ విద్యను బలోపేతం చేయండి

### ఉపాధ్యాయులను కోరిన మంత్రి లోకేష్

### ఇక విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృష్టి పెడతాం

### 'షైనింగ్ టీచర్'ను ఘనంగా సత్కరించిన మంత్రి

**విజయవాడ, జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ విద్య బలోపేతం చేసే పవిత్ర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విద్యాశాఖలో మొదటి ఏడాది సంస్కరణలు పూర్తయ్యాయన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే ఏకైక ఆశయంతో పనిచేస్తున్నామన్నారు. ఇకపై విద్యార్థుల అభ్యసన ఫలితాలపై దృషిసారిస్తామన్నారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం మారుమూల గిరిజన గ్రామం జెఎం తండాలోని ప్రభుత్వ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలో వృత్తిపట్ల అంకితభావం చూపి అద్భుత ఫలితాలు సాధిస్తున్న ఉపాధ్యాయురాలు ఎం.కల్యాణి కుమారిని కుటుంబంతో సహా ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని మంత్రి నారా లోకేష్ "షైనింగ్ టీచర్' పేరుతో ఘనంగా సత్కరించారు.

**విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారు**

2017లో జెఎం తండా మండల పరిషత్ ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలకు బదలీ అయిన ఉపాధ్యాయురాలు కల్యాణి తన అంకితభావంతో పాఠశాల రూపురేఖలు మార్చి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయులందరికీ ఆమె ఆదర్శంగా నిలిచారు. తాను బాధ్యతలు చేపట్టేనాటికి పాఠశాలలో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు కేవలం 14 మంది విద్యార్థులు మాత్రమే ఉండగా అందులో ఇద్దరు మాత్రమే క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేవారు. ఒకానొక దశలో పాఠశాలను మూసివేయాలని భావించారు. ఉపాధ్యాయురాలిగా ఆమె బాధ్యతలు చేపట్టిన తర్వాత సొంత నిధులతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు పాఠశాలలో మౌలికసదుపాయాల కల్పనకు కృషిచేశారు. తన పనితీరుతో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించారు. దీంతో 2020-21 విద్యాసంవత్సరానికి విద్యార్థుల సంఖ్య 53కి పెరిగింది.

విద్యార్థిగా మారిన విద్యాశాఖ మంత్రి 'షైనింగ్ టీచర్'తో సమావేశం సందర్భంగా విద్యార్థిగా మారిన విద్యశాఖ మంత్రి లోకేష్.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం చేపట్టాల్సిన చర్యలపై ఉపాధ్యాయురాలి నుంచి ఎంతో హుందాగా సలహాలు సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు కల్యాణి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో కూడా మంచి విద్య లభిస్తుందనే నమ్మకం తల్లిదండ్రుల్లో కల్పించాలి. స్టార్ ఆఫ్ ది వీక్ పేరుతో ప్రతి సోమవారం హోం వర్క్, హాజరు, క్రమశిక్షణ, ప్రేయర్, హ్యాండ్ రైటింగ్, వ్యక్తిగత >>2

# సిఆర్‌డిఏ రీజియన్‌లో తాజా భూసేకరణ

## లాండ్ పూలింగ్ స్కీంకు నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ, జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి మినహా మిగిలిన రాజధాని ప్రాంతంలో భూసమీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ రాజధాని ప్రాంత ల్యాండ్ పూలింగ్ స్కీం2025 రూల్స్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రజా రాజధాని నిర్మాణానికి అవసరమైన ప్రాజెక్టులు ఎయిర్‌పోర్టులు, పోర్టులు, ఇతర వసతులు కల్పించేందుకు స్వచ్ఛంద భూసేకరణ యంత్రాంగం అవసరమని సీఆర్‌డీఏ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. భూ యజమానులు, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మధ్య పరస్పర సమన్వయంతో భూసమీకరణ పథకం చేపట్టాలని నిర్ణయించారు. రైతులు లేదా రైతుల బృందం నుంచి భూమిని సమీకరించి అభివృద్ధి చేసేందుకు నిబంధనలు నిర్దేశిస్తూ రాజధాని ప్రాంత భూసమీకరణ పథకం(సూత్రీకరణ,అమలు)రూల్స్,2025ను రూపొందించారు. ఈ నిబంధనలు రాజధాని నగరం మినహా మిగిలిన రాజధాని ప్రాంతంలో ప్రాజెక్టులకు భూమి సమీకరించేందుకు వినియోగిస్తారు. ఆ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి నోటిఫికేషన్ జారీచేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏపీ రాజధాని ప్రాంత ల్యాండ్ పూలింగ్ స్కీం2025 రూల్స్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రజా రాజధాని నిర్మాణానికి అవసరమైన ప్రాజెక్టులు ఎయిర్‌పోర్టులు, పోర్టులు, ఇతర వసతులు కల్పించేందుకు స్వచ్ఛంద భూసేకరణ యంత్రాంగం అవసరమని సీఆర్‌డీఏ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. భూ యజమానులు, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మధ్య పరస్పర సమన్వయంతో భూసమీకరణ పథకం చేపట్టాలని నిర్ణయించారు. రైతులు లేదా రైతులబృందంనుంచి భూమిని సమీకరించి అభివృద్ధి చేసేందుకు నిబంధనలు నిర్దేశిస్తూ రాజధాని ప్రాంత >>2

# రైతు సంక్షేమానికే పెద్దపీట

### తాటిపూడి నీటిని మళ్లించే ఆలోచన లేదు: మంత్రి కొండపల్లి శ్రీనివాస్



బుధవారం తాటిపూడి జలాశయం నుంచి సాగునీటిని విడుదల చేస్తున్న మంత్రి శ్రీనివాస్

**విజయనగరం, జులై 2 (ప్రభాతవార్త ప్రతినిధి) ;** రైతుల అభివృద్ధికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లాలోని గంట్యాడ మండలం బుచ్చి అప్పారావు తాటిపూడి జలాశయం నుంచి సాగునీటిని మంత్రి శ్రీనివాస్ బుధవారం ఉదయం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ఏడాది ముందుగానే వర్షాలు కురవడంతో, పంటలు బాగా పండాయని, రైతులు సంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ఈ ఏడాది కూడా అదే అనుకూల పరిస్థితి నెలకొంటుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు ఎంతో కష్టపడి చెరువులను తవ్వించి వాటిని తాటిపూడి జలాశయానికి అనుసంధానం చేశారని, దానివల్ల పంటలు బాగా పండేవని వివరించారు. ప్రస్తుతం ఎక్కడైనా నీటికి ఇబ్బంది ఏర్పడినా, చెరువులు దెబ్బతిన్నా, వాటిని పునరుద్ధరించేందుకు ప్రతిపాదనలు చేస్తే, మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. వ్యవసాయానికి ప్రయోజనం కలిగించే వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. మంచి పంటలను పండించి సమాజానికి అందించాలని కోరారు. ఎంఎస్ఎంఈ పార్కు నీటి సరఫరాకు సంబంధించి గత ప్రభుత్వ హయాంలోనే జిఒ వచ్చిందని, అయినప్పటికీ కొంతమంది రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు.

తాటిపూడి నీటిని విశాఖపట్నం తాగునీటి అవసరాలకు, ఆయకట్టు రైతులకు మాత్రమే వినియోగిస్తామని, దారి మళ్ళించే ఆలోచన లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంవి రమణ, తాహసీల్దార్ నీలకంఠేశ్వరరెడ్డి, ఎంపిడిఓ రమణమూర్తి, డిఈలు రామునాయుడు, శ్రీచరణ్, తాటిపూడి ఆయుకట్టు దారుల సంఘం అధ్యక్షులు కె.జగన్నాథరావు, కూటమి నాయకులు కొండపల్లి కొండలరావు, భాస్కరనాయుడు, రొంగలి కృష్ణ, ఇతర ఆయుకట్టు సంఘాల నాయకులు, డైరెక్టర్లు తదితరులు కూడా పాల్గొన్నారు.



ఐపిఎస్ అధికారి

# సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా

### భారత్ పోలీసు సేవకు గుడ్‌బై

**విజయవాడ జులై 2 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐపిఎస్ అధికారి సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా చేసారు. ఈ సందర్భంగా ఆయన మీడియాకు ఇచ్చిన సమాచారంలో తాను భారత్ పోలీసు సేవలకు స్వచ్ఛందంగా రాజీనామా చేశానన్నారు. ఇది పూర్తిగా వ్యక్తిగత కారణాలతో దీర్ఘకాలిక ఆలోచన తర్వాత తీసుకున్న నిర్ణయమని వివరించారు., నా జీవన లక్ష్యాలు, కుటుంబ సభ్యుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఒక స్పష్టమైన నిర్ణయంగా ఇది చెప్పవచ్చు. ఇటీవల కొన్ని వర్గాలు నా రాజీనామాకు కారణంగా ఒత్తిళ్లు, వేధింపులు ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అటువంటి ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, అపోహలకు గురిచేసే విధంగా ఉన్నాయని నేను స్పష్టంగా తెలియజేస్తున్నాను అన్నారు. తన రాజీనామా లేఖను డిజిపికి పంపినట్లు ఆయన తెలిపారు. తాను ఐఐఎం విద్యార్థినని.. ఈ నేపథ్యంలో తనకు మంచి ఆఫర్ రావడంతో ఈ ఐపిఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు సిద్ధార్థ్ కౌశల్ వివరణ ఇచ్చారు. తాను ఒత్తిళ్ల కారణంగా ఈ ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు వస్తున్న వార్తల్లో ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. తన రాజీనామా స్వచ్ఛందంగా స్వతంత్రంగా, ఎటువంటి బల >>2

# మెడికల్ కాలేజీలపై నిఘా

### ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ క్రియాశీలకంగా వ్యవహరించాలి: వర్సిటీ సంస్కరణకోసం కమిటీ: మంత్రి సత్యకుమార్

**విజయవాడ, జులై2, ప్రభాతవార్తప్రతినిధి:** రోగ నియంత్రణాంశాలు,నివారణలేని వ్యాధులను ఎలా అదృశ్యం చేయాలనే దిశలో ఏపీ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీలో పరిశోధనలు జరగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్వ్యాఖ్యానించారు. నూతనమై వైద్య విధానాలు,వ్యాధి నివారణ,నియంత్రణంశాలపై నూతనంగా వచ్చే మెడికల్ గ్రాడ్యుయేట్స్ సమర్థమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. 39 ఏళ్ల చరిత్ర కలిగిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ పనితీరును వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ రెండు గంటలకు పైగా బుధవారం విశ్వవిద్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సమగ్రంగా సమీక్షించారు. 1986లో విశ్వవిద్యాలయం ఏర్పాటైనప్పట్నించీ వైద్యారోగ్య శాఖా మంత్రి స్థాయిలో సమీక్ష జరగడం ఇదే మొదటిసారి అని అధికారులు తెలపగా మంత్రి ఆశ్చర్యపోయారు. పలు ప్రధాన విషయాల్లో విశ్వవిద్యాలయం పనితీరు మెరుగుపడాలని మంత్రి వ్యాఖ్యానించారు. గతానికి భిన్నంగా ఇకనుంచి విశ్వవిద్యాలయం క్రియాశీలకంగా వ్యవహరించి వైద్య విద్య వికాసానికి కృషి చేయాలని ఆయన ఆదేశించారు.ఎంతో ప్రాధాన్యత కలిగిన డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ప్రధాన విషయాలపై దృష్టి పెట్టకుండా సాధారణ బాధ్యతల నిర్వహణతో సాగుతోందని మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో విద్యాబోధన నాణ్యతను పెంచడంపై ఇంతవరకు దృష్టి సారించిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. కేవలం సిలబస్ తయారీ, పరీక్షల నిర్వహణకు పరిమితమవడం డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం చట్టం స్ఫూర్తిని, ఆశయాలను నిర్లక్ష్యం చేసినట్టవుతుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య విద్య ప్రమాణాల పెంపు దిశగా విశ్వవిద్యాలయం చేపట్టిన తనిఖీలు, వాటికి సంబంధించిన నివేదికల వివరాలు అడిగిన మంత్రికి ఈ దిశగా నిర్దిష్టమైన ప్రయత్నాలు జరగలేదని అధికారులు తెలపగా మంత్రి అంసతృప్తిని వ్యక్తం చేశారు. ఉన్నత వైద్య విద్య నాణ్యత కోసం మోలిక సదుపాయాలు, బోధానా తీరులు, వైద్యులు, విద్యార్థుల హాజరుపై పటిష్టమైన నిఘావిధానాన్ని రూపొందించాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు.

# జైలు నుంచి వంశీ విడుదల

**విజయవాడ, జులై2,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీ నేత వల్లభనేని వంశీ బుధవారం విజయవాడ జైలు నుంచి విడుదలయ్యారు. నకిలీ ఇళ్లపట్టాల కేసులో వంశీకి నూజివీడు కోర్టు నిన్న బెయిల్ మంజూరు చేసింది.ఆయనను కోర్టు జారీ చేసిన అన్ని ధృవీకరణ పత్రాలను పరిశీలించిన మీదట జైలు అధికారులు ఆయనను విడుదల చేయడానికి అనుమతించారు. వివిధ కేసుల్లో దాదాపు 137 రోజులుగా వంశీ జైలులో ఉన్నారు. ఇతర కేసుల్లో ఆయన బెయిల్ లభించినప్పటికి,ఇళ్లపట్టాల కేసులో బెయిల్ మంజూరు కాకపోవడంతో ఇప్పటి వరకు రిమాండ్‌లో ఉన్నారు.నూజివీడు కోర్టు ఇళ్ల పట్టాల కేసుల్లో బెయిల్ ఇవ్వడంతో రిమాండ్ నుంచి బయటకు వచ్చారు.2019 సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నకిలీ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారంటూ వంశీపై ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ బెయిల్ కోసం నూజివీడు కోర్టును ఆశ్రయించారు. దీనిపై నాలుగు వారాల క్రితమే వాదనలు ముగిసాయి. మంగళవారం వంశీకి కోర్టు బెయిల్ మంజూరు చేసింది.వంశీపై ఉన్న రెండు కేసుల్లో కూడా గత నెలలోనే ఆయనకు బెయిల్ మంజూరు అయ్యింది. తాజాగా నకిలీ ఇళ్లపట్టాల కేసులో బెయిల్ రావడంతో ఈరోజు వంశీ జైలు నుంచి విడుదలయ్యారు.

బిజెపి జాతీయ మండలికి

# రాష్ట్రం నుంచి 40 మంది

### వారిలో మాజీ సిఎం కిరణ్, పురందేశ్వరి, సోము వీర్రాజు తదితరులు

**విజయవాడ జులై 2 ప్రభాతవార్త ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎపి నుంచి 40 మందికి చోటు దక్కింది. వీరిలా మాజీ సిఎం ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డితో పాటు దగ్గుబాటి పురందేశ్వరి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, సిఎం రమేష్ పాకా వెంకట సత్యనారాయణ, సత్యకుమార్ యాదవ్, పి.విష్ణుకుమార్, జివిఎల్ నరసింహారావు, సోము వీర్రాజు ఉన్నారు. కురసా ఉమామహేశ్వరరావు, పంగిరాజారావు, పైడి వేణుగోపాల్, రెడ్డి పావని, ఎస్.కాశీవిశ్వనాథరాజు, పిల్లా రామకుమారి, వి.సూర్యనారాయణరాజు, అయ్యాజీ వేమ, ఆర్.శ్రీదేవి, సీతారామాంజనేయ చౌదరి, బి.నిర్మల కిషోర్ వైఎస్ ,చౌదరి, సాధినేని యామినీశర్మ, బిట్ర వెంకట శివన్నారాయణ, కృపారావు, అన్నెం సతీష్, ముప్పల వెంకటరమణ, లంకా దినకర్, దారా సాంబయ్య, ఎస్.సురేష్‌రెడ్డి, ముని సుబ్రహ్మణ్యం, ఎస్.దయాకర్‌రెడ్డి సి.బాబు, నిషిద రాజు, ఆదినారాయణరెడ్డి, ఎస్.విష్ణువర్ధన్ దేవానంద్, పి.వి. పార్థసారథి, సీహెచ్.సావిత్రి మేడా మురళి, అంకల్‌రెడ్డిలకు జాతీక కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కల్పించారు.

## పవన్, అన్నామలైకి

# అండగా ఉంటాం

### వారిపై తమిళ ప్రభుత్వం కేసులు మురుగన్‌పై దాడివంటిదే

### హిందూ ధార్మిక సదస్సులో రాష్ట్ర బిజెపి కొత్త అధ్యక్షుడు మాధవ్

**విజయవాడ,జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:** హిందు,సనాతన ధార్మిక సమాజ పరిరక్షణ భారతీయులందరి బాధ్యతని ఎపి బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. హైందవ, సనాతన ధర్మాలకు విఘాతం కలిగించాలని ప్రయత్నించే వారి చర్యలను తీవ్రంగా ప్రతిఘటిస్తామన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, బిజెపి నేతలపై తమిళనాడు ప్రభుత్వం కేసు పెట్టడంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో తమిళనాడు ప్రభుత్వంపై మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్, బిజెపి నేతలపై తమిళనాడులో కేసు పెట్టడం మురుగన్‌పై దాడిగా భావిస్తామని అన్నారు. బుధవారం విజయవాడలో జాతీయ హిందూ ధార్మిక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ్ మీడియాతో మాట్లాడారు.

అన్నామలైకి అండగా పవన్ కల్యాణ్ కూడా రంగంలోకి దిగారని చెప్పారు. పవన్ కల్యాణ్, అన్నామలైకి తాము అండగా ఉంటామని మాధవ్ ఉద్ఘాటించారు. గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి సూచించారు. ఉత్తరాదిలో చాలా దేవాలయాలు



మద్యం, మాంస రహితంగా ఉన్నాయని వెల్లడించారు. తిరుమల, తిరుపతిలను కూడా మద్యం, మాంస రహితంగా చేయాలని కోరారు. తిరుమల తిరుపతిని పవిత్రంగా ఉంచి.. టెంపుల్ సిటీగా ప్రకటించాలని సూచించారు.

దేవాలయాల భూములు, ఆస్తులను సంరక్షించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి కోరారు. దేవాలయాల భూములు, ఆస్తులను సంరక్షించాలని స్వామి శ్రీనివాసానంద సరస్వతి కోరారు.పలువురు మఠాధిపతులు, పీఠాధిపతులు, మాధవ్, గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

03-07pg2fBPGOL.qxd:03-07pg2fBPGOL.qxd 01/01/01 9:58 AM Page 1



# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## ఫారము - 7

### జిల్లా కలెక్టరు వారి కార్యాలయము, నెల్లూరు.

ఆర్.సి.జి2.311/2024 — తేది. 02.07.2025

19 విభాగం (1) మరియు నియమము 25(1)మేరకు

(భూసేకరణలో న్యాయమైన పరిహారం 2013 పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం పారదర్శకత (నెం: 30/2013)

### డిక్లరేషను

ఈ క్రింద షెడ్యూల్ లో నిర్దిష్ట పరచిన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, **కావలి మండలము చెన్నాయపాలెం గ్రామము**లోవున్న భూముల విస్తీర్ణము **ఎ.492.83 సెంట్లు** భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, మంగళగిరి వారు కావలి మండలము **చెన్నాయపాలెం గ్రామము** నందు పారిశ్రామిక కూడలి/ పరిశ్రమలు స్థాపించుట కొరకు భూములు అవసరమై వున్నవని, శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, వారు భావించివున్నారు. భూములు ప్రజా ప్రకారం విచారించి 15 విభాగం 13 ప్రయోజార్థం సేకరించుటలో ఆసక్తిగల వ్యక్తుల ఆక్షేపణలు మరియు వాటిని చట్టంచిన పిమ్మట ఈ క్రింది షెడ్యూల్‌లోని భూములు సేకరించుటకు జిల్లా కలెక్టరు వారు తృప్తిచెందివున్నారు. ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, కాకినాడ వారు భూసేకరణకు కావలసిన మొత్తమును డిపాజిట్ చేసివున్నందున న్యాయమైన పరిహారం పునరావాసం మరియు పునఃస్థాపన పారదర్శకత చట్టం 2013 లోని విభాగము 19(1) మేరకు ఈ క్రింది డిక్లరేషను చేయుచున్నారు.

### డిక్లరేషను

ఈ క్రింది షెడ్యూలు నందు కనబరచిన విస్తీర్ణం **ఎ.492.83 సెంట్లు** గల భూములను కొంచెం తక్కువ ఎక్కువ అంతియే గాని ప్రజాహిత కార్యాలకు అంటే గాని అనగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు మంగళగిరి వారు కావలి మండలము చెన్నాయపాలెం గ్రామము నందు పారిశ్రామిక కూడలి పరిశ్రమలు స్థాపించుట/నిమిత్తము అవసరమైనట్లు న్యాయమైన పరిహారం పునరావాసం మరియు పునఃస్థాపన చట్టం, పారదర్శకత, 2013లోని విభాగము 19(1) మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లావారు ప్రకటించుచున్నారు సదరు భూములకు సంబంధించిన ప్లానును శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు వారి కార్యాలయములో ఉంచడమైనది. దానిని కార్యాలయ పనివేళలలో పనిదినములలో తనిఖీ చేసుకొనవచ్చును.

### షెడ్యూల్

జిల్లా: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు — మండలం: కావలి — గ్రామము: చెన్నాయపాలెం

| క్రమ సంఖ్య | సర్వే నెం.& సబ్డివిజన్ నెం. | పూర్తి విస్తీర్ణం | భూమిరకం | సేకరించినవి స్తీర్ణం ఎకరాలు | సంబంధిత ఆసామి పేరు మరియు పట్టాదారుని చిరునామా పట్టాదారు/అనుభావదారు | సరిహద్దులు | | | | చెట్లు,కట్టడములు, మరియు ఇతరముల వివరాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | | | | | నంబూరు సుబ్బయ్య (చెంచయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 2 | | | | | నంబూరు చెన్నయ్య (చెంచయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 3 | | | | | ఉప్పాల చెన్నయ్య (రామయ్య ) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 4 | | | | | నంబూరు చెన్నయ్య (చెంచయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 5 | | | | | ప్రళయ కావేరి సీతారామయ్య (యానాది) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 6 | | | | | నంబూరు చెన్నయ్య (చెంచయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 7 | | | | | ఉప్పాల చెన్నయ్య (రామయ్య ) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 8 | | | | | తుల్లూరు వెంకయ్య (చెన్నయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 9 | 7 | 7.97 | అసైన్మెంట్ | 7.97 | వాయిల ఒరుగల్లు (రామస్వామి) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 10 | | | | | తుల్లూరి వెంకయ్య (చెన్నయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 11 | | | | | ప్రళయ కావేరి రోశయ్య (తాతయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 12 | | | | | నంబూరు పోలయ్య (సుబ్బయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 13 | | | | | జమ్మన సుబ్బయ్య (కొండయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 14 | | | | | చిలుకా పెద్దవెంకయ్య (ముసలయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 15 | | | | | చిలుకా పెద్దవెంకయ్య (ముసలయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 16 | | | | | వాయిల తాతయ్య (యానాదయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 17 | | | | | జమ్మన సుబ్బయ్య (కొండయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 18 | | | | | తుల్లురి గంగిరెడ్డి (శ్రీ) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 19 | | | | | ఉప్పల వెంకయ్య (రామయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 20 | | | | | ఉప్పల వెంకయ్య (రామయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 21 | | | | | నంబూరు వెంకటక్రిష్ణయ్య (సుబ్బయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 22 | | | | | నంబూరు పెద అంజయ్య (సుబ్బయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 23 | | | | | నంబూరు చిన్న అంజయ్య (సుబ్బయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 24 | | | | | కోరా కొండయ్య (కొండయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 25 | | | | | రాతంటి సుబ్బయ్యా (శ్రీ) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 26 | | | | | తుపాకుల కల్లయ్య (జాలయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 27 | | | | | తుపాకుల అంకయ్య (జాలయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 28 | | | | | తుపాకుల అంకయ్య (జాలయ్య) | 3 | ఆనెమడుగు | 8 | 2 | |
| 29 | | | | | వాయిల పోలమ్మ (వెంకటేశ్వర్లు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 30 | | | | | వాయిల బుజ్జమ్మ (తిరుపాలు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 31 | | | | | వాయిల బుజ్జమ్మ (తిరుపాలు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 32 | | | | | వాయిల బుజ్జమ్మ (తిరుపాలు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 33 | | | | | ప్రళయకావేరి మంగమ్మ (సోమయ్య) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 34 | 17-3 | 9.76 | అసైన్మెంట్ | 8.76 | ప్రళయకావేరి పుల్లమ్మ (వెంకటేశ్వర్లు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 35 | | | | | వాయిల నరసమ్మ (బాబు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 36 | | | | | పామంజి గోవిందమ్మ (గోవిందు ) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 37 | | | | | పామంజి గోవిందమ్మ (గోవిందు ) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 38 | | | | | ప్రళయకావేరి తిరుపతమ్మ (వెంకటేశ్వర్లు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 39 | | | | | ప్రళయకావేరి పుల్లమ్మ (వెంకటేశ్వర్లు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 40 | | | | | ప్రళయకావేరి లక్ష్మి (భాస్కర్ ) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 41 | | | | | ప్రళయకావేరి తిరుపతమ్మ (వెంకటేశ్వర్లు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 42 | | | | | యల్లంగారి కావమ్మ (నాగూర్) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 43 | | | | | యల్లంగారి పోలమ్మ (కోటేశ్వరరావు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 44 | | | | | యల్లంగారి తిరుపతమ్మ (యల్లంగారి సుబ్బారావు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 45 | | | | | యల్లంగారి శాంతమ్మ (మహేశ్వరరావు ) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 46 | | | | | యల్లంగారి ఆదెయ్య (యల్లంగారి పార్వతయ్య) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 47 | | | | | యల్లంగారి తిరుపతమ్మ (యానదయ్య) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 48 | | | | | యల్లంగారి సుల్తానమ్మ (చిన్న శెట్టి ) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 49 | | | | | గంగాన్న గారిగోవిందమ్మ (యాదగిరి) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 50 | | | | | వాయిలపాపమ్మ (నాగరాజు) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 51 | | | | | ప్రళయకావేరిపద్మ (వెంకయ్య) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 52 | | | | | ప్రళయకావేరిగోవిందమ్మ (పిచ్చయ్య) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 53 | | | | | కుర్రురమణమ్మ (పొట్టెయ్య) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 54 | | | | | పోలయ్య | 18 | 17-1 | 20-2 | 523 | |
| 55 | | | | | ప్రళయకావేరిఅమరావతి (తాతయ్య) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 56 | | | | | ప్రళయకావేరిజ్యోతి కుమారి (హరిప్రసాద్) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 57 | | | | | పామంజిగోవిందమ్మ (గోవిందు ) | 18 | 17-1 | 20-2 | 523 | |
| 58 | | | | | వాయిలవిజయమ్మ (తిరుపతి) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 59 | 18 | 10.17 | అసైన్మెంట్ | 10.17 | వాయిలవిమలమ్మ (పోలయ్య ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 60 | | | | | ఇతరులు | 51 | 17-3 | 19-1 | 522 | |
| 61 | | | | | ఇతరులు | 51 | 17-3 | 19-1 | 522 | |
| 62 | | | | | ఇతరులు | 51 | 17-3 | 19-1 | 522 | |
| 63 | | | | | ప్రళయకావేరిప్రసాదు (యానాది) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 64 | | | | | ప్రళయకావేరిప్రసాదు (యానాది) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 65 | | | | | వాయిలనరసమ్మ ( చిన పోలయ్య ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 66 | | | | | నాగన్నగారిరాములమ్మ (చిన యాదగిరి) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 67 | | | | | నాగన్నగారిరాములమ్మ (చిన యాదగిరి) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 68 | | | | | నాగన్నగారిరాములమ్మ (చిన యాదగిరి) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 69 | | | | | బుచ్చంగారిపద్మ (పోలయ్య) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 70 | | | | | వాయిలమంగమ్మ (చిన పోలయ్య) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 71 | | | | | వాయిలమంగమ్మ (చిన పోలయ్య) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 72 | | | | | వాయిలవిమలమ్మ (పోలయ్య ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 73 | | | | | ప్రళయకావేరిగోవిందమ్మ (బాబు) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 74 | | | | | కాటంగారిగోవిందమ్మ (శ్రీనివాసులు) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 75 | | | | | ప్రళయకావేరిలక్ష్మమ్మ (వెంకటేశ్వర్లు ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 76 | | | | | చిన్నింగారితిరుపతమ్మ (వెంకటేశ్వర్లు ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 77 | | | | | చిన్నింగారితిరుపతమ్మ (వెంకటేశ్వర్లు ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 78 | | | | | ప్రళయకావేరిజ్యోతి కుమారి (హరిప్రసాద్) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 79 | | | | | వాయిలభూలక్ష్మమ్మ ( పోలయ్య ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 80 | | | | | వాయిలనరసమ్మ ( చిన పోలయ్య ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 81 | | | | | ఇతరులు | 51 | 17-3 | 19-1 | 522 | |
| 82 | | | | | వాయిలకళ్యాణి (గోవర్ధన్) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 83 | | | | | ఆవులపోలమ్మ (యాదగిరి ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 84 | | | | | ఆవులపోలమ్మ (యాదగిరి ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 85 | | | | | ఆవులపోలమ్మ (యాదగిరి ) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 86 | | | | | ఇతరులు | 51 | 17-3 | 19-1 | 522 | |
| 87 | | | | | ఇతరులు | 51 | 17-3 | 19-1 | 522 | |
| 88 | | | | | ప్రళయకావేరితిరుపతమ్మ (తిరుపాలు) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 89 | | | | | ప్రళయకావేరిమంగమ్మ ( యానాది) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 90 | | | | | ప్రళయకావేరివెంకమ్మ (శ్రీనివాసులు) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 91 | | | | | ప్రళయకావేరివెంకమ్మ (శ్రీనివాసులు) | 51 | 17-3 | 19-1 | 522 | |
| 92 | | | | 0.5 | ఏలూరువెంకట సుబ్బయ్య (పేరయ్య) | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 93 | | | | 0.5 | ఏలూరువెంకట సుబ్బయ్య (పేరయ్య) | 51 | 19-3 | 25-2 | 19-1 | |



బుధవారం చంద్రబాబు కుప్పం సభకు అశేష సంఖ్యలో హాజరైన ప్రజలు

# నా కష్టం పేదలకోసమే

>> రాక్షసులపై యుద్ధం చేయాల్సి వస్తోందన్నారు. తాను హత్యా..శవ రాజకీయాలు చేయనని తాను ప్రజాహిత రాజకీయాలు మాత్రమే చేస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం రాజకీయాలు నేరస్తుల మయం అయ్యాయన్నారు. వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. 10లక్షల కోట్ల అప్పులు పెట్టారన్నారు. వాటికి అసలు, వడ్డీ కట్టాల్సి వస్తోందన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలను పడకేయించారన్నారు.

తాను సిబిఎన్ 14కాదు 95 అని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టాలని రౌడీయిజం చేస్తే సహించేది లేదన్నారు.తొమ్మిదిసార్లు ఎమ్మెల్యే అయిన తనపై ఏనాడైనా నేరారోపణలు వచ్చాయా? అని ప్రశ్నించారు. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఓసారి గ్యాస్ డబ్బులు మహిళల ఖాతాల్లో వేస్తామని పేర్కొన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమందికీ తల్లికివందనం పథకం ఇచ్చామన్నారు. ఇంటర్‌లో చేరిన వారికి త్వరలోనే నగదు వేస్తామన్నారు. ఒకే కుటుంబంలో ఐదుమందికి 75వేలు అందించామన్నారు. రైతులకు కూడా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తామన్నారు. అలాగే రైతులకు ఉచితంగా సోలార్ పంప్‌సెట్లు అందిస్తామని సిఎం పేర్కొన్నారు. పేదలను ఆదుకునేందుకే పి4కార్యక్రమం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఎయిర్‌పోర్ట్ భూముల రైతులకు న్యాయం చేస్తా :**

కుప్పంలో ఎయిర్‌పోర్టునిర్మాణంకు భూములిచ్చే రైతులకు తాను న్యాయం చేస్తానని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రైతులకు మెరుగైన ప్యాకేజ్ అందిస్తామన్నారు. రైతులు కూడా సహకరించాలన్నారు. ఎయిర్‌పోర్ట్ అంటే అభివృద్ధి అన్నారు. తనపై విశ్వాసంతో అమరావతి ప్రాంత రైతులు 33వేలఎకరాల భూములు ల్యాండ్ పూలింగ్‌లో ఇచ్చారని అమరావతి రైతుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో ఎన్డీయే కూటమి పాలన ఏడాది పూర్తయిన నేపథ్యంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం నెలరోజుల పాటు రాష్ట్రంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు కుప్పం ప్రాంతంలో 1207 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను సిఎం చంద్రబాబునాయుడు నిర్వహించారు. అర్హులైన వారికి ట్రై, ఇ-సైకిళ్లు, ఇ-ఆటోలు పంపిణీ చేశారు. పలువురు పారిశ్రామికవేత్తలు ఈసందర్భంగా సిఎం చంద్రబాబు సమక్షంలో ప్రభుత్వం తరపున కడ ద్వారా మౌఖిక ఒప్పందాలు (ఎంఒయు)లు చేసుకున్నారు.

# బలోపేతం చేయండి

>> పరిశుభ్రత యూనిఫాంలో అత్యుత్తమంగా నిలిచిన విద్యార్థికి బహుమతి అందజేస్తాను. ప్రతి రోజూ హోంవర్క్ ఇస్తాను. చిన్న పిల్లలకు ఫ్రూట్స్, వెజిటబుల్స్ ఫోటోల ప్రదర్శన ద్వారా వారిలో చదువు పట్ల ఆసక్తి కలిగిస్తానని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 9,600 పాఠశాలలకు తరగతికో ఉపాధ్యాయుడు ఉన్నారు. భవిష్యత్ లో మరింత మెరుగుపరుస్తాం. విద్యార్థులకు హోంవర్క్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం. డిజిటల్ విద్యకు ప్రాధాన్యత ఇస్తాం. నిజానికి ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది. ముందు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రులు దృష్టిసారిస్తున్నాం. ఇకపై ఉత్తమ ఉపాధ్యాయులను కలిసి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని చెప్పారు.

# సిద్ధార్థ్ కౌశల్ రాజీనామా

>> వంతం లేకుండానే తీసుకున్న నిర్ణయం అన్నారు. ఐపిఎస్ సేవలని పనిచేయడంపై నా జీవితంలో అత్యంత గౌరవప్రదమైన, తృప్తికరమైన అనుభవం. నేను పనిచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎప్పుడూ నా ఇంటిలా భావించాను. ఈ రాష్ట్ర ప్రజలపై నాకు ఎనలేని ప్రేమ, గౌరవం ఉన్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నాపై అధికారులకు, సహచర అధికారులకు ఉద్యోగులతో పాటు నన్ను ఆదరించిన ప్రజలందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీరు ఇచ్చిన మద్దతు, విశ్వాసమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చాయి. ఇక నుంచి జీవితాన్ని కొత్త దారిలో కొత్త లక్ష్యాలతో ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నాను. సమాజానికి మరో విధంగా సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాను.

**కేంద్ర సర్వీసుల నుంచి తిరిగి ఎపికి అనిల్ కుమార్ సింఘాల్**

కేంద్ర సర్వీసుల నుండి తిరిగి ఎపికి రానున్న స్పెషల్ చీఫ్, సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్. పదోన్నతి నిమిత్తం ఎపికి పంపిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం. అనిల్ కుమార్ సింఘాల్ గతంలో రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ పదవులు నిర్వహించారు.

# భూసేకరణ

>> భూసమీకరణ పథకం (సూత్రీకరణ, అమలు) రూల్స్, 2025ను రూపొందించారు. ఈ నిబంధనలు రాజధాని నగరం మినహా మిగిలిన రాజధాని ప్రాంతంలో ప్రాజెక్టులకు భూమి సమీకరించేందుకు వినియోగిస్తారు. ఆ మేరకు పురపాలక, పట్టణాభివృద్ధి నోటిఫికేషన్ జారీచేసింది. రాజధానిపరిధిలో కొత్తగా సమీకరించే భూముల నుండి తీసుకునే ప్లాట్ల నిర్వహణ కమిషనర్ గుర్తించిన రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్/ స్థానిక సంస్థ యూజర్ ఛార్జీలు వసూలు చేయడం ద్వారా నిర్వహించాలని ప్రభుత్వం నూతన నిబం ధనలను విడుదల చేసింది.రైతుల నుంచి సమీకరించిన భూములపై సర్వహక్కులూ సీఆర్‌డిఏ కమిషనర్‌కు వస్తాయి,ఈ భూములు తిరిగి తీసుకోబో మని ముందుగానే రైతులు ధృవీకరించాల్సి ఉంటుంది. "భూములిచ్చే రైతులు ఆన్‌లైన్ పద్ధతిలో ఆధార్ గుర్తింపు ఓటిపి ద్వారా తిరిగి తీసుకోవ డానికి వీల్లేని పద్ధతుల్లో భూములు ప్పగించడంతోపాటు స్వచ్ఛం దంగా భూములు ఇస్తున్నట్లు వేలిముద్ర వేయాలి" ఇవి సిఆర్ డిఏ పరిధిలో పూలింగుకు తీసు కోబోయే భూముల్లో అమలు చేయనున్న కొత్త నిబంధనలు. ప్రస్తుతం అమరావతి రాజధాని 217 చదరపు కిలోమీటర్ల పరిధిలో కాకుండా అదనంగా భూములు సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే.

## వారం - వర్జ్యం

తేది : 03-07-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
అష్టమి మ.2.08
హస్త మ.1.51
వర్జ్యం రా.10.51-12.39
దు.ఉ.10.01-10.53, మ.3.16-4.08
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళా,పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం:** క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**కర్కాటకం :** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**సింహం :** చిరకాల స్వప్నం నెరవేరే సమయం. సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు కార్య రూపం దాలుస్తాయి. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**తుల :** నిరుద్యోగుల శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. సోదరుల నుండి శుభవార్తలు.

**మకరం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు.

**కుంభం :** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. శ్రమ అధికం.

**మీనం :** సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

3rdpage vja.qxd:03-07Pg3fBGOL.qxd 01/01/01 10:26 AM Page 1



| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 94 | | | | 0.19 | ఏలూరువెంకట సుబ్బయ్య (పేరయ్య) | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 95 | | | | 0.5 | ఇతరులు | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 96 | | | | 0.47 | ప్రళయకావేరిబూసెమ్మ (నరసింహం ) | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 97 | | | | 0.49 | యల్లంగారిరోశమ్మ (పరుసురామయ్య) | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 98 | 19-2-2 | 4.67 | అసైన్మెంట్ | 0.5 | పేమురినరసయ్య (స్వామి శెట్టి ) | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 99 | | | | 0.09 | ఉప్పాలముసలయ్య (వెంకయ్య ) | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 100 | | | | 0.31 | గంగనగారిరామయ్య (యాదగిరి ) | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 101 | | | | 0.45 | గంగనగారిరామయ్య (యాదగిరి ) | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 102 | | | | 0.31 | చిన్నెంగారిమంగమ్మ (తాతారావు) | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 103 | | | | 0.36 | చిన్నెంగారిమంగమ్మ (తాతారావు) | 51 | 19-3 | 25-2 | 19-1 | |
| 104 | 19/3 | 5.08 | అసైన్మెంట్ | 4.98 | వాయిలఓరుగల్లు (రామస్వామి) | 19-2 | 20-1 | 25-2 | 19-1 | |
| 105 | | | | | వాయిలఓరుగల్లు (రామస్వామి) | 19-2 | 20-1 | 25-2 | 19-1 | |
| 106 | | | | | వాయిలఓరుగల్లు (రామస్వామి) | 19-2 | 20-1 | 25-2 | 19-1 | |
| 107 | | | | | కొండూరుపోలమ్మ (సుబ్బయ్య ) | 19-2 | 20-1 | 25-2 | 19-1 | |
| 108 | | | | | తుల్లూరువెంకయ్య (రోశయ్య) | 19-2 | 20-1 | 25-2 | 19-1 | |
| 109 | | | | | తుల్లూరువెంకయ్య (రోశయ్య) | 19-2 | 20-1 | 25-2 | 19-1 | |
| 110 | | | | | ఉప్పాలముసలయ్య (సుబ్బయ్య ) | 19-2 | 20-1 | 25-2 | 19-1 | |
| 111 | | | | | నాగనగారిశ్రీనివాసులు (కల్లయ్య) | 19-2 | 20-1 | 25-2 | 19-1 | |
| 112 | | | | | ప్రళయకావేరితోటయ్య (రాములు ) | 19-2 | 20-1 | 25-2 | 19-1 | |
| 113 | | | | | ఆవులరామయ్య (తోటయ్య) | 19-2 | 20-1 | 25-2 | 19-1 | |
| 114 | | | | | బుట్టిమాలకొండయ్య (యాదయ్య) | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 115 | | | | | బుట్టిలచ్చయ్య (శ్రీ) | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 116 | | | | | ప్రళయకావేరిపోతయ్య (పిచ్చయ్య) | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 117 | | | | | గోళ్ళనాగయ్య (రాఘయ్య) | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 118 | | | | | గోళ్ళనరసింహం (రాగయ్య) | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 119 | 20/2 | 3.06 | అసైన్మెంట్ | 2.67 | సేతగానిపెదవెంకయ్య (వెంకటనరసయ్య) | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 120 | | | | | భూటియాదయ్య (కొండయ్య ) | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 121 | | | | | గోళ్ళరామయ్య (రాఘయ్య | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 122 | | | | | గోళ్ళనారాయణ (రాగయ్య) | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 123 | | | | | సేతగానిచినవెంకయ్య (వెంకటనరసయ్య) | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 124 | | | | | జడ్డనాగయ్య (శ్రీ) | 19-1 | 21-1 | 20-1 | 17-3 | |
| 125 | | | | | పామంజిసుబ్బమ్మ (గోవిందు) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 126 | 20/1 | 7.13 | అసైన్మెంట్ | 6.83 | భుట్టిమాలకొండయ్య (యాధయ్య ) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 127 | | | | | భుట్టిలచయ్య (మాలకొండయ్య ) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 128 | | | | | భుట్టిలచయ్య (మాలకొండయ్య ) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 129 | | | | | పామంజిఆరాధనమ్మ (తిరుపాలు) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 130 | | | | | చవుటూరుచలమయ్య (అంకయ్య ) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 131 | | | | | బుటిశేషయ్య (నరసయ్య ) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 132 | | | | | ఆవులనరసింహం (గోవిందు ) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 133 | | | | | ఎఃదేటిరామయ్య (కొండయ్య ) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 134 | | | | | ఎఃదేటిరామయ్య (కొండయ్య ) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 135 | | | | | కోడూరుపోలమ్మ (సోమయ్య) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 136 | | | | | ప్రళయకావేరిలక్ష్మమ్మ (తాతయ్య ) | 19-3 | 21-2 | 23-1 | 20-2 | |
| 137 | | | | | ప్రళయకావేరినరసింహం (శ్రీ) | 20-2 | 14-3 | 21-2 | 17-2 | |
| 138 | | | | | పరుసుపెద్దవెంకటస్వామి (శ్రీ) | 20-2 | 14-3 | 21-2 | 17-2 | |
| 139 | | | | | వాయిలకామాక్షయ్య (పార్వతయ్య) | 20-2 | 14-3 | 21-2 | 17-2 | |
| 140 | 21/1 | 3.81 | అసైన్మెంట్ | 2.74 | ప్రళయకావేరిఅంకయ్య (తాతయ్య ) | 20-2 | 14-3 | 21-2 | 17-2 | |
| 141 | | | | | ప్రళయకావేరిఅంకయ్య (తాతయ్య ) | 20-2 | 14-3 | 21-2 | 17-2 | |
| 142 | | | | | ప్రళయకావేరిఅంకయ్య (తాతయ్య ) | 20-2 | 14-3 | 21-2 | 17-2 | |
| 143 | | | | | సామంజిపార్వతీశం (వెంకటేశ్వర్లు ) | 20-2 | 14-3 | 21-2 | 17-2 | |
| 144 | | | | | ఏరుసుఅంకయ్య (రామస్వామి ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 145 | | | | | ఏరుసుఅంకయ్య (రామస్వామి ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 146 | 21/2 | 5.8 | అసైన్మెంట్ | 5.54 | ఏరుసుచిన్నరామయ్య (నాగయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 147 | | | | | ఇతరులు | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 148 | | | | | ఏరుసుఅదేమ్మ (అడవయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 149 | | | | | దాసరిశాంత కుమారి (శ్యాం కుమార్) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 150 | | | | | గద్దేకోటయ్య (పిచ్చయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 151 | | | | | ఓరుపల్లిరవి (శ్రీ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 152 | | | | | ఆలుర్తిమునుస్వామి | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 153 | | | | | ఏరుసులజరు (నాగయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 154 | | | | | ఏరుసులచ్చయ్య (కోటయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 155 | | | | | ఏరుసునాగయ్య (అబ్ర రామయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 156 | | | | | వాదనాలపోతయ్య (శేషయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 157 | | | | | పరుసువెంకటస్వామి (రామయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 158 | | | | | వాదనాలసుబ్బారావు (శేషయ్య) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 159 | | | | | పోట్లూరుపెదకొండయ్య (రామయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 160 | | | | | ఏరుసురామస్వామి (అబ్ర రామయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 161 | 21/3 | 7 | అసైన్మెంట్ | 7 | ఏరుసుగురవయ్య (హరి రామయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 162 | | | | | పరుసుసుబ్బయ్య (రామస్వామి ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 163 | | | | | పరుసుసుబ్బయ్య (రామస్వామి ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 164 | | | | | పరుసుయనాది (సుబ్బయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 165 | | | | | ప్రళయకావేరిమునెయ్య (పోతయ్య) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 166 | | | | | ప్రళయకావేరిమునెయ్య (పోతయ్య) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 167 | | | | | వాదనాలవెంకటసుబ్బయ్య (పోలయ్య ) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 168 | | | | | వాదనాలసుబ్బయ్య (శేషయ్య) | 20-1 | 21-3 | 530 | 21-1 | |
| 169 | | | | | ప్రళయకావేరిఅంజయ్య (అంకయ్య) | 530 | తుమ్మలపెంట | 527 | 21-3 | |
| 170 | 22 | 9.45 | అసైన్మెంట్ | 9.45 | కాటంగారిఆదినారాయణ (బంగారుస్వామి) | 530 | తుమ్మలపెంట | 527 | 21-3 | |
| 171 | | | | | కాటంగారిజయ రామయ్య (బంగారుస్వామి) | 530 | తుమ్మలపెంట | 527 | 21-3 | |
| 172 | | | | | కాటంగారిరామారావు (బంగారుస్వామి) | 530 | తుమ్మలపెంట | 527 | 21-3 | |
| 173 | | | | | ప్రళయకావేరివెంకటేశ్వర్లు (చిన్న అంకయ్య) | 530 | తుమ్మలపెంట | 527 | 21-3 | |
| 174 | | | | | ప్రళయకావేరితిరుపాలు (సుబ్బయ్య) | 530 | తుమ్మలపెంట | 527 | 21-3 | |
| 175 | | | | | ప్రళయకావేరిశెట్టి (గోవిందు ) | 530 | తుమ్మలపెంట | 527 | 21-3 | |
| 176 | | | | | ప్రళయకావేరిఅగ్గిరామయ్య (జాలయ్య) | 530 | తుమ్మలపెంట | 527 | 21-3 | |
| 177 | | | | | ప్రళయకావేరివెంకటేశ్వర్లు (రాములు ) | 33 | 528 | 434-2 | 28 | |
| 178 | | | | | వాయిలకుమారయ్య (పోలయ్య ) | 33 | 528 | 434-2 | 28 | |
| 179 | | | | | వాయిలకుమారయ్య (పోలయ్య ) | 33 | 528 | 434-2 | 28 | |
| 180 | | | | | వాయిలకుమారయ్య (పోలయ్య ) | 33 | 528 | 434-2 | 28 | |
| 181 | | | | | ఇతరులు (ఇతరులు ) | 33 | 528 | 434-2 | 28 | |
| 182 | | | | | యల్లంగారిమహేశ్వరరావు (పార్వతయ్య) | 33 | 528 | 434-2 | 28 | |
| 183 | | | | | యలంగరిపార్వతయ్య (శ్రీరాములు ) | 33 | 528 | 434-2 | 28 | |
| 184 | 34 | 4.81 | అసైన్మెంట్ | 4.12 | యల్లంగారిరాములయ్య (గోవిందు ) | 33 | 528 | 434-2 | 28 | |
| 185 | | | | | వాదనాలసుబ్బారావు (శేషయ్య) | 33 | 528 | 434-2 | 28 | |
| 186 | | | | | వాదనాలవెంకటసుబ్బయ్య (పోలయ్య ) | 33 | 528 | 434-2 | 28 | |
| 187 | | | | | వాదనాలపోతయ్య | 33 | 528 | 434-2 | 28 | |
| 188 | | | | | వాదనాలవెంకటసుబ్బయ్య | 33 | 528 | 434-2 | 28 | |
| 189 | | | | | ప్రళయకావేరిచిన్నసోమయ్య (పార్వతీశం) | 33 | 528 | 434-2 | 28 | |
| 190 | | | | | ప్రళయకావేరితోటయ్య (రాములు ) | 33 | 528 | 434-2 | 28 | |
| 191 | | | | | ప్రళయకావేరివెంకటేశ్వర్లు (రామయ్య) | 33 | 528 | 434-2 | 28 | |
| 192 | | | | | ప్రళయకావేరిశెట్టి (గోవిందు ) | 33 | 528 | 434-2 | 28 | |
| 193 | 58 | 1.57 | అసైన్మెంట్ | 0.08 | వుప్పాలశంకరయ్య (వెంకయ్య ) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 194 | | | | 0.11 | వుప్పాలపోలయ్య (సుబ్బులు) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 195 | | | | 0.06 | నాగనగారిరామయ్య (పెను కొండయ్య) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 196 | | | | 0.06 | నాగనగారిరామయ్య (పెను కొండయ్య) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 197 | | | | 0.05 | నాగనగారిరామయ్య (పెను కొండయ్య) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 198 | | | | 0.04 | నాగనగారిరామయ్య (పెను కొండయ్య) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 199 | | | | 0.04 | నాగనగారిరామయ్య (పెను కొండయ్య) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 200 | | | | 0.04 | నాగనగారిరామయ్య (పెను కొండయ్య) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 201 | | | | 0.05 | వుప్పాలనారాయణ (శ్రీ) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 202 | | | | 0.07 | వుప్పాలనారాయణ (శ్రీ) | 98-1 | 57-2 | 59 | 103 | |

# రాష్ట్రంలో జూన్‌లో రికార్డు స్థాయిలో పెరిగిన జిఎస్టీ

**విజయవాడ,జూలై2,ప్రభాతవార్తప్రతినిధి:**. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ నెలలో మొత్తం రూ.4,167.66 కోట్ల పన్నులు వసూలయ్యాయి. 2017లో జీఎస్టీ శకం ఆరంభమైన తర్వాత ఓ నెలలో ఈ స్థాయిలో పన్నులు వసూళ్ళు కావడం ఇదే తొలిసారి. 2024లో ఇదే నెల వసూ్లు రూ.3,910.47 కోట్ల) కంటే ఇది దాదాపు రూ.258 కోటుల (6.58 %) శాతం ఎక్కువ. ఈ ఏడాది జూన్ నెలలో రూ.2,591 కోట్ల నికర జీఎస్టీ వసూళ్ళు దక్కాయి. ఇది కూడ రికార్డే.ఐజీఎస్టీ సర్దుబాట్లు రూ.1,365 కోట్ల మేర ఉన్నాయి. అదే సమయంలో ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం నికర జీఎస్టీ వసూళ్ళు,పన్నుల వసూళ్ళు ఆశాజనకంగా ఉన్నాయి. కిందటి ఆర్థిక సంవత్సరం తొలి మూడు నెలల కన్నా పరిస్థితి మెరుగుపడింది. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో రాష్ట్రం రూ.8,860 కోట్ల నికర జీఎస్టీ వసూళ్ళు సాధించింది. కిందటి ఆర్థిక సంవత్సరంలో తొలి మూడు నెలల కన్నా ఈ మొత్తం 3.4% ఎక్కువ...మొత్తం పన్నుల వసూళ్ళలోనూ ఇదే సరళి కనిపించింది. తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో రూ.13,361 పన్నులు వసూలు చేశారు.నిరుడు ఇదే సమయానికి రూ.13,096 కోట్లు వసూలయ్యాయి.ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు సంకేతమని అధికారులు వ్యాఖ్యానించారు.'ఈ గణాంకాలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోందని తెలియచేస్తున్నాయి. వాణిజ్య పన్నుల శాఖ తీసుకున్న అనేక చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలతో పాటు,సరైన పర్యవేక్షణ,లక్ష్యాలు సాధించేలా ఎంచుకున్న విధానాల వల్లే ఇది సాధ్యమయ్యింది'అని వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ ఎ.బాబు వివరించారు.కిందటి ఏడాది జూన్‌తో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో జీఎస్టీలో 7.10 %,పెట్రోలియం ఉత్పత్తులపై వ్యాట్ ద్వారా 4 %,మద్యంపై వ్యాట్ ద్వారా 39.47%,వృత్తి పన్ను ద్వారా 70%మేర వసూళ్ళు పెరిగాయి.ముఖ్యమంత్రి సూచనలతో ఏఐ వినియోగంలో ఈ రికార్డును సాధించామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన సూచన మేరకు వాణిజ్య పన్నుల శాఖ కృత్రిమ మేథ(ఏఐ)ను ఉపయోగిస్తోంది. పన్ను చెల్లింపుదారులు సులువుగా పన్నులు చెల్లించేందుకు వీలుగా ఏఐ వినియోగిస్తున్నట్లు ఆ శాఖ తెలియచేసింది. జీఎస్టీ చెల్లింపుల విధానం పారదర్శకంగా ఉండేలా సాంకేతిక సదుపాయాలు కల్పించింది. పన్నుల్లో తేడాలు,అభ్యంతరాలను తనిఖీ చేయడానికి ఆటోమేషన్ విధానం ప్రవేశపెట్టారు.వాహన తనిఖీఉ చేస్తూ పన్ను ఎగ్గొట్టేందుకు వీల్లేకుండా కటుట్టడిట్టం చేశారు. ఏఐ,డేటా ఎనలిటిక్స్‌తో...జీఎస్టీ వసూళ్ళలో అక్రమాలకు తావు లేకుండా ఎగవేతదారులు తప్పించుకునేందుకు వీలు లేకుండా చేశామని కమీషనర్ బాబు వివరించారు. 'అధికారులకు పన్నుల వసూళ్ళకు సంబంధించి స్పష్టమైన లక్ష్యాలు నిర్ధేశించి,వారి పనితీరు ఆధారంగా సంస్థలో బదిలీలు కూడ చేపట్టాం.సిబ్బంది పనితీరు కూడా మెరుగైన పన్నుల రాబడికి తోడ్పడింది'అని కమీషనర్ బాబు వివరించారు.

# ఉపాధ్యాయ అవార్డుల దరఖాస్తు స్వీకరణకు 13 వరకు గడువు

**విజయవాడ జులై 02 ప్రభాతవార్త ప్రతినిధి:** జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపిక ఈ నెల 13 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. జాతీయ స్థాయిలో ఎంపిక కమిటీని కేంద్ర ప్రభుత్వం ఈ నెలలో ఏర్పాటు చేస్తుంది. రాష్ట్ర కమిటీ ఎంపిక చేసిన జాబితాను జాతీయ స్థాయిలోని జ్యూరీకి ఆగస్టు 4 లోపు పంపుతారు. ఎంపిక చేసిన అభ్యర్థులతో జ్యూరీ ఆగస్టు 5 నుంచి 12 వరకు వీడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తుంది. 13న తుది జాబితా ఎంపిక చేస్తారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ఆమోదం అనంతరం ఎంపికైన ఉపాధ్యాయులకు 14 నుంచి 20 వరకు సమాచారాన్ని అందిస్తారు. సెప్టెంబరు 4,5 న సన్నాహక ప్రక్రియ అవార్డుల ప్రధాన కార్యక్రమాలు ఉంటాయి. ఉత్తమ సేవలు అందించే వారిని కేంద్ర ప్రభుత్వమే గుర్తించి అవార్డులు అందించాలని ఏపీటీఎఫ్ అమరావతి అధ్యక్షుడి సీవీ ప్రసాద్ కోరారు.

# వైకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 2400 మంది నిరుద్యోగుల ఆత్మహత్య : దీపక్‌రెడ్డిన

**విజయవాడ జులై 2,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ పాలనలో రాష్ట్రానికి కొత్త కంపెనీలు తీసుకురాకుండా , ఉన్న వాటిని కూడా తరిమికొట్టారని, దీనివల్ల రాష్ట్రంలో ఉద్యోగాలు లభించక 2400 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని ఏపీ రాష్ట్ర ఉద్యోగ కల్పన వ్యవస్థాపక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ దీపక్‌రెడ్డి పేర్కొన్నారు. గత ఐదేళ్లూ నిరుద్యోగులను మోసం చేసింది. చాలక, ఇప్పుడు వారిని రెచ్చగొట్టేలా మాజీ సీఎం జగన్ కార్యక్రమాలు చేపడుతున్నారని మండిపడ్డారు. దీపక్‌రెడ్డి మంగళవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయన్నారు. డీఎస్సీ ద్వారా 16,346 ఉపాధ్యాయ పోస్టులు, 6100 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని చెప్పారు. సీడ్‌యాప్, ఏపీఎస్‌ఎస్‌డీసీ ద్వారా 87,736 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు. యువత కోసం లైఫ్‌లాంగ్ లెర్నింగ్ మోడల్, నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్ వర్క్ తీసకురానున్నామని 2,289 జాబ్‌రోల్స్‌ను డిజైన్ చేస్తున్నట్లు తెలిపారు. నైపుణ్యం అనే కొత్త పోర్టల్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుందని, లెర్నింగ్, స్కిల్లింగ్ , జాబ్స్ వంటివన్నీ ఒకే పోర్టల్‌లో ఉంటాయని తెలిపారు.

## డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

గ్రౌండ్ & 1వ అంతస్తు, 31-31-21, సాయిబాబా వీధి, నారాయణ భవన్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530 020.

**ఓ.ఎ. 681/2022**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, అడ్మినిస్ట్రేటివ్ యూనిట్, విశాఖపట్నం, రిప్ర. బై ఇట్స్ చీఫ్ మేనేజర్ ... దరఖాస్తుదారు

మరియు

1. మెస్సర్ అహద్ కూలింగ్ సొల్యూషన్స్, పార్టనర్‌షిప్ కన్సర్న్, ప్రొప్రయిటర్: శ్రీ మొహమ్మద్ అబ్దుల్ నసీర్ ఖాన్
2. శ్రీ మొహమ్మద్ అబ్దుల్ నజీర్ ఖాన్
3. శ్రీమతి మొహమ్మద్ సోమయ్య ఖాటూన్

...ప్రతివాదులు

టు,

1) మెస్సర్స్ అహద్ కూలింగ్ సొల్యూషన్స్, పార్టనర్‌షిప్ కన్సర్న్, రిప్రజెంటెడ్ బై ప్రొప్రయిటర్: శ్రీ మహమ్మద్ అబ్దుల్ నసీర్ ఖాన్, డోర్ నెం. 33-4-31, వేముల శ్యామలా దేవి రోడ్, సీతారామపురం, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్-520004

2. శ్రీ మొహమ్మద్ అబ్దుల్ నసీర్ ఖాన్, తండ్రి: మహ్మద్ అబ్దుల్ హాఫీజ్ ఖాన్, నివాసం ఎమ్ఐజి-193/1, పాత హెచ్.బి. కాలనీ, భవానీపురం, విజయవాడ, కృష్ణాజిల్లా -520012, ఆంధ్రప్రదేశ్

3. శ్రీమతి మొహమ్మద్ సొమయ్య ఖాటూన్, భర్త: మహ్మద్ అబ్దుల్ నసీర్ ఖాన్, నివాసం ఎమ్ఐజి-193/1, పాత హెచ్.బి. కాలనీ, భవానీపురం, విజయవాడ, కృష్ణాజిల్లా -520012, ఆంధ్రప్రదేశ్

**సహాయం ఎందుకు మంజూరు చేయకూడదో చూపించడానికి పేపర్ ప్రచురణ ద్వారా సమన్లు**

1. దరఖాస్తుదారుడు బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం, 1993 కారణంగా ఉన్న అప్పుల రికవరీ చట్టంలోని U/S 19 ప్రకారం, అందులో పేర్కొన్న మొత్తాన్ని, ప్రస్తుత మరియు భవిష్యత్తు వడ్డీ మరియు ఇతర ఉపశమనాలతో సహా రికవరీ కోసం మీపై దరఖాస్తు దాఖలు చేశారు. క్లెయిమ్‌కు సమాధానం ఇవ్వడానికి **03-09-2025**న ట్రిబ్యునల్ సౌలభ్యం ప్రకారం ఉదయం 10.30 గంటలకు లేదా ఆ తర్వాత వెంటనే ఆ సమయంలో ఈ ట్రిబ్యునల్ ముందు హాజరై వ్రాతపూర్వక ప్రకటనను దాఖలు చేయాలని మిమ్మల్ని ఇందుమూలంగా సమన్లు జారీ చేస్తున్నారు.
2. ట్రిబ్యునల్ ముందు మీరు హాజరైనప్పుడు OA కాపీ మరియు అనుబంధాన్ని సేకరించాలని మీకు నిర్దేశించబడింది.
3. మీరు ఏవైనా పత్రాలను దాఖలు చేయాలనుకుంటే, వాటిని లిఖిత పూర్వకముగా జాబితాతో దాఖలు చేయవచ్చు.
4. మీరు ట్రిబ్యునల్ ముందు స్వయంగా లేదా ప్లీడర్/అడ్వకేట్ ద్వారా హాజరైనప్పుడు మీ రిజిస్టర్డ్ చిరునామా మరియు హాజరు మెమోను దాఖలు చేయాలి.
5. ఇక్కడ ముందు పేర్కొన్న రోజున మీరు హాజరు కాకపోతే, మీరు లేనప్పుడు విచారణలు విచారించబడతాయి మరియు నిర్ణయించబడతాయి అని గమనించండి.

ఇది నా స్వహస్తాలతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో తేదీ: **14-06-2025**న ఇవ్వడమైనది.

అధీకృత అధికారి వారి సంతకం
సమన్లు జారీ చేయువారు

మిగతా 5వ పేజీలో

వార్త

స్వార్థచింతన లేనప్పుడే ఘనకార్యాలు సాధించగలం, అప్పుడే మన ప్రభావం ఇతరులపై పడుతుంది.

-ఖలీల్ జిబ్రాన్

# 'బిగ్' ఫైట్

అంతర్జాతీయ వ్యవహారాల్లో కానీ, అంతర్గత వ్యవహారాల్లో కానీ శ్వేతసౌధాధి నేత ట్రంప్ వేలుపెట్టని చోటు లేదు. భంగపడని సందర్భం లేదు. అయినా ఆయన దూకుడు ఏమాత్రం తగ్గలేదు. ఎన్నికల ముందుఎంతో పకడ్బందీగా వ్యూహాత్మకంగా ట్రంప్ గెలుపునకు కృషి చేసిన చెలికాడు ఎలాన్ మస్క్ ఇప్పుడు చేదయ్యాడు. ఇంత తీవ్రస్థాయిలో వారిద్దరి మధ్య విభేదాలు ముదురుతాయని ఎవరూ ఊహించి ఉండరు. ఇప్పుడు వారిద్దరి మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు మిన్నుముట్టుతున్నాయి. 'వన్ బిగ్‌బ్యూటీఫుల్' బిల్లు విషయంలో వీరిద్దరి మధ్య విభేదాలు తారస్థాయికి చేరాయి. ఈ బిల్లును సెనేట్ ఆమోదిస్తే అమెరికా అప్పును ఐదు ట్రిలియన్ డాలర్లకు చేరుస్తుందని మస్క్ ఆది నుంచి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ట్రంప్, మస్క్‌ల వివాదానికి ఈ బిల్లు అగ్గికిఆజ్యం పోసిన చందాన మారుతోంది. అయితే అభ్యంతరాలున్నా ఈబిల్లు సెనెట్‌లో నెగ్గుకొచ్చింది. ఈ బిల్లులోని లోపాలు ఎత్తిచూపడమే మస్క్ ఎక్స్ వేదికగా వరుస మెస్సేజ్‌లు ట్రంపును మరింత ఆగ్రహోద్రగ్యుడ్ని చేసింది. చరిత్రలోనే ఎవరూ పొందలేనంతగా మస్క్ అమెరికా నుంచి సబ్సిడీలు పొందుతున్నారు. ఈసబ్సిడీలే లేకుండా రాకెట్ ప్రయోగాలూ ఉండవు. శాటిలైట్లూ ఉండవు, ఎలక్ట్రికల్ కార్ల ఉత్పత్తి ఉండదు. ఎలాన్ మస్క్ తన దుకాణాలన్నీ మూసుకుని దక్షిణాఫ్రికాకు పోవాల్సిందే'నని ట్రంప్ సొంత సోషల్ మీడియా 'ట్రూత్'లో పోస్టుపెట్టారు. అదే జరిగితే అమెరికాకుఎంతో సంపద మిగులుతుందని కూడా ఆ పోస్టులోవివరించారు. అంటే ట్రంప్‌కు తమ దేశంలోని అన్ని సమస్యల కన్నా ఎలాన్ మస్క్‌ను భంగ పరచడమే ప్రధాన కార్యక్రమంగా పెట్టుకున్నట్లుంది. అంతే కాదు ప్రప్రథమ ప్రాధాన్యతగా ప్రభుత్వ ఖర్చులను నియంత్రించే 'డోజ్' విభాగం ఎలాన్ మస్క్‌కు అమెరికా ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, సబ్సిడీల వివరాలను బయటికి తీయడంపైనే దృష్టి సారించాలని ఆదేశించారు. ఇంతటి వివాదానికి కారణమైన 'వన్ బిగ్ బ్యూటీఫుల్ బిల్'యాక్ట్ అమెరికా ప్రభుత్వ వ్యయంలో కోత, వివిధపన్నుల్లో భారీస్థాయిలోమార్పులు తలపెట్టే లక్ష్యంతో చేపట్టిన ట్రంప్ ఆలోచన. ఇన్ని వైరుధ్యాలు బహిరంగం గా ఊపిరి పోసుకుంటున్న నేపథ్యంలోనూ ట్రంప్ మాటే నెగ్గింది. ఎందుకంటే ఈ బిల్లు ప్రస్తావన తలపెట్టినప్పటి నుంచి నాటకీయ పరిణామాలు జరుగుతూనే ఉన్నాయి. ఒక దశలో ఎలాన్‌మస్క్ ఈ బిల్లుకు వ్యతిరేకమైన వ్యాఖ్యానాలు చేస్తూనే అవసరమైతే అమెరికాలో ఒకప్రత్యేక రాజకీయ పార్టీని కూడా స్థాపిస్తానని మస్క్ ప్రకటించారు. ఈఅంశం సహజంగానేట్రంప్‌కు కోపం తెప్పించింది. మస్క్ మరింత దూకుడుగా వెళ్తే రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయోనన్న భయంతోనే ట్రంప్ ఎలాన్ మస్క్ పట్ల పూర్తి వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. 940 పేజీల 'వన్ బిగ్ బ్యూటీ ఫుల్ బిల్లు' అన్ని సంప్ర దాయ విధానాలను పూర్తి చేసుకొని నేడో రేపో ట్రంప్ సంతకంతో చట్టరూపం దాలుస్తుంది. ఆ తర్వాత ట్రంప్, ఎలాన్ మస్క్‌ల వైరం అసాధారణస్థాయికి వెళ్లిపోతుందనే ఊహాగానాలున్నాయి. ఈ బిల్లునుఅమెరికా ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్) ఆమోదం ఏనాడో పూర్తయింది. గ్రీన్ ఎనర్జీకి ప్రోత్సాహకాల రద్దు, వలస దారులను స్వదేశాలకు తిప్పిపంపే విషయంలో కఠిన చర్యలు తీసుకోవడం, ఆహార సబ్సిడీలకోత, రక్షణ రంగ వ్యయం భారీగా పెంపు, విద్యారుణాలసాయంలోనూ తగు కోతలు పెట్టడం, ఆరోగ్య రంగానికిస్తున్న నిధులలో బాగా కోతపెట్టే విషయం పరిశీలన వ్యయకర్తనం దిగుమతులపై ఆంక్షలు వంటి ఎన్నోఅంశాలు ఉన్నాయి. వీటన్నిటి విషయంలోనూ ఇప్పటికే ట్రంప్ కొన్ని ప్రతిపాదనలు, నిర్ణయాలు తీసేసుకున్నారు. తన చేతలకు, కోతలకు ఇంకా పని పెడితే అమెరికన్‌లందరి మీద ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రభావం పడుతుంది. ఈ బిల్లు ఉచితానుచితాలు, పర్యవసానాల విషయంలో బాగా చర్చ జరిగింది. ఈ బిల్లులోని అంశాల సంగతి గూర్చి ఎక్కడా చర్చించవద్దని మస్క్‌కు ఆదిలోనే ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఈ బిల్లులో ఉన్న అంశాలన్నిటినీ క్రోడీకరించుకుని చూస్తే తొలి బాధితుడు 'ఎలాన్ మస్క్' అవుతాడు. అందుకే ఆయన వీటిలోని అంశాల ప్రస్తావన తెస్తున్నట్లు బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ బిల్లుపై ఓటింగ్ జరిగినప్పుడు అనుకూలంగానూ, వ్యతిరేకంగాను 50ఓట్లు చొప్పున రావడంతో ఉపాధ్యక్షుడు జెడివాన్స్ ఓటుతో ఆమోదం లభించింది. ఎలాన్ మస్క్ కంపెనీలు టెస్లా, స్పేస్ ఎక్స్‌లకు లభించే సబ్సిడీల అంశాన్ని ట్రంప్ పదేపదే ప్రస్తావిస్తూ మస్క్ కోపకారణమయ్యాయి. మస్క్ ప్రపంచ కుబేరునిగా ఆయన వద్ద నున్న ఆయుధాలు ఆయనకున్నాయి. కాగా అతిపెద్ద దేశాధ్యక్షునిగా ట్రంప్ ఆలోచనలను కాదనలేని పరిస్థితి. ఇదంతా ఇలా ఉంటే ఎలాన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీ ఆలోచన మానుకున్నట్లు లేదు. ఎక్స్‌లో తాను తాజాగా పోస్టుచేసిన నేను సూటిగా చెబుతున్నాను, నా కిచ్చే సబ్సిడీలన్నిటిని కోత పెట్టేసుకోవచ్చునని మస్క్ ట్రంప్‌కు సవాల్‌విసిరారు. ఆ వెంటనే 'అమెరికాఆలో ఏకపార్టీ పాలన ఉందనీ దేశంలో ప్రజాసంక్షేమాన్ని వాస్తవిక దృష్టితో పట్టించుకునేకొత్త రాజకీయ పార్టీరావాల్సిన సమయం ఆసన్నమైందనిమస్క్ తన మనసులోని ఉద్దేశాన్నిస్పష్టంగా ప్రకటించారు. మస్క్ కిచ్చే సబ్సిడీల కోత విషయంలో ట్రంప్ ఎంత స్పష్టంగా ఉన్నారో అంతే స్పష్టంగా ట్రంప్‌కి కర్రు కాల్చి వాత పెట్టే ధోరణిలో కొత్త పార్టీ స్థాపించే 'యోచనలో ఎలాన్ మస్క్ కూడా ఉన్నారు. ఈమిత్రద్వయం భావావేశాల మధ్యమిడియా పలకరింపుల్లో డోనాల్డ్‌ట్రంప్ నడిగిన ప్రశ్నకు సమాధానంగామస్క్‌ను అమెరికా నుంచిపంపే విషయంపైదృష్టి పెట్టాల్సిందేనని కొసమెరుపు మెరిపించడం విశేషం.

అప్పు పుచ్చుకునేటప్పుడు ఉండే ఆనందం తిరిగి ఇచ్చేటప్పుడు కూడా ఉన్నవాడే నిజమైన గుణవంతుడు, ధనవంతుడు.



ఎమర్సన్

ఇరవైయేళ్ల వయసుంటేనే యువకుడి కింద లెక్కకాదు. ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించే వారే యువకులు.



జార్జ్ వాషింగ్టన్

# ప్లాస్టిక్ నిషేధం..ప్రకృతి పరిరక్షణకు అంకితం

**ప్లాస్టిక్‌ను వదలడం కష్టంగా అనిపించినా, భవిష్యత్తు తరాల కోసం అది అత్యవసర మార్పు. ఈ మార్పు మన చేతుల్లోనే ఉంది. మన భూమి మన చేతుల్లో ఉంది. దానిని రక్షించడంలో ప్రతి చిన్న చర్యకూ విలువ ఉంది. ప్లాస్టిక్ బ్యాగ్‌ను తిరస్కరించడం అంటే భూమిని అంగీకరించడం. మానవతా దృష్టితో భావించి, ప్రకృతిని పరిరక్షించేదే నిజమైన పర్యావరణ భక్తి. ప్లాస్టిక్ బ్యాగ్ రహిత జీవితం ఒక సవాలుగా కనిపించినా, అది సాధ్యమే. దీనివల్ల మనకు కేవలం పర్యావరణ పరిరక్షణే కాక, భవిష్యత్తు తరాలకు ఒక ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని అందించగలుగుతాం. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవాన్ని ఒక నాటి కార్యక్రమంగా కాకుండా, రోజువారీ జీవితంలో ఒక అలవాటుగా మలచుకోవాలి. ఒక్కొక్కరి చర్య ఒక విశ్వ విప్లవానికి నాంది కావచ్చు.**



రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో పర్యావరణం మీద భయంకరమైన ఒత్తిడులు పెరిగిపోతున్నాయి. ఆ ఒత్తిడిలో ప్రధానంగా కనిపించే అంశం ప్లాస్టిక్ కాలుష్యం. సరుకులు కొనుగోలు చేసిన ప్రతిసారి ఒక ప్లాస్టిక్ బ్యాగ్ మన చేతిలోకి వస్తోంది. కానీ ఇది ఎంత సౌకర్యవంతమైందో అంతే ప్రమాదకరమైంది కూడా. ప్రత్యేకంగా ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ బ్యాగ్‌లు మన జీవితాలలో సౌలభ్యంగా అనిపించినా, భూమి జీవితానికి ముప్పుగా మారాయి. ఈ అంశంపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 3న అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఇది కేవలం ఒక రోజుకి పరిమితమైన వేడుక కాదు. ఇది ప్లాస్టిక్ ముప్పును గుర్తించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకునే ఒక బాధ్యతాయుతమైన సంకల్పానికి సూచిక. మన సమకాలీన జీవనశైలిలో ప్లాస్టిక్ ఒక భాగమైంది. నేడు ప్రపంచమంత ప్లాస్టిక్‌మయం అయ్యింది. ప్లాస్టిక్ కనబడని గృహం లేదు, వాడని మనిషి లేడు. ఎక్కడ చూసినా ఏమున్నదా గర్వకారణం సర్వం ప్లాస్టిక్ బ్యాగుల బూతమే. వాడడానికి సౌకర్యంగా, మన్నిక కలిగిన గుణాలు ప్లాస్టిక్స్ సొంతం. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, పాలు, నూనె, (లిక్విడ్) ద్రవాల ప్యాకెట్లు, పానీయాలు తాగే స్ట్రాలు, వాటర్ బాటిల్స్, సరుకులు నిల్వ చేసే డబ్బాలు, కుర్చీలు, పలు రకాల ఫర్నీచర్లు, పిల్లల ఆట బొమ్మల వరకు ఎక్కడ చూసినా, ఏ దుకాణానికి వెళ్లినా సర్వం ప్లాస్టిక్ వస్తువులు లేదా ప్యాకేజ్‌లు కనిపిస్తున్నాయి. నాడు కర్రకు ప్రత్యామ్నాయంగా, వరప్రసాదంగా 1930ల్లో కనుగొనబడి, 1970-1980లో వాడకం మొదలైన ప్లాస్టిక్ ఉత్పత్తులు నేడు సముద్ర జలాలు, సాగు నేలలను సహితం విషతుల్యం చేసే దుస్థితి వరకు ప్లాస్టిక్ బూతం చేరింది. వాడి పడేసిన ప్లాస్టిక్ ఉత్పత్తులు జీవ విచ్ఛిన్నం కావడానికి 100 నుంచి 1000 ఏళ్లు పడుతున్నది. సౌలభ్యానికి ప్రతీకగా మారిన ప్లాస్టిక్ బ్యాగ్‌లు అసలు తొలిసారి 1960వ దశకంలో ప్రవేశించాయి. 1980 నాటికి ప్రపంచవ్యాప్తంగా వాటి వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. భారతదేశం లో 1990 దశకానికి తరువాత ప్లాస్టిక్ బాగ్స్ అమితంగా విస్తరించాయి. తక్కువ ధర, తక్కువ బరువు, తడిసిపో కుండా ఉండే లక్షణాలు వీటి విపరీత వినియోగానికి దారి తీశాయి. కానీ ఇవే దీర్ఘ కాలంలో భూమి మీద విషపూరిత భారంగా మారాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి నిమిషం దాదాపు 10 లక్షల ప్లాస్టిక్ బ్యాగ్‌లు వాడుతున్నట్టుఅంచనా. వాటిలో 90 శాతం పైగా ఒక్కసారి వాడి పారేస్తున్నారు. ఈ సంచులు మానవ వినియోగంలో 12 నిమిషాలకే పరిమితమవుతాయి. కానీ ఇవి భూమిలో పూర్తిగా కలిసి పోవడానికి 400 నుంచి 500 సంవత్సరాలు పడుతుంది. సముద్రాల్లో సగటున



ప్రతి చతురస్ర మైల్‌కి 46,000 ప్లాస్టిక్ తుక్కులు కనిపిస్తున్నాయి. ఒక్క సంవత్సరం వ్యవధిలోనే సముద్రాల్లో పడే ప్లాస్టిక్ వ్యర్థాల పరిమాణం 8 మిలియన్ టన్నులకుపైగా ఉండటం ఒక తీవ్రఆందోళనకర విషయం. ప్లాస్టిక్ బ్యాగ్‌లు పర్యావరణాన్ని కలుషితం చేయడమే కాకుండా, జీవవైవిధ్యాన్ని ముప్పుకు గురిచేస్తున్నాయి. తాబేళ్లు, చేపలు, పక్షులు ప్లాస్టిక్ సంచులను ఆహారంగా తీసుకుంటూ మరణిస్తున్నారు. పశువులు పొలాల్లో మేత తింటూ ప్లాస్టిక్ తినడం వల్ల శరీరంలో అవి జీర్ణంకాకుండా పేరుకుపోతున్నాయి. మురుగు నీటి వ్యవస్థల్లో సంచులు అడ్డుపడటం వల్ల నగరాల్లో వరదలు సంభవిస్తున్నాయి. ప్లాస్టిక్ తగలబడి విడుదలయ్యే డయాక్సిన్, ఫ్యూరాన్ వంటి విష వాయువులు వాయు కాలుష్యానికి దారితీస్తూ, మానవ ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాయి. భారత దేశంలో కూడా ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. 2016లో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు రూపొందించగా, 2022 జూలై 1 నుండి ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ ఉత్పత్తులపై దేశవ్యా ప్తంగా నిషేధం అమలులోకి వచ్చింది. 50 మైక్రాన్ల కన్నా తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ బ్యాగ్‌లు నిషేధిత జాబితాలో ఉన్నాయి. ప్లాస్టిక్ కప్పులు, ప్లేట్లు, స్ట్రాలు, స్పూన్లు, కన్ఫెక్ష నరీ ప్యాకింగ్‌లు వంటి అనేక వస్తువులు ఈ నిబంధనల పరిధిలోకి వస్తున్నాయి. అయితే రాష్ట్రాల స్థాయిలో ఈనిషేధం అమలులో అసమానతలు ఉండడం, పరిశ్రమల ఒత్తిడి, ప్రజల అలవాట్లలో మార్పు లేకపోవడం వంటి అంశాలు పెద్ద సవాళ్లుగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా ఉన్న పర్యావరణహిత మార్గాలను ప్రజలు స్వీకరించడం అత్యవసరం. బట్ట సంచులు, జ్యూట్ బ్యాగ్‌లు, తాడిపత్రి సంచులు, పేపర్ బ్యాగ్‌లు వంటి పరిష్కారాలు మానవ అవసరాలను తీరుస్తూనే ప్రకృతిని రక్షించే మార్గాల్లో మిళితమవుతున్నాయి. అలాగే బియో డిగ్రేడబుల్ ప్లాస్టిక్‌లు, బంబూ ప్యాకింగ్ వంటి కొత్తపద్ధతులు కూడా ప్రయోగాత్మకంగా ముందుకు వస్తున్నాయి. ఈదిశగా మార్పు రావాలంటే ప్రభుత్వ చర్యలు సరిపోవు. ప్రతిపౌరుడు తన జీవనశైలిలో చిన్నచిన్న మార్పులు తీసుకురావాలి. షాపింగ్‌కి వెళ్ళేటప్పుడు సొంత సంచి తీసుకెళ్లడం, ప్లాస్టిక్ తీసుకోకుండా తిరస్కరించడం, పిల్లలకు పర్యావరణ అవగాహన కల్పించడం, ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాల్లో భాగస్వామ్యం కావడం వంటిచర్యలు పెద్ద మార్పుకునాంది పలుకుతాయి. పరిస్థితిని చూసి భయపడటంకంటే, పరిష్కారాల దిశగా అడుగులు వేయడం మేలైనమార్గం. ఒక బట్టసంచి తీసుకెళ్లడమే కాదు, అది ఒక ప్రకృతి నేస్తానికి అడ్డుగోడగా నిలవడమే. ప్లాస్టిక్‌ను వదలడం కష్టంగా అని పించినా, భవిష్యత్తు తరాల కోసం అది అత్యవసరమార్పు. ఈ మార్పు మన చేతుల్లోనే ఉంది. మన భూమి మన చేతుల్లో ఉంది. దానిని రక్షించడంలో ప్రతిచిన్న చర్యకూ విలువఉంది. ప్లాస్టిక్‌బ్యాగ్‌ను తిరస్కరించడం అంటే భూమిని అంగీకరించడం. మానవతా దృష్టితో భావించి, ప్రకృతిని పరిరక్షించేదే నిజమైన పర్యావరణ భక్తి. ప్లాస్టిక్ బ్యాగ్‌రహిత జీవితం ఒక సవాలుగా కనిపించినా, అది సాధ్యమే. దీని వల్ల మనకు కేవలం పర్యావరణ పరిరక్షణే కాక, భవిష్యత్తు తరాలకు ఒక ఆరోగ్యవంతమైన ప్రపంచాన్ని అందించగలుగుతాం. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్‌రహిత దినోత్సవాన్ని ఒకనాటి కార్యక్రమంగాకాకుండా, రోజువారీ జీవితంలో ఒకఅలవాటుగా మలచుకోవాలి. ఒక్కొక్కరి చర్య ఒక విశ్వ విప్లవానికి నాందికావచ్చు. ●

# ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంలో ఏ దేశం ఏం సాధించింది?

మహమ్మద్ ఆరిఫ్

పన్నెండు రోజులుగా కొనసాగిన ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం అమెరికా అధ్యక్షుడి ట్రూత్ మెస్సేజ్ తర్వాత నెమ్మదించింది. కొన్ని ఉల్లంఘనలు జరిగినా.. 2025 జూన్ 24 నుంచి సీజ్ ఫైర్ అమలులోకి వచ్చింది. అప్పుడు ఇరాన్‌లో అణు స్థావరాల ధ్వంసం తనకు దక్కిన గౌరవంగా ట్రంప్ ప్రకటించుకున్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నిర్వీర్యం చేశామని, బాలిస్టిస్ మిసైల్ సామర్థ్యాన్ని ధ్వంసం చేశామని, సైనిక నాయకత్వానికి తీవ్రనష్టం కలిగించామని, ఇది తమ విజయమని ఇజ్రాయెల్ ప్రకటించింది. గట్టిగా పోరాడడం వల్లే ఇజ్రాయెల్, అమెరికా దిగివచ్చాయని, సీజ్ ఫైర్ కోసం అమెరికా తమను బతిమాలిందని ఇరాన్ చెప్పింది. పన్నెండు రోజుల యుద్ధానికి విరామమిచ్చి ఒక వారం గడిచినా యుద్ధంలో ఎవరు ఏం సాధించారో గొప్పలు చెప్పుకోవడం తప్ప ఇప్పటికీ దేనిపైనాస్పష్టత లేకుండాపోయింది. ఇజ్రాయెల్ ఇరాన్ వార్ మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందేమోననే ఆందోళనలు విశ్వవ్యాప్తంగా నెలకొనగా ట్రంప్ ప్రకటన తర్వాత ఒకటేసారి సీజ్ ఫైర్ నిర్ణయం జరిగింది. అయితే ఇందులో ఇరాన్, అమెరికా చాకచక్యంగా వ్యవహరించినట్టు అర్థమవుతున్నది. బంకర్ బస్టర్ బాంబులతో తమ అణుస్థావరాలపై దాడికి ప్రతిఘటనగా ఖతర్‌లోని అల్ ఉదెద్ ఎయిర్ బేస్‌పై దాడి చేసినట్టు ఇరాన్ ప్రకటించింది. అయితే దీనికి సంబంధించి ఖతార్, అమెరికాలకు ముందస్తు సమాచారమివ్వడంతో ఆ దేశాలు అప్రమత్తమై నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నాయి. ఆ తర్వాత ట్రంప్ ఇరాన్‌కు థాంక్యూ చెబుతూనే యుద్ధ విరమణకు ప్రయత్నాలు చేశారు. ఖతర్ సహకారంతో ఇరాన్ సీజ్ ఫైర్‌కు అంగీకరించేలా చేయగలిగారు. అయితే యుద్ధం వల్ల రోజుకు రూ. వేలకోట్లు ఖర్చు అవుతుండడం, ఆయుధ నిల్వలు తగ్గిపోతుండడం, అంతర్జాతీయ ఒత్తిడి కారణంగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు సీజ్‌ఫైర్‌కు ఒప్పుకున్నట్లు తెలుస్తున్నది. నోబెల్ శాంతి బహుమతి కావాలని ట్రంప్ బలంగా కోరుకుంటున్నారు. ఇందుకోసం ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధ విరమణను ప్రయత్నించి విఫలమయ్యారు. భారత్‌పాకిస్థాన్ యుద్ధం తనవల్లే ఆగిందని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధాన్ని తానే ఆపినట్లు కనిపిస్తే నోబెల్ శాంతి బహుమతి తనకు వచ్చే అవకాశముందని భావించే ట్రంప్ ఖతార్‌లోని



అమెరికాకు చెందిన అల్ ఉదేద్ ఎయిర్ బేస్‌పై దాడి జరిగినా స్పందించకుండా యుద్ధ విరమణ ప్రయత్నాలు చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, ఇరాన్, ఇజ్రాయెల్ సీజ్ ఫైర్‌కు, ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకున్నందుకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని ఇప్పటికే జార్జియా రిపబ్లికన్ రిప్రజెంటేటివ్ బడ్డీ కార్టర్ ట్రంప్ పేరును నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదించారు. అంతేకాకుండా మిడిల్ ఈస్ట్‌లో అమెరికా యుద్ధాలను గతంలో ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని నష్టం చేయడమే తమ లక్ష్యమని, అది పూర్తయిందని ఇప్పటికే ట్రంప్ ప్రకటించడం గమనార్హం. ఈ యుద్ధంలో తమది చారిత్రాత్మక విజయమని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ఇప్పటికే ప్రకటించారు. ఇరాన్ పరమాణు కార్యక్రమం, బాలిస్టిక్ మిస్సైల్ సామర్థ్యాలను గణనీయంగా నాశనం చేశామని ఇజ్రాయెల్ చెబుతున్నది. ఈ దాడులు ఇరాన్‌ను అణ్వాయుధ సామర్థ్యం నుండి సంవత్సరాల వెనక్కినెట్టిందని వాదిస్తున్నది. 30 మంది ఇరాన్ ఉన్నతస్థాయి మిలటరీ నాయకులను, కీలక అణుశాస్త్రవేత్తలను మట్టుబెట్టామని చెబుతున్నది. అయితే తాము హతమార్చామని ఇజ్రాయెల్ చెబుతున్న ఇద్దరు కీలక వ్యక్తులు మళ్లీ ఇరాన్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొని కనిపించడం గమనార్హం. మరోవైపు ఈ యుద్ధంలో తామే విజయం సాధించామని ఇరాన్ ప్రకటించుకున్నది. దేశంలో పెద్దఎత్తున విజయోత్సవ సంబురాలు నిర్వహిస్తున్నది. ఇరాన్ మిస్సైల్స్ ఇజ్రాయెల్ ఐరన్ డోమ్ రక్షణ వ్యవస్థను చిన్నాభిన్నం చేశాయని, టెల్‌అవీవ్, హైఫా వంటి నగరాల్లో భారీ నష్టాన్ని కలిగించాయని ఇరాన్ చెబుతున్నది. అంతేకాకుండా ప్రపంచానికి పెద్దన్నగా చెప్పుకునే అమెరికాకు సైతం భయపడలేదని, తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకునేందుకు అమెరికాకు సైతంజవాబు చెప్పామని, ఖతార్ లోని అమెరికా ఎయిర్ బేస్‌పై దాడి చేశామని పేర్కొంటున్నది. తమ పరమాణు కార్యక్రమం కొనసాగుతుందని, ఐఏఈఏ ఒప్పందంనుంచి బయటకు వస్తున్నట్లుఇరాన్ పేర్కొంటుండడం గమనార్హం. అయితే ఎవరి వాదనలు ఎలా ఉన్నా ఈ యుద్ధం మరింత పెరగకుండా మిడిల్ ఈస్ట్‌లో శాంతి నెలకొనేలా చేయడం ప్రపంచ దేశాలను ఊపిరిపీల్చుకునేలా చేసింది. అయితే గాజాలోని పాలస్తీనా పౌరులపై ఇజ్రాయెల్ చేస్తున్న మారణకాండను ఆపేందుకు నోబెల్ శాంతి బహుమతికి ప్రయత్నిస్తున్న ట్రంప్ సహకరిస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ●

# ప్రజావాక్కు



## ఉపాధి హామీ పథకాన్ని పొడిగించాలి

వ్యవసాయ రంగం భారత ఆర్థిక వ్యవస్థకు ఆధారస్తంభంగా నిలుస్తోంది. జనాభాలో సగానికిపైగా ప్రజలు ఈ రంగంపై ఆధారపడుతున్నారు. అయితే, గతంలో ప్రకటించిన అనేక హామీలు ఇంకా అమలు కాలేదన్నది గమనార్హం. ప్రధానంగా, 2013 భూసేకరణ చట్టంప్రకారం, భూమిని కోల్పోయిన రైతులకు న్యాయమైన పరిహారం ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందడం లేదు. అలాగే, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని పునఃసమీక్షించి, రైతు ఉత్పత్తులకు అనుకూలమైన విధంగా మార్చాలి. ఉత్పత్తి ధరలకు మద్దతుగా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా రైతుకు వాస్తవ లాభం చేకూరేలా చేయాలి. తెలంగాణలోని గట్టు ఎత్తిపోతల పథకానికి తగిన నిధులను కేటాయించి, పనులను వేగవంతంగా పూర్తిచేస్తే సాగునీరు అందుబాటులోకి వస్తుంది. జూరాల ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడిక తొలగించడంతో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ద్వంద్వ వైఖరి

లక్షలాది మంది జనం గుమిగూడే ప్రదేశాలలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. గోదావరి పుష్కరాలు, కుంభమేళా, ఢిల్లీ రైల్వేస్టేషన్, తిరుమల కొండ ఇంకా మరికొన్ని చోట్ల ఇదే కారణంతో తొక్కిసలాటలో ఎన్నో ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు ఆ సంఘనలను సీరియస్‌గా తీసుకోలేదు. తమ తప్పు అణువంతైనా లేదని చెప్పుకున్నాయి. పార్టీ వారు తమ ప్రభుత్వాలను సమర్థిస్తూ మాట్లాడారు. అదే బెంగళూరు విషయం వచ్చే సరికి మాటమార్చేశారు.

- మిథునం, హైదరాబాద్

## సిగాచి పరిశ్రమ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం

ఇండస్ట్రియల్ పార్కులోని సిగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఒక్కసారిగా రియాక్టర్ పేలిపోవడం దీంతో భారీగామంటలు ఎగసి సజీవ దహనం అయ్యారు. ఈ ప్రమాదంలో సుమారు 45మంది కార్మికులు మరణించడం అనేక మంది గాయపడ్డారు. పరిశ్రమ నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణం. యాజమాన్యం మీద కఠిన చర్యలు తీసుకోవాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ప్రభుత్వ బడుల్లో పెరిగిన ప్రవేశాలు

ఒకప్పుడు ప్రభుత్వ బడులు అంటే చిన్నచూపు. నిరుపేద తల్లిదండ్రుల సైతం అప్పులుచేసి మరీ తమపిల్లలనుప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పించేవారు. ఏపిలో ఈవిద్యా సంవత్సరం తీసుకువచ్చిన సంస్కరణలతో తల్లిదండ్రుల చూపు ప్రభుత్వ పాఠశాలల వైపుమళ్ళింది. ప్రతి పంచాయతీలో పాఠశాల ఉండడం, విద్యార్థుల సంఖ్యను బట్టి ఉపాధ్యాయుల నియామకం, తల్లికి వందనం అమలు చేయడం, నెలలో ఒకరోజు నోబ్యాక్‌డే, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, పుస్తకాల భారాన్ని తగ్గించడం, పాఠశాల తెరిచిన రోజునే విద్యార్థి మిత్రకిట్లు అందజేయడం, బడిబాటతో ప్రభుత్వపాఠశాలల్లో ప్రవేశాలు పెరిగాయి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

## హడావిడి ఆదర్శం..అనుమానాస్పదం

ఎన్నికల కమిషన్ మంచి ఆలోచన చేస్తుంది అనుకున్నా దాని తొందరపాటు అనుమానం పెంచుతోంది, అసలు ఉద్దేశ్యం వేరే ఏమైనా ఉందా అని. బీహార్ రాష్ట్రఎన్నికలు కొద్ది నెలల్లో ఉన్నాయి. ఇప్పుడు హడావిడిగా రెండునెలల్లో అక్కడి ఓటర్ల జాబితాల్ని సమూలంగా ప్రక్షాళన చేయాలనుకుంటుంది. ప్రత్యేక ఇంటెన్సివ్ రివ్యూ పేరుతో. మన దేశపు ఎన్నికల ప్రక్రియ లో దొంగ వోట్లు ఒక రుగ్మత అయితే చాలామంది అర్హులకు ఓటు హక్కు లేకపోవడం, ఓటరుకార్డు ఉన్నప్పటికీ జాబితాలో పేరు లేక ఆఖరులో వెనక్కి తిరగడం మరో రుగ్మత. సమగ్రమైన, ఖచ్చితమైన జాబితా తయారీ దేశంలో ఎక్కడైనా ఇప్పటికీ నెరవేరని ఆదర్శమే. లోపరహితంగా ఆ ప్రక్రియను చేపట్టాలనుకోవడం ఎన్నికల సంఘంకి మొదటి బాధ్యత. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అది పెద్దఆదర్శమే అనుకోవాలి. కానీ బీహార్ విషయంలో ఎందుకు ఆ ప్రయత్నాన్ని అభినందించలేకపో తున్నామంటే ఈ రివ్యూకి ఆ సంఘం కేటాయించిన సమయం.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## టీచర్ల అభిప్రాయంతోనే నిర్ణయించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక చర్చల్లో భాగంగా ఎస్జిటి ఉపాధ్యాయులకు టీచర్ల బదలీలను మాన్యువల్ కౌన్సిలింగ్లో మిగతా వారికి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా జరుపుతామని హామీ ఇచ్చారు. అయితే వివిధ ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులలో కొందరు మాన్యువల్ కౌన్సిలింగ్ కావాలని, మరికొందరు వెబ్ కౌన్సిలింగ్ కావాలని భిన్నాభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.

-వి.సురేష్, నెల్లూరు జిల్లా

# వివక్ష తొలగితేనే మాతృత్వ హక్కులకు రక్షణ

డి జె మోహన రావు

మనదేశంలో ఉద్యోగినుల హక్కుల పరిరక్షణకు, ముఖ్యంగా మాతృత్వపు హక్కుల విషయంలో సుప్రీంకోర్టు మే23, 2025న ఇచ్చిన కె. ఉమాదేవి వెర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో చారిత్రాత్మక తీర్పుతో గణనీయమైన ముందడుగు పడింది. ప్రసూతి సెలవు అనేది కేవలం విధానపరమైన విషయం కాదని, రాజ్యాంగబద్ధమైన హక్కు అని ధృవీకరిస్తూ మద్రాస్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆర్థిక, మాతృత్వ హక్కుల పరిధిని నేరుగా ప్రస్తావించి విస్తరించింది. ఇది మహిళల పునరుత్పత్తి స్వేచ్ఛకు, కార్యాలయ గౌరవానికి పెద్దపీట వేసింది. ఈ కేసు కె. ఉమాదేవి అనే ఉద్యోగిని చుట్టూ తిరిగింది. ఆమె తన రెండవ వివాహం తర్వాత జన్మించిన మూడవ బిడ్డకు ప్రసూతి సెలవు కోరారు. తమిళనాడు ప్రభుత్వం ఆమె అభ్యర్థనను నిరాకరించింది. జనాభా నియంత్రణ లక్ష్యంగా మూడవ బిడ్డ పుట్టడానికి తమిళనాడు ప్రభుత్వ విధానం ప్రసూతి సెలవును అనుమతించడం లేదని మద్రాస్ హైకోర్టు గతంలో ఆ ఉపాధ్యాయురాలి సెలవును తిరస్కరించింది. సుప్రీంకోర్టు తన ఇటీవలి తీర్పులో శ్రీమతి ఉమాదేవికి స్పష్టంగా అనుకూలంగా నిలిచింది. అటువంటి వివక్షాపూరిత వ్యాఖ్యానాలను కొట్టివేసింది. పిల్లల సంఖ్య లేదా వివాహ పరిస్థితుల ఆధారంగా ప్రసూతి సెలవును నిరాకరించడం లేదా పరిమితం చేయడం కుదరదని కోర్టు స్పష్టం చేసింది. ప్రసూతి ప్రయోజనాలు ఒక మహిళ పునరుత్పత్తి హక్కులలో, ప్రాథమిక గౌరవంలో, రాజ్యాంగంలోని అధికరణ 21 ప్రకారం హామీ ఇవ్వబడిన ఆరోగ్య హక్కులో అంతర్భాగమని నొక్కిచెప్పింది. అటువంటి వివక్షాపూరిత నియమాలు మహిళలపై 'అన్యాయమైన భారాన్ని' సృష్టిస్తాయని, వారి కెరీర్ లేదా కుటుంబం మధ్య ఎంపిక చేసుకోవలసి వస్తుందని, లేదా వారి పునరుత్పత్తి నిర్ణయాలు తీసుకునే హక్కును అణగదొక్కుతాయని తీర్పు నొక్కి చెప్పింది. ప్రసూతి ప్రయోజనాలను కేవలం సేవా నిబంధన నుండి ఒక మహిళ పునరుత్పత్తి స్వేచ్ఛ ప్రాథమిక అంశంగా ఉన్నతీకరించింది. అధికరణలు 14 (చట్టం ముందు సమానత్వం) 21 (జీవించే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛ)తో దీనిని అనుసంధానించడం ద్వారా కోర్టు మాతృత్వ అర్హతలకు బలమైన రాజ్యాంగ ఆధారాలను అందించింది. ఇప్పటివరకు దేశంలో ప్రసూతి హక్కులు ప్రధానంగా 1961 నాటి ప్రసూతిప్రయోజన చట్టం ద్వారా నిర్వహించబడుతున్నాయి. ఇది మరింత సమగ్ర ప్రయోజనాలను అందించడానికి 2017లో సవరించబడింది. ఇది గర్భధారణ సమయంలో, తరువాత పని చేసే మహిళలకు కొన్ని రక్షణలు, ప్రయోజనాలను నిర్ధారిస్తుంది. ఈ చట్టం వేతనంతో కూడిన సెలవు, తొలగింపు నుండి రక్షణ, ప్రసవానికి సంబంధించిన ఇతర ప్రయోజనాలను అందిస్తుంది. సెలవు తర్వాత వారు అదే లేదా సమానమైన స్థానానికి తిరిగి రావడానికి హామీ ఇస్తుంది. కానీ



ఈ చట్టాలు సాధారణంగా 'ఇద్దరు కంటే తక్కువ మంది జీవించి ఉన్న పిల్లలు' ఉన్న మహిళలకు మాత్రమే ప్రసూతి ప్రయోజనాలను పరిమితం చేస్తున్నాయి. అనేక రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సేవలలో సాధారణంగా ఉండే ఈవిధానం వివక్షాపూరితమైనదిగా, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేదిగా చాలా కాలంగా వివాదాస్పదంగా ఉంది. ఈ తీర్పు భారత దేశంలో ఆర్థిక మాతృత్వ హక్కుల స్వరూపంపై లోతైన, తక్షణ ప్రభావాలను చూపుతుంది. 'ఇద్దరు పిల్లల నిబంధన' లేదా ఇలాంటి ఆంక్షల వల్ల గతంలో పరిమితులు ఎదుర్కొన్న ప్రభుత్వ ఉద్యోగినులపై దీని ప్రభావం చాలా ప్రత్యక్షంగా ఉంటుంది. ఈ తీర్పు ఇప్పుడు వారికి జీవించి ఉన్న పిల్లల సంఖ్య లేదా వైవాహిక సందర్భంతో సంబంధం లేకుండా ప్రసూతి ప్రయోజనాలను పొందేందుకు అనుమతిస్తుంది. వారి జీవితంలో కీలకమైన సమయంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఈ నిర్దిష్ట కేసు ప్రభుత్వ ఉద్యోగినికి సంబంధించినది అయినప్పటికీ సుప్రీంకోర్టు స్పష్టం చేసిన బలమైన రాజ్యాంగ సూత్రాలు ఇతర రంగాలలో, ప్రైవేట్ రంగంతో సహా ఇలాంటి వివక్షాపూరిత పద్ధతులను సవాలు చేయడానికి గణనీయంగా ఉపయోగపడతాయి. పిల్లల సంఖ్య ఆధారంగా ప్రసూతి ప్రయోజనాలను పరిమితం చేయడానికి ప్రయత్నించే ఏ సంస్థ అయినా ఇప్పుడు చట్టపరమైన సవాలును ఎదుర్కొంటుంది. కుటుంబ పరిమాణం ఆధారంగా ప్రసూతి ప్రయోజనాలను నిరాకరించడం అనేది తరచుగా మహిళలను, ముఖ్యంగా పునర్వివాహం చేసుకున్న లేదా వివిధ కారణాల వల్ల ఎక్కువమంది పిల్లలను కలిగి ఉన్న వారిని అసమానంగా ప్రభావితం చేస్తుంది. ఈ తీర్పు ఒక కీలకమైన అడ్డంకిని తొలగించి ఉద్యోగంలో ఎక్కువ లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది. తల్లులుగా తమ పాత్రలను నిర్వర్తించినందుకు మహిళలు శిక్షించబడకుండా చూస్తుంది. ఈ తీర్పు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు, అలాగే ప్రైవేట్ సంస్థలకు, సుప్రీంకోర్టు తీసుకున్న ప్రగతిశీల వైఖరికి అనుగుణంగా వారి ప్రస్తుత ప్రసూతి సెలవు విధానాలను సమీక్షించి, సవరించాల్సిన అవసరాన్ని ప్రభావ వంతంగా సూచిస్తుంది. పిల్లలసంఖ్య ఆధారంగా వివక్షచూపించే విధానాలు ఇప్పుడు రాజ్యాంగపరంగా దుర్బలమైనవి. అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళలకు ఆర్థిక మాతృత్వ హక్కుల విస్తృత సమస్య ఇప్పటికీ ఉంది. వేతన చెల్లింపు ప్రసూతి సెలవు, వైద్య బోనస్‌లు లేదా క్రెచె సౌకర్యాలు వంటి చట్టబద్ధమైన ప్రయోజనాలకు ప్రాప్యతలేదు. గర్భధారణ సమయంలో వారి దుర్బలత్వం తరచుగా వారిని ముందస్తుగా పనికి తిరిగి రావడానికి లేదా మరింత పేదరికంలోకి నెట్టడానికి బలవంతం చేస్తుంది. తదుపరి కీలకమైన చర్య ఏమిటంటే ఈ ప్రగతిశీల తీర్పు స్ఫూర్తిని ఉపయోగించుకుని మరింత సమ్మిళిత, సార్వత్రిక, సామాజిక భద్రతా చట్రాలను రూపొందించి తద్వారా ఆర్థిక మాతృత్వ సహాయాన్ని సంఘటిత రంగంతోపాటుగా అసంఘటితరంగానికి విస్తరించాలి. మే 23, 2025 నాటి ఈతీర్పుమహిళల హక్కులను మాతృత్వం ఉద్యోగానికి అడ్డంకి కాకూడదని, ఆర్థిక ఇబ్బందులకు కారణం కాకూడదని ధృవీకరిస్తుంది. ఇది ఆశకు ఒకమార్గదర్శిగా పనిచేస్తుంది. ప్రసూతి ప్రయోజనాల రక్షణ గొడుగును విస్తరిస్తుంది. ప్రతి తల్లి, ఆమెపనిరంగంతో సంబంధం లేకుండా, గౌరవంతో, ఆర్థిక భద్రతతో మాతృత్వాన్ని స్వీకరించగలదని నిర్ధారిస్తుంది. ఈ తీర్పు రాజ్యాంగపరమైన ప్రోత్సాహాన్నిఅందిస్తుంది. ఇప్పుడు, శాసన, విధానపరమైన విభాగాలు దేశంలోని ప్రతిమహిళకు సమగ్ర ఆర్థికమాతృత్వ హక్కులను వాస్తవం చేయడానికి అనుసరించాలి. ●

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

03-7Pg5fBPGOL.qxd:03-7Pg5fBPGOL.qxd 01/01/01 9:31 AM Page 1



3వ పేజీ తరువాయి

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 203 | | | | 0.05 | వుప్పాలనారాయణ (శ్రీ) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 204 | | | | 0.46 | పేక్మోలాలి (శ్రీ) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 205 | | | | 0.38 | పేమూరిసత్యవలి (శ్రీ) | 98-1 | 57-2 | 59 | 103 | |
| 206 | | | | 0.32 | కుండారామచంద్రారెడ్డి (తోటా రెడ్డి ) | 96 | 81 | 83 | 97 | |
| 207 | 82 | 1.77 | ఇనాం | 0.27 | మొగిలికోటమ్మ (రామయ్య ) | 96 | 81 | 83 | 97 | |
| 208 | | | | 0.12 | కరేటిఅక్కమ్మ (అంకయ్య | 96 | 81 | 83 | 97 | |
| 209 | | | | 1.06 | కరేటినాగమ్మ (రామయ్య | 96 | 81 | 83 | 97 | |
| 210 | | | | 0.17 | ఇతరులు | 124 | 96 | 90 | 92 | |
| 211 | | | | 0.34 | ఇతరులు | 124 | 96 | 90 | 92 | |
| 212 | | | | 0.17 | ఆవులనరసింహం | 124 | 96 | 90 | 92 | |
| 213 | | | | 0.35 | ఆవులయాదగిరి | 124 | 96 | 90 | 92 | |
| 214 | 91 | 2.06 | ఇనాం | 0.26 | నక్కాగోపి (లేట్ వెంకటసుబ్బయ్య) | 124 | 96 | 90 | 92 | |
| 215 | | | | 0.25 | చీకుర్తిప్రసన్న (బాలయ్య) | 124 | 96 | 90 | 92 | |
| 216 | | | | 0.27 | నక్కాగోపి (లేట్ వెంకటసుబ్బయ్య) | 124 | 96 | 90 | 92 | |
| 217 | | | | 0.25 | చీకుర్తిప్రసన్న (బాలయ్య) | 124 | 96 | 90 | 92 | |
| 218 | 95 | 2.07 | ఇనాం | 2.07 | ఇతరులు | 93 | 96 | 92 | 94 | |
| 219 | | | | | గూనిపుల్లయ్య (పాపయ్య) | 98-2 | 58 | 97 | 102 | |
| 220 | 98 / 1 | 4.75 | అసై న్మెంట్ | 4.75 | బూట్టినరసయ్య (శ్రీ) | 98-2 | 58 | 97 | 102 | |
| 221 | | | | | బూట్టినరసయ్య (శ్రీ) | 98-2 | 58 | 97 | 102 | |
| 222 | | | | | బూట్టినరసయ్య (శ్రీ) | 98-2 | 58 | 97 | 102 | |
| 223 | | | | | బూట్టినరసయ్య (శ్రీ) | 98-2 | 58 | 97 | 102 | |
| 224 | | | | | బూట్టినరసయ్య (శ్రీ) | 98-2 | 58 | 97 | 102 | |
| 225 | | | | | బూట్టినరసయ్య (శ్రీ) | 98-2 | 58 | 97 | 102 | |
| 226 | | | | | ఉప్పాలలక్ష్మమ్మ (లక్ష్మయ్య) | 98-2 | 58 | 97 | 102 | |
| 227 | | | | | బూట్టినరసయ్య (శ్రీ) | 98-2 | 58 | 97 | 102 | |
| 228 | | | | | పాటూరురామలింగం (శ్రీ) | 98-2 | 58 | 97 | 102 | |
| 229 | | | | | ఉప్పాలలక్ష్మమ్మ (లక్ష్మయ్య) | 98-2 | 58 | 97 | 102 | |
| 230 | | | | | వాయిలరమణ (శెట్టి) | 100 | 98-1 | 99 | 101 | |
| 231 | 98 / 2 | 1.56 | అసై న్మెంట్ | 1.56 | చవుటూరుఅలివేలమ్మ (శ్రీ) | 100 | 98-1 | 99 | 101 | |
| 232 | | | | | ఏటూరినరసింహం (శ్రీ) | 100 | 98-1 | 99 | 101 | |
| 233 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 234 | | | | | పంతంగివెంకమ్మ (పరందామయ్య ) | 109-1 | 51 | 108 | 109-3 | |
| 235 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 236 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 237 | | | | | పంతంగిమహాలక్ష్మమ్మ (వెంకయ్య ) | 109-1 | 51 | 108 | 109-3 | |
| 238 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 239 | | | | | ఆవులవిజయమ్మ (తోటయ్య) | 109-1 | 51 | 108 | 109-3 | |
| 240 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 241 | 109 / 2 | 7.34 | అసై న్మెంట్ | 7.34 | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 242 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 243 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 244 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 245 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 246 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 247 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 248 | | | | | ఇతరులు | 109-1 | 51 | 108 | 109-3 | |
| 249 | | | | | పంతంగిమహాలక్ష్మమ్మ (వెంకయ్య ) | 109-1 | 51 | 108 | 109-3 | |
| 250 | | | | | నాగన్నగారిఅగ్గెమ్మ (వెంకటేశ్వర్లు) | 109-1 | 51 | 108 | 109-3 | |
| 251 | 109 /3 | 7.98 | అసై న్మెంట్ | 7.98 | ఇతరులు ఆవులకృష్ణమ్మ | 109 | 873 | 109 | 110 | |
| 252 | | | | | (తాతయ్య) | 109 | 873 | 109 | 110 | |
| 253 | | | | | ప్రళయకావేరిబుజ్జమ్మ (జనార్ధన్) | 109 | 873 | 109 | 110 | |
| 254 | | | | | ప్రళయకావేరిబుజ్జమ్మ (జనార్ధన్) | 109 | 873 | 109 | 110 | |
| 255 | | | | | వాయిలమంగమ్మ (ఓరగల్లు) | 109 | 873 | 109 | 110 | |
| 256 | | | | | వాయిలమంగమ్మ (ఓరగల్లు) | 109 | 873 | 109 | 110 | |
| 257 | | | | | ప్రళయకావేరిబుజ్జమ్మ (జనార్ధన్) | 109 | 873 | 109 | 110 | |
| 258 | | | | | ప్రళయకావేరిబుజ్జమ్మ (జనార్ధన్) | 109 | 873 | 109 | 110 | |
| 259 | | | | | ప్రళయకావేరిబుజ్జమ్మ (జనార్ధన్) | 109 | 873 | 109 | 110 | |
| 260 | | | | | ఆవులపోలయ్య (సోమయ్య) | 109 | 873 | 109 | 110 | |
| 261 | | | | | వాయిలమంగమ్మ (ఓరగల్లు) | 109 | 873 | 109 | 110 | |
| 262 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 263 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 264 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 265 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 266 | | | | | నాగాన్నగారినాగురమ్మ (శ్రీనివాసులు) | 110-2 | 51 | 109-3 | 202 | |
| 267 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 268 | | | | | నాగన్నగారిఅగ్గెమ్మ (వెంకటేశ్వర్లు) | 110-2 | 51 | 109-3 | 202 | |
| 269 | 110 /1 | 11.86 | అసై న్మెంట్ | 11.86 | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 270 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 271 | | | | | వాయిలలక్ష్మమ్మ (లక్ష్మయ్య) | 110-2 | 51 | 109-3 | 202 | |
| 272 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 273 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 274 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 275 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 276 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 277 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 278 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 279 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 280 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 281 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 282 | | | | | యందేటిలక్ష్మి (మాల్యాద్రి | 110-2 | 51 | 109-3 | 202 | |
| 283 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 284 | | | | | యందేటిలక్ష్మి (మాల్యాద్రి | 110-2 | 51 | 109-3 | 202 | |
| 285 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 286 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 287 | | | | | యందేటిలక్ష్మి (మాల్యాద్రి | 110-2 | 51 | 109-3 | 202 | |
| 288 | | | | | యందేటిలక్ష్మి (మాల్యాద్రి | 110-2 | 51 | 109-3 | 202 | |
| 289 | | | | | యందేటిలక్ష్మి (మాల్యాద్రి | 110-2 | 51 | 109-3 | 202 | |
| 290 | | | | | యందేటిలక్ష్మి (మాల్యాద్రి | 110-2 | 51 | 109-3 | 202 | |
| 291 | | | | | పామంజిపోలమ్మ (పోలయ్య) | 110-2 | 51 | 109-3 | 202 | |
| 292 | | | | | యందేటిలక్ష్మి (మాల్యాద్రి | 110-2 | 51 | 109-3 | 202 | |
| 293 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 294 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 295 | | | | | వాయిలమంగమ్మ (చిన పోలయ్య) | 110-2 | 51 | 109-3 | 202 | |
| 296 | | | | | యందేటిలక్ష్మి (మాల్యాద్రి | 110-2 | 51 | 109-3 | 202 | |
| 297 | | | | | యందేటిలక్ష్మి (మాల్యాద్రి | 110-2 | 51 | 109-3 | 202 | |
| 298 | | | | | యందేటిలక్ష్మి (మాల్యాద్రి | 110-2 | 51 | 109-3 | 202 | |
| 299 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 300 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 301 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 302 | | | | | ఇతరులు | 110-2 | 51 | 109-3 | 202 | |
| 303 | | | | | వాయిలవిమలమ్మ (పోలయ్య ) | 110-2 | 51 | 109-3 | 202 | |
| 304 | | | | | సేతగానిసుప్రియ (హరి) | 114 | 111 | 113-1 | 202 | |
| 305 | 112 | 6.23 | అసై న్మెంట్ | 6.23 | అడపాలవెంకయ్య (రామయ్య) | 114 | 111 | 113-1 | 202 | |
| 306 | | | | | చౌటూరిమాలకొండమ్మ (దశరథరామయ్య ) | 114 | 111 | 113-1 | 202 | |
| 307 | | | | | చౌటూరిమాలకొండమ్మ (దశరథరామయ్య ) | 114 | 111 | 113-1 | 202 | |
| 308 | | | | | అడపాలవెంకయ్య (రామయ్య) | 114 | 111 | 113-1 | 202 | |
| 309 | | | | | సేతగానిసుప్రియ (హరి) | 114 | 111 | 113-1 | 202 | |
| 310 | | | | | పాటూరిసుభాషిణి ( నారాయణ) | 114 | 111 | 113-1 | 202 | |
| 311 | | | | | పాటూరిసుభాషిణి ( నారాయణ) | 114 | 111 | 113-1 | 202 | |
| 312 | | | | | పాటూరియాతమ్మ (మాణిక్యరావు) | 114 | 111 | 113-1 | 202 | |
| 313 | | | | | బుట్టిఈశ్వరమ్మ (రమణయ్య ) | 114 | 111 | 113-1 | 202 | |
| 314 | | | | | చౌటూరిబుజ్జమ్మ (వెంకట స్వామి ) | 114 | 111 | 113-1 | 202 | |
| 315 | | | | | అనుపల్లిసోమయ్య (పాపయ్య) | 114 | 111 | 113-1 | 202 | |
| 316 | | | | | ఇతరులు | | | | | |
| 317 | | | | | పాటూరితిరపతమ్మ (వెంకయ్య) | 113-2 | 105 | 104 | 112 | |
| 318 | | | | | ఇతరులు | 113-2 | 105 | 104 | 112 | |
| 319 | | | | | ఇతరులు | 113-2 | 105 | 104 | 112 | |
| 320 | | | | | చౌటూరుఇస్తురమ్మ ( వెంకయ్య) | 113-2 | 105 | 104 | 112 | |
| 321 | | | | | ఇతరులు | 113-2 | 105 | 104 | 112 | |
| 322 | | | | | ఇతరులు | 113-2 | 105 | 104 | 112 | |
| 323 | | | | | ఇతరులు | 113-2 | 105 | 104 | 112 | |
| 324 | 113 / 1 | 9.1 | అసై న్మెంట్ | 9.1 | పరుసువెంకటేశ్వర్లు (యర్రయ్య) | 113-2 | 105 | 104 | 112 | |
| 325 | | | | | పరుసువెంకటేశ్వర్లు (యర్రయ్య) | 113-2 | 105 | 104 | 112 | |
| 326 | | | | | ఇతరులు | 113-2 | 105 | 104 | 112 | |
| 327 | | | | | అరగలనారాయణమ్మ (నారాయణ) | 113-2 | 105 | 104 | 112 | |
| 328 | | | | | పరుసుఆదిలక్ష్మి (అడివయ్య) | 113-2 | 105 | 104 | 112 | |
| 329 | | | | | ఇతరులు | 113-2 | 105 | 104 | 112 | |
| 330 | | | | | ఇతరులు | 113-2 | 105 | 104 | 112 | |
| 331 | | | | | ఇతరులు | 113-2 | 105 | 104 | 112 | |
| 332 | | | | | ఇతరులు | 113-2 | 105 | 104 | 112 | |
| 333 | | | | | చేవూరుకొండయ్య (పిచ్చయ్య') | 113-2 | 105 | 104 | 112 | |
| 334 | | | | | అరగలచిన్న అంకయ్య (అంకయ్య) | 114 | 113-1 | 104 | 112 | |
| 335 | | | | | అరగలమాధవి (రాఘవులు) | 114 | 113-1 | 104 | 112 | |
| 336 | | | | | అరగలచిన్న అంకయ్య (అంకయ్య) | 114 | 113-1 | 104 | 112 | |
| 337 | 113 / 2 | 6.66 | అసై న్మెంట్ | 6.66 | గోళ్ళనరసయ్య (రాగయ్య | 114 | 113-1 | 104 | 112 | |
| 338 | | | | | అరగలసరోజమ్మ (సుబ్బారావు) | 114 | 113-1 | 104 | 112 | |
| 339 | | | | | గోళ్ళనరసయ్య (రాగయ్య | 114 | 113-1 | 104 | 112 | |
| 340 | | | | | ఇతరులు | 114 | 113-1 | 104 | 112 | |



## బంగ్లా మాజీ అధ్యక్షురాలు
# హసీనాకు జైలు శిక్ష

**ధాకా,జులై 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనాకు కోర్టు ధిక్కరణ కేసులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో ఆమెను దోషిగా తేల్చిన బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ (ఐసిటి), బుధవారం ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. దాదాపు ఏడాది క్రితం దేశంలో తీవ్ర నిరసనల మధ్య ఆమె ప్రభుత్వం కూలిపోయి, దేశం విడిచి వెళ్లిన తర్వాత ఒక కేసులో ఆమెకు శిక్ష పడటం ఇదే మొదటిసారి. జస్టిస్ ఎండీ గోలాం మొర్తజా మొజుందర్ నేతృత్వంలోని అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్‌కు చెందిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ సంచలన తీర్పును వెలువరిం చింది. ఇదే కేసులో సంబంధం ఉన్న గైబంధా ప్రాంతానికి చెందిన షకీల్ ఆకంద్ బుల్బుల్‌కు కూడా రెండునెలల జైలుశిక్ష విధించినట్లు ట్రైబ్యు నల్ స్పష్టం చేసింది. షేక్ హసీనా ప్రస్తుతం కేవలం కోర్టుధిక్కరణ కేసులోనే కాకుండా, అంత కంటే తీవ్రమైన ఆరోపణలను కూడా ఎదుర్కొం టున్నారు. గత ఏడాది తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన భారీ నిరసనల సమ యంలో అమానవీయ రీతిలో నేరాలకు పాల్పడ్డా రంటూ ఆమెపై అధికారికంగా అభియోగాలు నమోదయ్యాయి. నిరసనకారులపై షేక్ హసీనా పద్ధతి ప్రకారం దాడులు చేయించారని ఐసిటి చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తాజుల్ ఇస్లాం ఆరోపించారు. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం నివేదిక ప్రకారం,2024 జూలై 15నుంచి ఆగస్టు 15 మధ్య జరిగిన ఆ హింసాత్మక ఘటనల్లో సుమారు 1,400 మంది ప్రాణాలు కోల్పోయి నట్లు అంచనా. అయితే, తనపై మోపిన అన్ని ఆరోపణలను హసీనా మొదటి నుంచి ఖండిస్తూ వస్తున్నారు. ఈ ఆరోపణలపై వాదనలు వినిపిస్తామని ఆమె తరఫు న్యాయవాది అమీర్ హుస్సేన్ మీడియాకు తెలిపారు.

# వర్జిన్ ఎయిర్‌లైన్స్ విమానంలో పాము
## రెండు గంటలపాటు ఆలస్యం

**మెల్‌బోర్న్,జులై 2:** ఆస్ట్రేలియాలో ఓ విమా నంలో ఊహించని ఘటన చోటుచేసుకుంది. విమానం కార్గో హోల్డ్‌లో ఒక పాము ప్రత్యక్షం కావడంతో కలకలం రేగింది. దీంతో విమానం దాదాపు రెండు గంటలపాటు ఆలస్యంగా బయలుదేరింది. ఈ సంఘటన మంగళవారం మెల్‌బోర్న్ విమానాశ్రయంలో జరిగింది. వర్జిన్ ఆస్ట్రేలియాకు చెందిన వీఏ337 విమానం మెల్‌బోర్న్ నుంచి బ్రిస్బేన్ వెళ్లేందుకు సిద్ధమైంది. ప్రయాణికులు విమానంలోకి ఎక్కుతుండగా సిబ్బంది కార్గో హోల్డ్‌లో పామును గుర్తించి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు, పాములు పట్టడంలో నిపుణుడైన మార్క్ పెల్లీకి సమా చారం అందించారు. విమానాశ్రయానికి చేరుకున్న పెల్లీ, కార్గో హోల్డ్‌లోకి ప్రవేశించారు. అక్కడ ప్యానెల్ వెనుక సగం దాక్కుని ఉన్న పామును చూశారు. ఆ చీకటిలో అది విషపూరితమైన పాము అయి ఉంటుం దని తాను మొదట భావించినట్టు పెల్లీ తెలిపారు. ఒకే ప్రయత్నంలో నేను దీన్ని పట్టుకోలేకపోతే, అది ప్యానెల్ల లోపలికి జారుకుంటుంది. అప్పుడు మనం విమానాన్ని మొత్తం ఖాళీ చేయించి, దాన్ని వెతకాల్సి ఉంటుందని ఆయన విమాన సిబ్బందిని, ఇంజనీర్లను హెచ్చరించినట్టు వివరించారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన పెల్లీ, మొదటి ప్రయత్నంలోనే ఆ పామును పట్టుకున్నారు. అదృష్టవశాత్తు నేను దాన్ని ఒకే ప్రయత్నంలో పట్టుకున్నాను. లేదంటే ఈ పాటికి మేమంతా బోయింగ్ 737 విమానాన్ని పూర్తిగా తనిఖీ చేయవలసి వచ్చేది అని ఆయన అన్నారు. పామును పట్టుకున్న తర్వాత అది హాని చేయని, 60 సెంటీమీటర్ల పొడవున్న 'గ్రీన్ ట్రీ స్నేక్' అని గుర్తించారు. ఈ పాము బ్రిస్బేన్ ప్రాంతానికి చెందినది కావడంతో, అక్కడి నుంచి మెల్‌బోర్న్‌కు వచ్చిన విమానంలో ప్రయాణికుల లగేజీ ద్వారా ఇది లోపలికి ప్రవేశించి ఉంటుందని పెల్లీ అనుమానం వ్యక్తం చేశారు.

# మైనర్ విద్యార్థిపై టీచర్ లైంగిక వేధింపులు

**ముంబయి,జులై 2:** దేశ ఆర్థిక రాజధానిలో ఓ మహిళా ఉపాధ్యాయురాలు మైనర్ విద్యార్థిపై లైంగిక వేధింపులకు పాల్పడింది. నలభై ఏళ్ల వయసున్న ఆ టీచర్ పదహారేళ్ల బాలుడిపై ఈ అమానుషానికి పాల్పడింది. బాలుడి స్నేహితురా లితో రాయబారం నడిపి, తనతో సన్నిహితంగా మెలిగేలా ప్రోత్స హించింది. ఈ ఘటన తర్వాత బాలుడు యాంగ్జైటీతో బాధపడగా ఉపాధ్యాయు రాలు తనకొచ్చిన సొంత వైద్యం చేసింది. యాంగ్జైటీ తగ్గేందుకు టాబ్లెట్లు ఇచ్చింది. బాలుడి ప్రవర్తనలో మార్పుగమనించి కుటుంబ సభ్యులు కొన్ని రోజులు గడిస్తే చదువు పూర్తవుతుంది, టీచర్ వేధింపులు తప్పుతాయని ఆలోచనతో విషయాన్ని బయటపెట్టలేదు. స్టడీ పూర్తిచేసు కుని ఆ స్కూలు నుంచి బయటకు వచ్చేసినా ఆ టీచర్ వేధింపులు ఆగకపోవడం, ఇంట్లో పని మనిషితో రాయబారం పంపడంతో బాధితుడి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. ఆ టీచర్‌కు వివాహం జరిగిందని, పిల్లలు కూడా ఉన్నారని బాలుడి పేరెంట్స్ చెప్పారు. వారి ఫిర్యాదుతో పోలీసులు సదరు టీచర్ పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాధితుడు పదకొండో తరగతి చదువుతున్నప్పటి నుంచే ఉపాధ్యాయురాలి వేధింపులు మొదలయ్యాయని పోలీసులు తెలిపారు. అప్పటి నుంచే బాలుడితో అసభ్యకరంగా ప్రవర్తించేదని, పలు సందర్భాల్లో లైంగిక సంబంధం కోసం సైగలు చేసిందని వివరించారు. 12వ తరగతిలోకి వచ్చాక బాలుడు తనను దూరం పెడుతుండడంతో ఉపాధ్యాయు రాలు మరో పన్నాగం పన్నిందన్నారు. తనతో సన్నిహి తంగా మెలగాలని బాలుడి స్నేహితురా లితో చెప్పించిందని తెలిపారు.పెద్ద వయసు మహిళ లతో బాలుర రిలేషన్‌షిప్ ఇటీవలి కాలంలో సాధారణంగా మారిందని, మీరిద్దరూ 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అని బాలుడి స్నేహితు రాలు ప్రోత్స హించింది. దీంతో బాలుడు కూడా టీచర్‌కు దగ్గరయ్యాడని వివరించారు. ఈ ఘటనకు సంబంధించి టీచర్‌తో పాటు ఆమెకు సహకరించిన బాలుడి స్నేహితురాలిపైనా కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

# కాల్పుల విరమణ ఒప్పందానికి సిద్ధమే..
## హమాస్ అధికారి తాహెర్ ఆల్ - నును



**హమాస్, జులై 2:** గాజాలో 60 రోజుల కాల్పుల విరమణ చేయ డానికి అవసరమైన షరతులకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలి సిందే. ఈ విషయంపై హమాస్ స్పందిస్తూ తాము కూడా కాల్పుల విరమణ ఒప్పందానికి సిద్ధమే అని పేర్కొంది. కానీ 60 రోజుల కాల్పుల విరమణ కాకుండా యుద్ధానికి శాశ్వత ముగింపు పలికితేనే వారి ఒప్పందాలకు అంగీకారం తెలుపుతామని హమాస్ అధికారి తాహెర్ అల్ - నును స్పష్టం చేశారు. యుద్ధాన్ని పూర్తిగా ముగించడానికి ఇజ్రాయెల్‌తో ఉపయోగపడేఎటువంటి ఒప్పందం అయినా చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. గాజా భూభాగాల నుంచి ఇజ్రా యెల్ పూర్తిగా వెనక్కు వెళితే దానికి బదులుగా మిగిలిన 50 మంది బందీలను విడుదల చేస్తామన్నారు. ఈ ప్రతిపాదనపై చర్చించడానికి హమాస్ ప్రతినిధి బృందం బుధవారం కైరోలో ఈజిప్టు, ఖతార్ మధ్యవర్తులతో సమావేశం కానుందని ఈజిప్టుకు చెందిన ఓ అధికారి పేర్కొ న్నారు. అయితే హమాస్ లొంగిపోతేనే యుద్ధాన్ని ముగించడానికి అంగీకరిస్తామని ఇజ్రా యెల్ పేర్కొంటోంది. ట్రంప్ ప్రకటించిన తాజా ప్రతిపాదన ప్రకారం 60 రోజుల ఒప్పందం కుదిరిందని, ఇందులో గాజా నుంచి ఇజ్రాయెల్ దళాలను పాక్షికంగా ఉపసంహరించుకోవడం, పాలస్తీనియన్లకు మానవతా సహాయం పెంచడం వంటి చర్యలు తీసుకోనున్నామని ఇజ్రాయెల్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ విషయంపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. గాజాలో 60 రోజుల కాల్పుల విరమణ చేయడానికి అవసరమైన షరతులకు ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. అయితే షరతులు ఎలాంటివనేది మాత్రం పేర్కొనలేదు. గాజాకు సంబంధించి ఇజ్రాయెల్‌తో తమ ప్రతినిధులు సుదీర్ఘ, ఫలవంతమైన చర్చలు జరిపారని అన్నారు.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 341 | | | | | వట్టికాయలబుజ్జమ్మ (యానాదయ్య) | 114 | 113-1 | 104 | 112 | |
| 342 | | | | | అరగలఅమరావతి (బాలయ్య) | 114 | 113-1 | 104 | 112 | |
| 343 | | | | | అరగలఅమరావతి (బాలయ్య) | 114 | 113-1 | 104 | 112 | |
| 344 | | | | | అరగలసరోజమ్మ (సుబ్బారావు) | 114 | 113-1 | 104 | 112 | |
| 345 | | | | | అరగలశేషమ్మ (మోషయ్య) | 114 | 113-1 | 104 | 112 | |
| 346 | | | | 0.77 | చౌటూరిసీతమ్మ (లక్ష్మణ రావు) | 115-2 | 951 | 101 | 116-1 | |
| 347 | | | | 0.38 | అనుపల్లికామేశ్వరమ్మ (రామూర్తి) | 115-2 | 951 | 101 | 116-1 | |
| 348 | | | | 0.84 | చౌటూరిరాములమ్మ (రామాంజనేయులు) | 115-2 | 951 | 101 | 116-1 | |
| 349 | | | | 0.84 | చౌటూరిశాంతమ్మ ( అంకయ్య ) | 115-2 | 951 | 101 | 116-1 | |
| 350 | 115 /1 | 7.65 | అసైన్మెంట్ | 0.77 | అడపాలవెంకయ్య (రామయ్య) | 115-2 | 951 | 101 | 116-1 | |
| 351 | | | | 0.77 | అరగలసువర్ణమ్మ (కృష్ణయ్య) | 115-2 | 951 | 101 | 116-1 | |
| 352 | | | | 0.82 | అనుపల్లిరాజేష్ (రామూర్తి) | 115-2 | 951 | 101 | 116-1 | |
| 353 | | | | 0.82 | ఇతరులు | 115-2 | 951 | 101 | 116-1 | |
| 354 | | | | 0.77 | అరగలశేషమ్మ (మోషయ్య) | 115-2 | 951 | 101 | 116-1 | |
| 355 | | | | 0.87 | ఇతరులు | 115-2 | 951 | 101 | 116-1 | |
| 356 | | | | | దగ్గులనాగమణి (వెంకటరమణయ్య ) | 533 | 115-1 | 101 | 116-2 | |
| 357 | | | | | మైలేరిభాగ్యలక్ష్మి (యాకోబు ) | 533 | 115-1 | 101 | 116-2 | |
| 358 | | | | | మైలారురమ (శ్రీనివాసులు) | 533 | 115-1 | 101 | 116-2 | |
| 359 | | | | | చౌటూరినారాయణమ్మ (చిన అంకులు ) | 533 | 115-1 | 101 | 116-2 | |
| 360 | 115 /2 | 7.12 | అసైన్మెంట్ | 7.12 | గోళ్ళకోటేశ్వరమ్మ (మల్లికార్జున) | 533 | 115-1 | 101 | 116-2 | |
| 361 | | | | | అడపాలకలుగోలమ్మ (పెంచలయ్య) | 533 | 115-1 | 101 | 116-2 | |
| 362 | | | | | వట్టికాలశేషమ్మ (తిరుపతి) | 533 | 115-1 | 101 | 116-2 | |
| 363 | | | | | పాటూరినాగమ్మ (ఏసురత్నం) | 533 | 115-1 | 101 | 116-2 | |
| 364 | | | | | బత్తినలక్ష్మమ్మ (రమణయ్య ) | 533 | 115-1 | 101 | 116-2 | |
| 365 | | | | 0.79 | జడ్డామంగమ్మ (మల్లిఖార్జున రావు ) | 116-2 | 114 | 115-1 | 201 | |
| 366 | | | | 0.79 | జడ్డఆదెమ్మ (ఆదయ్య ) | 116-2 | 114 | 115-1 | 201 | |
| 367 | | | | 0.81 | బుట్టిపొట్టెమ్మ (శేషయ్య ) | 116-2 | 114 | 115-1 | 201 | |
| 368 | 116 /1 | 5.3 | అసైన్మెంట్ | 0.8 | గోనిసుబ్బమ్మ (పుల్లయ్య) | 116-2 | 114 | 115-1 | 201 | |
| 369 | | | | 0.79 | పాటూరువెంకట రమణమ్మ (సుబ్బారావు) | 116-2 | 114 | 115-1 | 201 | |
| 370 | | | | 0.73 | పాటూరివెంకమ్మ ( వెంకయ్య) | 116-2 | 114 | 115-1 | 201 | |
| 371 | | | | 0.59 | బుట్టిశ్యామల (బాల వెంకటేశ్వర్లు) | 116-2 | 114 | 115-1 | 201 | |
| 372 | | | | | బుట్టివెంకమ్మ (యాదయ్య) | 117 | 116-1 | 115-2 | 201 | |
| 373 | | | | | బుట్టిరాగమ్మ (లక్ష్మయ్య ) | 117 | 116-1 | 115-2 | 201 | |
| 374 | 116 /2 | 4.03 | అసైన్మెంట్ | 4.03 | సేతగానివిమల ( బ్రహ్మయ్య) | 117 | 116-1 | 115-2 | 201 | |
| 375 | | | | | చౌటూరిరాములమ్మ (రామాంజనేయులు) | 117 | 116-1 | 115-2 | 201 | |
| 376 | | | | | ఇతరులు | 117 | 116-1 | 115-2 | 201 | |
| 377 | 118 /2 | 4.53 | అసైన్మెంట్ | 4.53 | బుట్టినరసమ్మ (నరసయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 378 | | | | | బుట్టియాదయ్య (చినకొండయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 379 | | | | | బుట్టిశేషయ్య (నర్సయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 380 | | | | | అనపల్లిపోతయ్య (సోమయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 381 | | | | | బుట్టివెంకటసుబ్బమ్మ (నరసయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 382 | | | | | పాటూరురాగయ్య (సుబ్బయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 383 | | | | | పాటూరురాగయ్య (సుబ్బయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 384 | | | | | మైనంపాటినాగేశ్వరరావు (కలగయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 385 | | | | | బుట్టివెంకటసుబ్బమ్మ (నరసయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 386 | | | | | బుట్టియాదయ్య (చిన కొండయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 387 | | | | | పాటూరువెంకయ్య (రామయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 388 | | | | | బుట్టిమాలకొండయ్య (అంకయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 389 | | | | | అరగలచిన్న అంకయ్య (అంకయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 390 | | | | | బుట్టిశేషయ్య (నర్సయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 391 | | | | | బుట్టిలక్ష్మమ్మ (నరసయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 392 | | | | | బుట్టినరసయ్య (శేషయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 393 | | | | | పాటూరువెంకయ్య (రామయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 394 | | | | | అనపల్లికామయ్య (శ్రీ) | 199 | 100 | 119 | 533 | |
| 395 | | | | | అడపాలనరసయ్య (అయ్యన్న) | 199 | 100 | 119 | 533 | |
| 396 | | | | | మైలారినరసయ్య (నరసయ్య) | 199 | 100 | 119 | 533 | |

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 397 | | | | | మైనంపాటినాగేశ్వరరావు (కలగయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 398 | | | | | బుట్టిమాలకొండయ్య (యాదయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 399 | | | | | మైలారినరసయ్య (నరసయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 400 | | | | | అడపాలనరసయ్య (అయ్యన్న ) | 199 | 100 | 119 | 533 | |
| 401 | | | | | అరగలచిన్న అంకయ్య (అంకయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 402 | | | | | బుట్టిలక్ష్మమ్మ (నరసయ్య) | 199 | 100 | 119 | 533 | |
| 403 | | | | 0.64 | చేవూరువెంకటేశ్వర్లు (రమణయ్య ) | 120 | 122 | 125 | 119 | |
| 404 | 121 | 2.49 | ఇనాం | 0.64 | చేవూరువెంకటేశ్వర్లు (రమణయ్య ) | 120 | 122 | 125 | 119 | |
| 405 | | | | 1.21 | సన్నెబోయినయానాద య్య (కొండయ్య) | 120 | 122 | 125 | 119 | |
| 406 | | | | 0.45 | గొళ్ళమూడిరామచంద్రారా వు (ఆదిరెడ్డి) | 144 | 128 | 127 | 26 | |
| 407 | 126 | 1.78 | ఇనాం | 0.45 | గొళ్ళమూడిరామచంద్రారా వు (ఆదిరెడ్డి) | 144 | 128 | 127 | 26 | |
| 408 | | | | 0.88 | గొళ్ళమూడిరామచంద్రారా వు (ఆదిరెడ్డి) | 144 | 128 | 127 | 26 | |
| 409 | | | | 0.62 | చీకుర్తిబాలయ్య (యలమందయ్య) | 135 | 138 | 182 | 137 | |
| 410 | 136 | 1.86 | ఇనాం | 0.62 | చీకుర్తిబాలయ్య (రామకోటయ్య ) | 135 | 138 | 182 | 137 | |
| 411 | | | | 0.62 | చీకుర్తిపద్మావతి (కోటేశ్వర రావు) | 135 | 138 | 182 | 137 | |
| 412 | 177 -2 | 2.7 | అసైన్మెంట్ | 0.47 | మర్రిసుబ్బులు (సుబ్బయ్య) | 217 | 182 | 100 | 176 | |
| 413 | | | | 0.35 | బోమ్మిరెడ్డిరమణమ్మ (వెంకారెడ్డి) | 189 | 194 | 192 | 190 | |
| 414 | | | | 0.3 | కుండాపరంధామి రెడ్డి (రామచంద్రారెడ్డి) | 189 | 194 | 192 | 190 | |
| 415 | 191 | 1.66 | అసైన్మెంట్ | 0.34 | పొన్నాతిశంకరయ్య (వీరయ్య) | 189 | 194 | 192 | 190 | |
| 416 | | | | 0.35 | కుండారామచంద్రా రెడ్డి (శ్రీ) | 189 | 194 | 192 | 190 | |
| 417 | | | | 0.32 | పర్రిమాల్యద్రి (పక్కాలయ్య) | 189 | 194 | 192 | 190 | |
| 418 | | | | 0.1 | కుండాబాబుల్ రెడ్డి (లేట్ సుబ్బారెడ్డి ) | 195 | 194 | 193 | 191 | |
| 419 | 192 | 2.1 | అసైన్మెంట్ | 0.31 | బోమ్మిరెడ్డిరమణమ్మ (వెంకారెడ్డి) | 195 | 194 | 193 | 191 | |
| 420 | | | | 0.1 | కుండారమణారెడ్డి (తోటారెడ్డి) | 195 | 194 | 193 | 191 | |
| 421 | | | | 0.2 | పర్రిమాల్యద్రి (పక్కాలయ్య) | 195 | 194 | 193 | 191 | |
| 422 | | | | 0.35 | పర్రిమాల్యద్రి (పక్కాలయ్య) | 195 | 194 | 193 | 191 | |
| 423 | | | | 0.29 | పర్రిమాల్యద్రి (పక్కాలయ్య) | 195 | 194 | 193 | 191 | |
| 424 | | | | 0.05 | పర్రియల్లయ్య (పెద వెంకయ్య) | 195 | 194 | 193 | 191 | |
| 425 | | | | 0.06 | చిట్టాలరమణమ్మ (రమణయ్య ) | 195 | 194 | 193 | 191 | |
| 426 | | | | 0.07 | పర్రిసుబ్బులు (సుబ్బయ్య) | 195 | 194 | 193 | 191 | |
| 427 | | | | 0.07 | మర్రివెంకటమ్మ (వెంకయ్య | 195 | 194 | 193 | 191 | |
| 428 | | | | 0.3 | పొన్నాతిశంకరయ్య (వీరయ్య) | 195 | 194 | 193 | 191 | |
| 429 | | | | 0.2 | కుండారామచంద్రా రెడ్డి (శ్రీ) | 195 | 194 | 193 | 191 | |
| 430 | | | | | గాదిరెడిసుబ్బారావు (కావయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 431 | | | | | ఇతరులు | 188 | 119 | 165 | 272 | |
| 432 | | | | | తిక్కవరపుశివరామిరెడ్డి (పుల్లారెడ్డి) | 188 | 119 | 165 | 272 | |
| 433 | | | | | పర్రిచిన్ననరసింహం (కొండయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 434 | | | | | పర్రివెంకటేశ్వర్లు (మల్లయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 435 | | | | | కొరికాటిమల్లయ్య (ముసలయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 436 | 194 | 2.26 | అసైన్మెంట్ | 2.26 | పర్రివీరయ్య (శేషయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 437 | | | | | పర్రివీరయ్య (శేషయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 438 | | | | | పర్రివీరయ్య (శేషయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 439 | | | | | మర్రికల్లయ్య (శ్రీ) | 188 | 119 | 165 | 272 | |
| 440 | | | | | యందేటిమల్లయ్య (సుబ్బయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 441 | | | | | కారికాటి..అంజమ్మ (బ్రహ్మయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 442 | | | | | పర్రియల్లయ్య (పెద వెంకయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 443 | | | | | పర్రినారయణ (లింగయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 444 | | | | | ఇతరులు | 188 | 119 | 165 | 272 | |
| 445 | | | | | పర్రిశేషయ్య (చెంచయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 446 | | | | | వాయిలబూచమ్మ (శెట్టి) | 188 | 119 | 165 | 272 | |
| 447 | | | | | పొన్నాతిమోగ్గయ్య (పాపయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 448 | | | | | ముంగరశేషమ్మ (శేషయ్య) | 188 | 119 | 165 | 272 | |
| 449 | | | | | పర్రిపెద్ద నరసింహం (కొండయ్య) | 220 | 243 | 193 | 194 | |
| 450 | | | | | పొన్నాతిశంకరయ్య (వీరయ్య) | 220 | 243 | 193 | 194 | |
| 451 | | | | | కోవూరిఓంకారయ్య (రామయ్య) | 220 | 243 | 193 | 194 | |
| 452 | | | | | పర్రిరమణయ్య (కొండయ్య) | 220 | 243 | 193 | 194 | |

## తిరుమల దేవస్థానాన్ని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా గుర్తించాలి : పివిఎన్ మాధవ్ ఉద్ఘాటన

| 874 | | | | 0.3 | ప్రళయకావేరిమంగమ్మ (సోమయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 875 | | | | 0.3 | ప్రళయకావేరిఅరుణమ్మ (పోతయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 876 | | | | 0.19 | ప్రళయకావేరిలక్ష్మి (భాస్కర్ ) | 499 | 489 | 500 | 467 | |
| 877 | | | | 0.19 | పామంజిమంగమ్మ (వెంకటేశ్వర్లు ) | 499 | 489 | 500 | 467 | |
| 878 | | | | 0.14 | ప్రళయకావేరినరసమ్మ (నరసింహ ) | 499 | 489 | 500 | 467 | |
| 879 | | | | 0.3 | కొండూరుకనకమ్మ (చిన్న పోలయ్య ) | 499 | 489 | 500 | 467 | |
| 880 | | | | 0.31 | కొండూరుకనకమ్మ (చిన్న పోలయ్య ) | 499 | 489 | 500 | 467 | |
| 881 | | | | 0.26 | కొండూరుసుశీలమ్మ (గోవిందు) | 499 | 489 | 500 | 467 | |
| 882 | | | | 0.31 | ప్రళయకావేరితిరుపతమ్మ (యర్రయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 883 | | | | 0.31 | ప్రళయకావేరిజ్యోతి కుమారి (హరిప్రసాద్) | 499 | 489 | 500 | 467 | |
| 884 | | | | 0.31 | పాటూరిమారెమ్మ (చిరంజీవి) | 499 | 489 | 500 | 467 | |
| 885 | | | | 0.31 | చిన్నింగారిమల్లీశ్వరి (శ్రీను) | 499 | 489 | 500 | 467 | |
| 886 | | | | 0.31 | ప్రళయకావేరిభూదేవమ్మ (జలయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 887 | | | | 0.58 | ఇతరులు | 499 | 489 | 500 | 467 | |
| 888 | 524 | 5.74 | అసైన్మెంట్ | 0.21 | కుర్రుమంగమ్మ (నరసింహం) | 499 | 489 | 500 | 467 | |
| 889 | | | | 0.3 | యల్లంగారిహైమావతి (వెల్లులు) | 499 | 489 | 500 | 467 | |
| 890 | | | | 0.31 | ఆవులబుజ్జమ్మ (సోమయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 891 | | | | 0.31 | ఆవులబుజ్జమ్మ (సోమయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 892 | | | | 0.3 | ఆవులనరసింహం (సోమయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 893 | | | | 0.31 | సామంజిరామయ్యు (చిన్న సోమయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 894 | | | | 0.31 | సామంజిరామయ్యు (చిన్న సోమయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 895 | | | | 0.99 | ఇతరులు | 499 | 489 | 500 | 467 | |
| 896 | | | | 0.35 | నాగన్నగారిఅగ్గెమ్మ (వెంకటేశ్వర్లు) | 499 | 489 | 500 | 467 | |
| 897 | | | | 0.4 | ప్రళయకావేరిమంగమ్మ (బాబు) | 499 | 489 | 500 | 467 | |
| 898 | | | | 0.31 | ప్రళయకావేరిఅరుణమ్మ ( బాబు) | 499 | 489 | 500 | 467 | |
| 899 | | | | 0.04 | ప్రళయకావేరిఅరుణమ్మ ( బాబు) | 499 | 489 | 500 | 467 | |
| 900 | | | | 0.15 | కాటంగారిలక్ష్మమ్మ (తాతయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 901 | | | | 0.31 | కాటంగారిలక్ష్మమ్మ (తాతయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 902 | | | | 0.22 | కుర్రుపోలమ్మ (పోలయ్య) | 499 | 489 | 500 | 467 | |

# పాడిపరిశ్రమకు మహిళ వెన్నెముక



మనదేశంలో పాడి పరిశ్రమకు మహిళ వెన్నెముక. ఆమె లేకుండా పాల కేంద్రాల్లేవు. సహకార పాల సంఘాలు. గుజరాత్‌లోని ఆనంద్ నుంచి చిత్తూరులోని శ్రీజ, కరీంనగర్‌లోని ముంకమారుల వరకూ రోజూ వెల్లువెత్తుతున్న లక్షల లీటర్ల పాల వెనకున్నది ఆడవాళ్లే మరి.

ఇంట్లో పాడి ఉంటే అన్ని ఉన్నట్లే పంచభక్ష్య పరమాన్నాలకీ లోటుండదు. దీన్ని బలంగా నమ్మేది ఆ ఇంటి ఇల్లాలే. చనుబాలిచ్చి పెంచే ఆ తల్లికే తెలుసు... డెయిరీ పాలల్లోని పోషకాల విలువ... అందుకే పశువుల్నీ ప్రేమగా సాకుతుంది. ఆ పాలతో పిల్లల్ని ఆరోగ్యంగా పెంచుతుంది. ఇంటి యజమాని పట్టించుకున్నా లేకున్నా ఒకటి రెండు ఆవులు లేదా గేదెలతోనే కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటుంది. తద్వారా దేశ జీడీపీ వృద్ధికి సాయపడుతోంది. అక్షరం తెలియకున్నా అలవోకగా వేళ్లమీద లెక్కలుగట్టి పాల వ్యాపారం చేయగల సమర్థత మహిళలకే చెల్లు మరి. కాబట్టి మనదేశంలో పాడి పరిశ్రమలో స్త్రీల వాటా 70 శాతం పైనే పశువులకు మేత వేయడం, నీళ్ల పట్టడం, వాటి శుభ్రత, పాలు పితకడం.. వాటితోపాటు పాల నుంచి నెయ్యి, పెరుగు, వెన్న వంటి ఉత్పత్తుల తయారీలోనూ ప్రధాన పాత్ర వాళ్లే వాటి పాలన, పోషణలో సంప్రదాయ విధానాలతోపాటు అధునాతన టెక్నాలజీని అందజేస్తున్నారు. నాణ్యత, పరిశుభ్రత, సరైన ప్రణాళిక డిజిటల్ పరిజ్ఞానం, మార్కెటింగ్ చొరవలతో పాడి పరిశ్రమ తమకంటూ ప్రత్యేక "స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ఫలితమే పాడి ద్వారా ఆదాయాన్ని సాధికారత సాధిస్తోంది. ఉత్తమ మహిళా డెయిరీ రైతులుగా అవార్డుల్నీ గెలుస్తున్నారు. ఇండియన్ డెయిరీ అసోసియేషన్ (ఐడిఎ) ఇటీవల నిర్వహించన దక్షిణాది సదస్సులో రాష్ట్రాల వారీగా నిలిచారు.

**27 మందితో మొదలై..**

'సాగులో నష్టపోయాం దీనితో ఆవులనే నమ్ముకుని బతకాల్సిన పరిస్థితి ఇక్కడ శ్రమంతా ఆడవాళ్లదే తీరా ప్రైవేట్ డెయిరీలకి ఎంత నాణ్యంగా పాలు పోసినా వాళ్లెంత ఇస్తే అంతే తీసుకోవాలి. ఇది గమనించిన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఎన్‌డిడిబి)ి తిరుపతిలో 'మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్' సంస్థని పెట్టారు. 'మహిళలే ఉత్పత్తిదారులు... మహిళలే యజమానులు' అంటూ పాల విక్రయాలపై గ్రామాల్లో అవగాహనా కల్పించారు. ఈ మేరకు అన్నమయ్య జిల్లాలోని మా రెడ్డికోటకు వచ్చారు. ఆసక్తి కలిగి చేరా. మా పాలను మేమే అమ్ముకుని డబ్బులు తీసుకునేలా ఏర్పాటు చేశారు. అలా నాతో కలిపి 27 మందితో సంస్థ ఏర్పాటైంది. ప్రతి ఒక్కరినీ యజమానులను చేయాలని లీటర్‌కి రూపాయి చొప్పున పెట్టుబడి పెట్టించి వారికి యాజమాన్య హక్కులు కల్పించారు. 15 రోజులకోసారి మహిళల బ్యాంకు ఖాతాల్లోనే నగదు జమ చేశారు ఎక్కువ పాలు పోసినవారికి ఏటా బోనస్ ఉంటుంది. ఈ సేవలతో ఎన్నో అవార్డుల్నీ అందుకున్నాం. ఒకప్పుడు పిల్లలను చదివించే స్థోమత లేదు ప్రస్తుతం మా పాప విదేశాల్లో ఎంఎస్ చేస్తోంది.. ఫౌండర్ మెంబర్‌గా చేరిన నేను ఛైర్మన్‌ని అయ్యా అంటారు శ్రీదేవి బోర్డులో అత్యధికంగా 11 మంది మహిళలే, రోజుకు 7.5 లక్షల లీటర్ల పాలను సేకరిస్తారు. ఇటీవల ముఖ్యమంత్రి కుప్పం పర్యటనకు వచ్చినప్పుడు సొంత యూనిట్ ఏర్పాటుకు స్థలం కావాలనడిగితే 40 ఎకరాలు కేటాయించారు. ఈ రూ.283 కోట్ల ప్రాజ్ ద్వారా 4 వేల మందికి ఉపాధి కల్పించనున్నాం. 'ఓనర్స్ యాప్' రూపొందించి ఎన్ని పాలు, ఎంత నాణ్యతతో పోశారు? వచ్చిన మొత్తం వంటివన్నీ చెక్ చేసుకునేలా చూస్తున్నాం త్వరలో రోజుకి పది లక్షల లీటర్ల పాలు సేకరించాలి. టాప్ 10 డెయిరీల్లో శ్రీజ ఒకటిగా నిలిచేలా చేయాలన్నది మా ఆశయం అంటారు శ్రీదేవి.

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపండి

**వ్యధ**



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : మా అమ్మాయికి ఎనిమి దేళ్ళు మూడవ తరగతి చదువు తోంది. స్కూలుకువెళ్ళడానికి మారాం చేస్తోంది. బలవంతంగా తీసు కెళ్ళి క్లాస్‌రూంలో కూర్చోబెట్టాల్సి వస్తోంది. ఒక్కోరోజు బాగానే ఉంటుంది. ఒక్కో రోజు ఏడ్చి నానాహగమా చేస్తుంది. స్కూలు అంటే భయం వల్ల అన్నం తినడం కూడ బాగా తగ్గించి వేసింది. దీనితో తన ఈడు పిల్లలకంటే బలహీనంగా తయారు అయ్యింది. తరచు కడుపు నొప్పి అంటుంది. అన్నం తినమంటే ఆకలి వేయడం లేదంటుంది. తరచు జలుబు, జ్వరం వస్తోంది. కొన్ని సార్లు దగ్గు వస్తుంది. స్కూలులో టీచర్లు బాగా చూసుకుంటారు. కొట్టడం, తిట్టడం, భయపెట్టడం చేయరు. అయినా స్కూలుకు వెళ్ళడానికి ఎందుకు మొండికి వేస్తున్నదో తెలియడం లేదు. నేను, మావారు ఇద్దరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టీచర్లుగా పని చేస్తున్నాము.



మా అమ్మాయిని పేరున్న ప్రైవేటు పాఠశాలలో చదివిస్తున్నాము. నేను టీచర్ ట్రైనింగ్ కూడా చేశాను. మాకున్న మానసిక శాస్త్ర పరిజ్ఞానంతో కౌన్సెలింగ్ చేసినా ప్రయోజనం కనిపించడం లేదు.మా పాప స్కూలు ఫోబియాతో బాధపడుతున్నదని ఆమె స్కూలు హెడ్‌మిస్ చెప్పారు. కాబట్టి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించమని సలహా ఇచ్చారు. మేము కూడా పాపకు ఎన్నో బుద్ధిమాటలు చెపుతున్నాము. గొప్పగా చదివితే వచ్చే ప్రయోజనాలు చెప్పి ప్రేరణ కలిగించే ప్రయత్నం చేస్తున్నాము. గొప్ప లక్ష్యం పెట్టుకోవాలని సూచిస్తున్నాము. అయినా ఆమెలో ఎందుకు మార్పురావడం లేదో అర్థం కావడం లేదు. సైకాలజిస్టు అయినా మాలాగే కదా మాటలు చెపుతారు. మేము చెపితే మారని అమ్మాయి సైకాలజిస్టు చెపితే ఎలా మారుతుందన్న అనుమానం ఉంది. మా అమ్మాయి లాంటి వారు అక్కడక్కడ ఉన్నారు. కాబట్టి పిల్లలకు స్కూలు ఫోబియా పోవాలి అంటే ఏమి చేయాలో తగిన సూచనలు చేయండి.

**- ఒక సోదరి, చిత్తూరు.**

జవాబు : అమ్మా, బాల్యం నుంచే పిల్లల్ని మేధావుల్ని చేయాలన్న భావన ఇప్పుడు ఎక్కువగా కనిపిస్తోంది. పేరున్న పాఠశాలల్లో చదివిస్తే గొప్పవారవుతారన్న నమ్మకం కూడ ఎక్కువ మందిలో ఉంది. అయితే పిల్లల శారీరక, మానసిక, సామాజిక ఎదుగు దలను గూర్చి పట్టించుకునే వారి సంఖ్య తగ్గిపోతున్నది అనిపిస్తోంది. పిల్లలు బాగా చదవాలి అంటే శారీరక ఆరో గ్యం, శక్తి, సామర్థ్యం బాగుండాలి అన్న విషయంన గుర్తు పెట్టు కోవాలి. ఇంగ్లీషులో 'సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ' అంటారు. అంటే శక్తివంతమైన శరీరంలో సమర్థవంతమైన మేదస్సు ఉంటుందని అర్థం. సహజంగా కొందరు పిల్లల్లో ఆరోగ్య సమస్యలు ఉంటాయి. వాటిని సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే దాని ప్రభావం చదువుపై ఉంటుంది. కంటి సమస్యలు ఉన్నవారి సరిగా చదవలేదు. కళ్లల్లో నీరువస్తుంది. కొద్దిసేపు చదవగానే తలనొప్పి, విసుగు చిరాకు కలుగుతుంది. కడుపులో నులిపురుగులు ఉంటే తరచు కడుపునొప్పి వస్తుంది. దీనివల్ల తలనొప్పి,కోపం వచ్చి ఏకాగ్రత దెబ్బతింటుంది. కొందరు పిల్లల్లో ఆకలి లేదా జీర్ణసమస్యలు ఉంటాయి. వీరు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల నీరసం, నిస్సత్తువ ఆవహించి చదవాలన్న ఉత్సాహం తగిపోతుంది. అలాగే పలు శారీరక సమస్యల వల్ల సరిగా చదవలేక భయం పెంచుకుంటారు. కొందరిలో భయం, ఆందోళన ఫోబియా, సిగ్గు, బిడియంలాంటి సమస్యలు ఉంటాయి. సంపూర్ణ శారీరక ఆరోగ్యం ఉండి, మానసిక సమస్యలు ఉన్నప్పుడు వాటికి కారణాలు గుర్తించి పరిష్కార మార్గాలు పరిశీలించాలి. మీ అమ్మాయి లక్షణాలను బట్టి ఆమెకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. కాబట్టి డాక్టరును సంప్రదించి చికిత్స చేయించండి. తరవుఆత కూడ మార్పు రాకపోతే సైకాలజిస్ట్‌ను సంప్రదించండి. రోజు ఆడించడం పిల్లలతో కలిసి తిరగడానికి అవకాశం కల్పించండి.

# అభివృద్ధి జరిగిందంటే తెదేపా హయాంలోనే

**-మామిళ్ళపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ**
**-ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలు నెరవేరుస్తున్నాం**
**-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, జులై 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కావచ్చు....గ్రామాల్లో కావచ్చు అభివృద్ధి అంటూ జరిగిందంటే అది ఒక్క టిడిపి ప్రభుత్వ హయాంలోనేనని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని



మామిళ్ళపల్లి గ్రామంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అందాయో..?లేదా..? అనే విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి ప్రజలకు వివరించారు. మామిళ్ళపల్లి గ్రామంలో జరిగిన అభివృద్ధి అంతా టిడిపి హయాంలో జరిగిందేనన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు రూ.3వేల పెన్షన్‌ను రూ.4వేలు చేయడం, తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడంతోపాటు ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి ఇవ్వడం జరిగిందన్నారు. ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లను ఇవ్వడం కూడా జరిగిందన్నారు. మామిళ్ళపల్లి గ్రామంలో 691మంది పెన్షన్‌ను పొందుతున్నారన్నారు. వీరికి ప్రతి నెలా రూ.28.10లక్షలు ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా గ్రామంలో 460మందికి గాను రూ.59.80లక్షలు తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రా ష్ట్రంలో పేదరికాన్ని తరిమి వేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపవచ్చన్నారు. త్వరలో మహిళలు ఆర్టీసిలో ఉచిత ప్రయానం, రైతులకు పెట్టుబడిసాయం తదితర పథకాలను కూడా అమలు చేస్తామన్నారు. ఇప్పటికే గత ప్రభుత్వం తెచ్చిన నల్ల జీవోలను రద్దు చేయడం జరిగిందన్నారు. మామిళ్ళపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్ళికూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. తాను ఏ కార్యక్రమం చేపట్టినా మామిళ్ళపల్లి గ్రామం నుంచి ప్రారంభించడం జరుగుతుందన్నారు. తన కుటుంబానికి నియోజకవర్గ ప్రజలు ఎంతో బాసటగా నిలుస్తున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా ధూళిపాళ్ళ కుటుంబం ప్రణాళికలను రూపొందించి ముందుకు సాగుతుందన్నారు. కౌలు రైతులకు కౌలు రైతుకార్డులను అందజేశారు. గ్రామంలోని పాఠశాలను సందర్శించి అక్కడి విషయాలను అడిగి తెలుసుకొన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను త్వరలో పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం విజయవంతం చేయాలి : శౌరయ్య



**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకెళ్ళి విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే బాధ్యత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్నారన్నారు. తల్లికి వందనం ప్రతి ఇంటికి అందించి మాట నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు హామీ ఇచ్చిన మేరకు పెంచి ప్రతి నెల 1వతేదీనే రాష్ట్రంలోని 65 లక్షల మంది లబ్దిదారులకు అందించే గొప్ప కార్యక్రమం జరుగుతుందన్నారు. అదే విధంగా దీపం పథకం కింద ప్రతి ఆడబిడ్డకు మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా రూ.2601 కోట్ల బడ్జెట్‌తో అందించి వారికి అండగా నిలిచారని నాగోతు శౌరయ్య వివరించారు. అదే విధంగా యువతకు సంబంధించి 16347 పోస్టులను డిఎస్సీ ద్వారా ప్రకటించామన్నారు. పోలీస్‌శాఖలో నియామకాలు, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పించారని తెలిపారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదని అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేసి కేవలం రూ.5లకే నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. రైతు సంక్షేమం కొరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని, మహిళలకు ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తున్నారని తెలిపారు. సాధించిన విజయాలను ప్రతి ఇంటికి తీసుకెళ్ళాలని, ప్రజలకు తెలియజేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య పిలుపునిచ్చారు.

# మ్యాక్సికేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో అత్యుత్తమ ఆర్థోపెడిక్ వైద్యసేవలు



**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త :** పట్టణంలోని మ్యాక్సి కేర్ సాయి తిరుమల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో అత్యుత్తమ ఆర్థోపెడిక్ వైద్యసేవలు అందిస్తున్నట్లు ఎముకలు, కీళ్ళ వ్యాధుల వైద్య నిపుణులు యనమదల శ్రీహర్ష బుధవారం తెలిపారు. అత్యాధునిక వైద్య సదుపాయాలతో విష్ణాతులైన వైద్య సిబ్బంది హాస్పటల్‌లో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎముకలు, కీళ్ళ వ్యాధులకు సంబంధించి, క్రీడలలో కలిగే గాయాలకు వెన్నెముక శస్త్ర చికిత్సలు చేయబడతాయన్నారు. ఖచ్చితమైన రోగ నిర్ధారణ, సమర్ధవంతమైన వైద్య చికిత్స అందించడం జరుగుతుందన్నారు. పల్నాడు జిల్లా ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని ప్రజలకు కార్పోరేట్ వైద్యసేవలను అతి తక్కువ ఖర్చుతో అందించడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ ఆరోగ్య వైద్యసేవలు, ఇన్సూరెన్స్ సంస్థల నుండి నగదు రహిత సేవలు అందుబాటులో ఉన్నట్లు డాక్టర్ యనమదల శ్రీహర్ష తెలియజేశారు. అదే విధంగా జాయింట్ రీప్లేస్‌మెంట్‌లు జరుగుతున్నాయని, నిపుణులైన సిబ్బందితో శస్త్ర చికిత్సలు జరిగిన రోగులు వేగంగా కోలుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా డాక్టర్ యనమదల శ్రీహర్ష వివరించారు.

# ప్రతి ఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వ మోసాలు తెలియజేయండి : జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి

**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను తెలియజేయాలని వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్



గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఉమ్మడి గుంటూరు జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రతి ఇంటికి వెళ్ళి మహిళలకు, నిరుద్యోగ యువతకు, ఆడబిడ్డలకు, చదువుకునే చిన్నారులకు ప్రతి ఏడాది ఇన్ని వేల రూపాయలు వస్తాయని కూటమి నాయకులు చెప్పారని గుర్తు చేశారు. ఇందుకు సంబంధించి ఒక్కొక్కరికి ఎంత వస్తాయో లెక్క వేసి మరీ రూ.5 లక్షలకు పైగా బాండ్లు రాసి సంతకాలు చేసి మరీ కుటుంబాలకు ఓట్ల కోసం పంచిపెట్టారన్నారు. అయితే మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా ఏ ఒక్క హామీ అమలు చేసిన పాపానపోలేదన్నారు. తల్లికి వందనం మాత్రమే అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. 12 వేల కోట్లకు పైగా ఇవ్వాల్సి ఉండగా దానిలో రూ.8 వేల కోట్లు తూతూమంత్రంగా ఇచ్చినట్లు ప్రకటించారని, అవి కూడా ఎక్కువ మంది కుటుంబాలకు రాక సచివాలయాల చుట్టూ, ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్నారన్నారు. అదే విధంగా రైతులు, నిరుద్యోగులు, ఆడబిడ్డలకు ఇస్తానన్న ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. అన్ని రంగాలలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నియోజకవర్గాలు, మండలాలు, పట్టణ స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని జరిగిన అన్యాయాన్ని ప్రతి గడపకు వెళ్ళి వివరించాలని కోరారు. అదే విధంగా జులై 8న మాజీ సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించాలని జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.

# నాట్స్ సభలకు కాళహస్తికి ఆహ్వానం

**పెదనందిపాడు జులై2(ప్రభాతవార్త) :** అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం ట్యాంపా నగరంలో ఈనెల 4.5. తేదీ లలో జరిగే ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) సభలలో పాల్గొనాలని పెదనందిపాడు విద్యాసంస్థల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు, ఏపి విశ్రాంత పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ కు నాట్స్ అధ్యక్షుడు ప్రశాంత్, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీనివాస్ నుంచి ఆహ్వానం అందింది. కాళహస్తి 15 ఏళ్ల నుంచి పెదనందిపాడు విద్యాసంస్థల అభివృద్ధికి, ఏపి విశ్రాంత పోలీసు అధికారుల సమస్యల పరిష్కారానికి . కాళహస్తి ఎనలేని సేవలందించారు. పెదనందిపాడు పరిసర ప్రాంతాల్లో ప్రతిభగల పేద విద్యార్థులకు అన్ని రంగాల్లో అండగా నిలిచారు. పుష్కర కాలం నుంచి సత్య ఇన్వెస్టిగేషన్ సెక్యూరిటీ సర్వీసెస్ సంస్థలు ప్రారంభించి 1500 మంది కి ఉపాధి కల్పించారు. సెక్యూరిటీ సిబ్బంది పిల్లలలో ప్రతిభ కలిగిన వారికి ఉపకార వేతనాలను అందజేస్తూ వారి విద్యాభివృద్ధికి బాసటగా నిలుస్తున్నారు. గత ఏడాది సెక్యూరిటీ గార్డు కుమారుడు ట్రిబుల్ ఐటీ లో సీటు సంపాదిం చారు. సామాజిక సేవా కార్యక్ర మాల్లో భాగంగా అమరావతి మహిళ లు దేవస్థానం నుంచి న్యాయస్థానం వరకు నిర్వహించిన పాదయాత్రకు అన్ని విధాల తోడ్పాటును అందించారు. వీటినీ గుర్తించిన నాట్స్ సంస్థ తమ సంఘం నిర్వహించే ఎనిమిదో వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానం పంపారు. అమెరికా నుంచి నాట్స్ ఆహ్వానం అందుకున్న కాళహస్తి సత్యనారాయణకు పలువురు స్నేహితులు, విశ్రాంత పోలీసు అధికారులు, మిత్రులు. సన్ని హితులు . పెదనందిపాడు కళాశాల పాలకవ్నర్గ రావు ఆదిశేషయ్య .నర్రా బాలకృష్ణ. నర్రా వీరయ్య.ప్రిన్సిపల్ డాక్టర్ జి వీరరాఘవయ్య. వైస్ ప్రిన్సిపాల్ కే ప్రతాప్ కుమార్. ఎన్ సి సి అధికారి డాక్టర్ పాతూరి శ్రీనివాస్ తదితరులు అభినందనలు తెలిపారు.



# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

**-అర్బన్ సిఐ లావూరి వీరానాయక్**



**పొన్నూరు, జులై 2,ప్రభాతవార్త:** బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని అర్బన్ సిఐ లావూరి వీరానాయక్ హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, ప్రజలకు అసౌకర్యం కల్గించడం వంటివి ఎవరు చేసినా తప్పేనన్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న పలువురికి అర్బన్ పోలీసులు అదుపులోకి తీసుకొని వారిపై కేసులు నమోదు చేశారు. మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్‌రైడ్, లైసెన్సు లు లేకుండా వాహనాలను నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటివి నేరమన్నారు. మైనర్లకు వాహనాలను ఇస్తే తల్లిదండ్రులను పిలిపించి తొలుత కౌన్సిలింగ్ ఇస్తామని, ఆతర్వాత మళ్ళీ అలాంటివే పునరావృతం అయితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# సోనీ బ్రావియా థియేటర్ సిస్టం మరియు బార్‌లతో సినిమాటిక్ అనుభవం

**విజయవాడ, జులై 2, ప్రభాతవార్త :**

భారతీయ గృహాల్లో సినిమాటిక్ అనుభవాన్ని ఆస్వాదించడానికి వైర్లెస్ సబ్‌వూఫర్ 3.1.2 చానెల్ సౌండ్‌బార్ బ్రావియా థియేటర్ బార్ 6 , వైర్లెస్ రియర్ స్పీకర్లతో 5.1 ఛానెల్ కలిగిన బ్రావియా థియేటర్ సిస్టం 6 లను కొత్తగా అందిస్తున్నట్లు సోని ఇండియా ఎండి సునీల్ నయ్యర్ ఒక ప్రకటనలో తెలిపారు. 1000 వాట్ల డాల్బీ అట్మాస్ కలిగిన శక్తివంతమైన సరౌండ్ సౌండ్, సౌకర్యవంతమైన బ్రావియా టివి ఇంటిగ్రేషన్, ప్రతి సినిమా, గేమ్, కచేరి అనుభ వాన్ని మెరుగుపరచడానికి ఇంటలి జెంట్ సౌండ్ టెక్నాలజీలతో మరింత గొప్ప ఆడియో విజువల్ అనుభవాన్ని అందిస్తుందన్నారు.

# వైద్యవృత్తితో ఆత్మసంతృప్తి

**-భాష్యం డాక్టర్స్ డే వేడుకల్లో వక్తలు**

**గుంటూరు విద్య,జులై 2,ప్రభాతవార్త :** వైద్య వృత్తి ద్వారా లభించే సంతృప్తి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని సైకియాట్రీ ప్రొఫెసర్ అండ్ హెచ్‌ఓడి,జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఉమాజ్యోతి అన్నారు.డాక్టర్ బిదన్ చంద్రరాయ్ సంస్మరణార్ధం భాష్యం మెయిన్ క్యాంపస్ లో



భాష్యం మెడెక్స్,భాష్యం మెడిఎయిమ్స్ క్యాంపస్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ డాక్టర్స్ డే వేడుకలకు ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఉమాజ్యోతి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో డ్రగ్స్,మద్యపానం,ధూమపానం వంటి వాటికి ప్రాముఖ్యత ఇస్తున్నారని దీనివల్ల యువత తప్పుదోవ పట్టే అవకాశముందన్నారు.మరో అతిధి ఈఎన్‌టి ప్రొఫెసర్,జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ యు.శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బిదన్ చంద్రరాయ్ ఉత్తమ వైద్యులే కాదు విలువలతో కూడిన రాజకీయవేత్త అని కొనియాడారు. మచిలీ పట్నం జిజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరాలజీ డాక్టర్ గాజుల రామకృష్ణ మాట్లాడుతూ వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని జీవిత ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురవుతాయని వాటిన అధిగమించి ముందుకు వెళ్ళినవారే విజయవంతుల వుతారన్నారు.భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ మాటాడుతూ వైద్యవృత్తిలో రాణిస్తూ ఎంతో అనుభవాన్ని గడించిన వైదు ్యలు వారి అనుభవాన్ని మీకోసం అందిస్తున్నారని,వారి జీవితాలను స్పూర్తిగా తీసుకోవాలని జీవితంలో ఉన్నత విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. తొలుత అతిధుల చేతుల మీదుగా జ్యోతిప్రజ్వలన జరిగింది.సభకు భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల ముఖ్య సలహాదారు మైఖేల్ రాజ్,భాష్యం మెడెక్స్ పూర్వ విద్యార్థులు డాక్టర్ సిహెచ్ భార్గవి,డాక్టర్ కె.మానస,డాక్టర్ శివకైలాష్,డాక్టర్ గోపినాథ్, మంగళగిరి ఎయిమ్స్ వైద్య విద్యార్థి జి.శ్రీరావ్ ,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు అవగాహన కల్పించిన ఎస్సై తరంగిణి

**గుంటూరు క్రైమ్,జులై 2,ప్రభాతవార్త :** స్థానిక ఏటి అగ్రహారం లోని ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థినులకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్,టెక్నాలజీ బాధ్యతాయుతమైన వినియోగం,సైబర్ క్రైమ్ పై అవగాహన




కల్పించారు.అలాగే వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశాలపై విద్యార్థినులకు గుంటూరు మహిళా పోలీస్టేషన్ ఎస్సై కె.తరంగిణి సూచనలు అందించారు.అత్యవసర సమయంలో 112నెంబర్‌కు డయల్ చేయాలన్న సందేశాన్ని ఆమె వివరించారు.

# దివిస్ లాబోరేటరీస్ ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**గుంటూరు విద్య,జులై 2,ప్రభాతవార్త :** దేశంలోని ప్రముఖ ఔషధ సంస్థ దివిస్ లాబోరేటరీస్ లిమిటెడ్ తమ కళాశాల్లో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 9మంది విద్యార్థులకు 2.5లక్షల ప్యాకేజీతో కూడిన ఉద్యోగాలు లభించడం ఆనంద దాయకమని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ పేర్కొన్నారు.ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను బుధవారం కళాశాల సిబ్బంది అభినందించారు.ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,వివిధ శాఖల విభాగాధిపతులు ,ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు సిహెచ్ శ్రీనివాసరావు,డాక్టర్ కె.సురేష్‌బాబు తదితరులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.



# డాక్టర్లందరూ సుప్రసిద్ధ వైద్యులు బిసి రాయ్‌ని ఆదర్శంగా తీసుకోవాలి

**గుంటూరు కల్చరల్,జులై 2,ప్రభాతవార్త :** వైద్య వృత్తిలో ప్రజలకు విశేషసేవ లందించి దేశంలోని వైద్యులందరికీ డాక్టర్ బి.సి.రాయ్ ఆదర్శంగా నిలిచారని వైద్యవృత్తి పట్ల ఆయన నిబద్ధతను,సేవానిరతిని నేటి వైద్యులందరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అవగాహన సంస్థ ఆరోగ్యసభ బృంద సభ్యులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు,వివిధ రంగాల ప్రముఖులు విజ్ఞప్తి చేశారు.అవగాహన సంస్థ కార్యాలయంలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రోగి,వైద్యుని బంధం వాణిజ్య అంశమా అన్న అంశంపై చర్చ జరిగింది.ఈ చర్చలో సీనియర్ వైద్యులు డాక్టర్ కె.సురేష్‌కుమార్ మాట్లాడుతూ వైద్యవృత్తికి ఆదర్శంగా నిలిచిన బి.సి.రాయ్ కి నివాళిగా భారత ప్రభుత్వం జులై 1న జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించిందన్నారు.సీనియర్ వైద్యులు డాక్టర్ ఎ.రవీంద్ర కుమార్ మాట్లాడుతూ వైద్యం వ్యాపార మయమై పోయిందన్న మాట వాస్తవమని రోగికి వైద్యులనికి మధ్య అంతరం పెరుగుతుందని వైద్యంలో ఆధునికీకరణ ఫలితాలు నూతన ఆవిష్కరణలు సామాన్యులకు అందటం లేదన్నారు.కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి,వి.వి.రామ్,చంద్రశేఖర్ తదితరులు ప్రసంగించారు.




# లక్షలాదిమందిలో స్పూర్తిని నింపిన బి.వి.పట్టాభిరామ్

**గుంటూరు కల్చరల్,జులై 2,ప్రభాతవార్త :** సుమారు మూడు దశాబ్దాల పాటు ఇంద్రజాలికుగా,హిపా ్నటిస్టుగా,కౌన్సిలింగ్ సైకాలజిస్టుగా రచయితగా తాను పనిచేసిన ప్రతి రంగంలోను అగ్రస్థానంలో నిలిచిన పట్టాభిరామ్ లక్షలాది మందిలో స్పూర్తి నింపి నిష్క్రమించారని అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.మెజిషియన్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించి రచయితగా వ్యక్తిత్వ వికాస నిపుణునిగా తెలుగువారందరికీ సుపరిచితులైన పట్టాభిరామ్ తన ప్రదర్శనలతో ప్రపంచం నలుమూలలా అభిమానులను సంపాదించుకున్నారని అవగాహన సంస్థ జేజేలు పలుకుతుంది.మనపట్ల,సమాజం పట్ల సానుకూల దృక్పధంతో ఉండడమే ఆయనకు మనమిచ్చే నివాళి అని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.

# స్ట్రీట్ వెండర్‌లు గుర్తింపు కార్డులు పొందాలి

**-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు**

**పొన్నూరు, జులై 2,ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని వీధి వ్యాపారులు ప్రతి ఒక్కరూ గుర్తింపు కార్డులు పొందాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. మునిసిపల్ కార్యాలయంలో రూ.100చెల్లించి గుర్తింపు కార్డు పొందాలన్నారు. గుర్తింపుకార్డు లేని వీధి వ్యాపారులు ఎలాంటి వ్యాపారం చేయడానికి వీలు ఉండదన్నారు. పోలీసులు వారు అభ్యంతరం వ్యక్తపరుస్తారన్నారు. ప్రతి వీధి వ్యాపారులు గుర్తింపుకార్డు తీసుకొని వ్యాపారం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# 10న గురుపౌర్ణమి వేడుకలు

**పొన్నూరు, జులై 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడ అడ్డరోడ్డు వద్ద కొలువై వున్న శ్రీ షిరిడి సాయి, భగవాన్ శ్రీ వెంకయ్యస్వామి వారి మందిరంలో ఈ నెల 10వ తేదీన గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిటి అధ్యక్ష,కార్యదర్శులు కొల్లిపర సాంబశివరావు, పబ్బిశెట్టి త్రినాధగుప్త తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటలకు పంచామృతాలతో అభిషేకాలు, వివిధ రకాల పుష్పాలతో స్వామివార్లకు అర్చన నిర్వహిస్తామన్నారు. 10గంటలకు హారతి, నైవేద్యం సమర్పించే కార్యక్రమం జరుగుతుందన్నారు. రూ.501లు చెల్లించిన వారి పేరున గోత్రనామాలతో అర్చన చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్ నెం: 9441065628, 9441033256 సంప్రదించాలని వారు కోరారు.

## మైనింగ్, రెవెన్యూ సమిష్టిగా

# మైనింగ్ క్వారీల సర్వే

**యడ్లపాడు, జులై 2, ప్రభాతవార్త :** మండల పరిధిలో వంకాయలపాడు పంచాయితీ పరిధిలోని ఉప్పరపాలెం గ్రామ సమీపంలో ఉన్న మెటల్ మైనింగ్



క్వారీలను మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు సమిష్టిగా క్వారీ సర్వేలు నిర్వహించారు. ఇటీవల గ్రామానికి చెందిన వారు క్వారీల వల్ల ఇబ్బందులు పడుతున్నామని, అధిక లోతు కారణంగా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపిన ఫిర్యాదు అధారంగా విచారణ అధికారి నర్సరావుపేట అర్‌డివో మధులత అదేశాలను శారంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించుతున్నామని తెలిపారు. ఈ పరిధిలో మొత్తం 23క్వారీలు ఉండగా అందులో 4క్వారీలకు పూర్తిస్దాయి అనుమతులు ఉన్నాయని, మరో 7 క్వారీలు అనుమతులు తుది దశకు చేరాయని, మరో 12 క్వారీలు వివిధ దశలలో అనుమతులకు ఉన్నాయని, అనుమతులు పూర్తిగా ఉన్న 4క్వారీలకు సంబంధించి చుట్టుకొలతలు, క్వారీ లోతు సర్వే నిర్వహించారు. ఎవరికి వారు తమ నివేదికలను విచారణ అధికారికి ఇవ్వనునట్లు తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ అర్ఐ సుబ్బారావు, మండల సర్వేయర్ సురేంద్రనాథ్, విఅర్‌వో కోటి, మైనింగ్ టిపి కళ్యాణి, సర్వేయర్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

**కొసమెరుపు : ఉప్పరపాలెం పరిధిలో ఉన్న 23 క్వారీలలో 4గురు** మాత్రమే పూర్తి అనుమతులు ఉన్నాయని చెప్పుతున్న మైనింగ్ అధికారులు మిగిలిన క్వారీలలో ఎందుకు పనులు నిర్వహించుతున్నారని అడిగితే మాత్రం వారి వద్ద సరిఅయిన సమాదానం లేదు. ఉన్న అధికారుల సంఖ్య తక్కువగా ఉందని, జిల్లా వ్యాప్తంగా ఉన్న క్వారీలను పర్యవేక్షణ చేయవల్సి ఉంటుందని, ఇవి ఒక్కటేకాదని అంటున్నారు. గ్రామస్దులు మాత్రం వారు వచ్చిన సమయంలో ఉన్న వాహనాలను సైతం వారు అపకుండా వారి ఇష్టాను సారంగా తెలపటం ఏమిటని, వారు నిర్వాహకులు కుమ్మక్కు అయి ప్రభుత్వానికి రావల్సిన అదాయాన్ని గండికొతున్నారని, ఇది దారుణ మైన విషయమని మండి పడ్డారు.

# గుర్తింపు కలిగిన విత్తన దుకాణాలలోనే విత్తన కొనుగోలు చేయండి

**యడ్లపాడు, జులై 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉన్నవ, వంకాయలపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో మండల వ్యవసాయాధికారి హరిప్రసాద్ వివరిస్తూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన దృష్ట్యా రైతులు విత్తన కొనుగోలు విషయంలో జాగ్రత్తలు పాటించాలని, ప్రభుత్వ గుర్తింపు కలిగిన దుకాణాలలోనే విత్తన కొనగులు నిర్వహించి, తగిన గుర్తింపు పత్రాన్ని తీసుకోవాలని



సూచించారు. కార్యక్రమంలో ఎఐవో జీవన్ నాయక్, ప్రసన్న కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులైన విజయలక్ష్మీ, శాంతి, రైతులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి,జాలలపాలెంలో పొలం పిలుస్తోంది

**వినుకొండ,జులై4,ప్రభాతవార్త:** వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపాలెం బ్రాహ్మణపల్లి, జాలలపాలెం గ్రామాల్లో పొలం



పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి రసూల్ మాట్లాడుతూ రై తులు ఉద్యాన పంటలు సాగు చేయడం ద్వారా అధిక ఆదాయం ఆర్జించవచ్చు అని చెప్పారు. 5 ఎకరాలలోపు భూమి ఉండి ఉద్యాన పంటలు సాగు చేయాలనుకునే రైతులు మండలంలోని ఉపాధి సిబ్బందిని కలిసి పేరు నమోదు చేసుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి ఆరీఫ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకం ఖరీఫ్‌లో వరి,కంది,ఎర్ర మిరప పంటలకు వర్తిస్తాయని రైతులకు సది ్వనియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రవ్వారం గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

**నూజెండ్ల,జులై2,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండలంలోని పుచ్చనూతల



పంచాయితీ రవ్వారం గ్రామంలో మండల తెదేపా నాయకులు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి బచ్చు ఆంజనేయరెడ్డి, యూనిట్ ఇంచార్జి మరిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెదనందిపాడులో విజిలెన్స్ అధికారులు తనిఖీలు

**పెదనందిపాడుజులై 2, (ప్రభాతవార్త):** పెదనందిపాడు లోని పెట్రోల్ బంకులు, రేషన్ దుకాణాలను విజిలెన్స్ ఇన్స్పెక్టర్



కొమ్మలపాటి చంద్రశేఖర్ బృందం. బుధవారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పెట్రోల్ బంకుల్లో నాణ్యత ప్రమాణాలు, సౌకర్యాలు కచ్చితంగా ఉండాలని సూచించారు. రేషన్ దుకాణాల్లో సమయపాలన పాటించాలని, సక్రమంగా సరుకులు వినియోగదారులకు అందించాలని నిర్వాహకులకు చెప్పారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ తహశీల్దార్ లక్ష్మి, సీఎస్ డిటి శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఇది మంచి ప్రభుత్వం ప్రజల నుంచి కితాబు

**-తమ వద్దకు వచ్చిన ఎమ్మెల్యే నసీర్‌కు ఘన స్వాగతం -ఏడాదిలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాం -సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు తూర్పు, జులై 2 (ప్రభాతవార్త) :** కూటమి సుపరిపాలన ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజల ముంగిటకు వచ్చిన ప్రజాప్రతినిధులకు బ్రహ్మరథం పడుతున్నారు. ఏడాది కాలంలో తమ ఇంటకే సంక్షేమాన్ని తీసుకొచ్చిన సీఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్‌ను



గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలు మనసారా ఆశీర్వదిస్తున్నారు. తల్లికి వందనంతో తమ బిడ్డల బాటలు పరిచారని సంబరపడుతున్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వాసవి నగర్లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్ళి తమ పరిపాలన ఏడాది ప్రోగ్రెస్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఏడాది ప్రోగ్రెస్ సూపర్ సక్సెస్‌గా ఉందని ప్రజలు కితాబిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ చెప్పిన మాట చెప్పిన విధంగా సంక్షేమ అభివృద్ధి, పథకాలను అమలు చేసిన ఘనత సీఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందని తెలిపారు. పించన్లు నాలుగు వేల రూపాయలు పెంచి ప్రతి నెలా ఇంటికే తీసుకొచ్చి అందిస్తున్న ప్రభుత్వాన్ని అవ్వ తాతలు హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. అనారోగ్యంతో ఏ ఒక్కరూ బాధపడకూడదని కృతనిశ్చయంతో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు షుమారు 200మందికి రూ.2.50కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిదుల ద్వారా భరోసా కల్పించామన్నారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి వందల కోట్లతో పనులు చేపట్టామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఇంటర్ విద్యను అభ్యసించే ఓ విద్యార్థి ఎమ్మెల్యే నసీర్ వద్దకు వచ్చి తన చదవుకు సహకరించాలని కోరగా ఆమెకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.



**నిత్యం ప్రజల్లో ఉండండి :-** తొలుత గుంటూరు శాసన సభ్యుల వారి కార్యాలయంలో పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. ప్రజల సమస్యలు వారి కంటే ముందు నాయకులు తన వద్దకు తీసుకురావాలని సూచించారు. ప్రజలకు ఏ కష్టం వచిచనా స్థానిక నాయకులే గుర్తు రావాలన్నారు. కార్యక్రమంలో దాసరి రాజమస్టర్, ఎల్లవుల అశోక్, పోతురాజు, సమత, ముప్పారావు భారతి, వేముల జోయతి, చీప్తి, మీరావలి, పఠాన్, రిహానా, సయ్యద్ అన్వర్, కోట పిచ్చిరెడ్డి, మువ్వ శైలజ, బండ్లమూడి వెంకట్, పఠాన్ జాబి, బెల్ల వెంకటేశ్వర్లు, జాగర్లమూడి శ్రీనివాస్, వేల్చురి కిరణ్, గుడిపల్లి వాణి, మల్లెంపూడి శ్రీనివాస్, మహంకాళి నరసింహారావు, గొల్ల ప్రభాకర్, బత్తిని శంకర్, మొహమ్మద్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు క్రైమ్,జూలై 2,ప్రభాతవార్త :** గుంటూరు మున్సిపల్ అధికారుల తీరుపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి సాధారణ కౌన్సిల్ సమావేశంలో మండిపడ్డారు.అధికారులు తాము అడిగిన ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలకు తాను సంతృప్తి చెందడం లేదని,ప్రతి ప్రశ్నకు సమాధానం కూడా దాటవేత ధోరణి సరికాదన్నారు.గతంలో తాను హోర్డింగ్,ఎల్ఈడి డిస్ప్లేల ఏర్పాటు విషయంతో తాను అడిగిన ప్రశ్నకు సంబంధం లేకుండా సమాధానం ఇస్తున్నారని,నగరంలో యాడ్ ఏజెన్సీలు కోట్లాది రూపాయలు కార్పొరేషన్‌కు చెల్లించాలని అధికారులే చెబుతున్నారు.అసలు వారు కార్పొరేషన్ సూచించిన ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా? అనేది అధికారులు పరిశీలించాలి.

అదేవిధంగా ఖాళీ స్థలాల విషయంలో అనేక సార్లు కార్పొరేషన్,కమీషనర్ దృష్టికి తాను తీసుకొచ్చినా అధికారుల చర్యలు శూన్యమన్నారు.గతంలో తాను శానిటరీ డ్రైవ్ నిర్వహించినప్పుడు మేయర్,కమిషనర్, పర్యటించినప్పుడు ఖాళీ స్థలాలు చిట్టడవులను తలపించాయని,కమిషనర్ ఆ సమయంలో వెంటనే బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులనూ ఆదేశించినా కూడా సిబ్బంది పట్టించుకోలేదని,దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.నల్లచెరువు,సాయి ఆదిత్య స్కూల్ ప్రాంతాలతో పాటు పలు చోట్ల రహదారుల పనులు అర్ధాంతరంగా నిలిచిపోడం వలన ప్రజలు ఆ దారిలో నడవలేక ఇబ్బందులు ఎదుర్కొ ఒటున్నారని వెంటనే పనులు పూర్తయ్యేలాగా చూడాలని ఎమ్మెల్యే మాధవి కోరారు.

**నగరంలో పారిశుద్యం పడకేసిందని ప్రజలు** తీవ్ర అసౌకర్యానికి గురవుతూ రోగాల పాలవుతున్నా నగర పాలక సిబ్బంది నిర్లక్ష్యం వీడడం లేదని,ప్రధాన రహదారుల్లో వీధి దీపాలు కూడా లేవని,శివారు ప్రాంతాల్లో ప్రజలు సూరాృస్తమయం తర్వాత బయటకొచ్చే పరిస్థితి లేదని,పలు చోట్ల అంధకారం నెలకొనడంతో ద్విచక్ర వాహనదారులతోపాటు పాదాచారులు ప్రమాదాలకు గురవుతున్నారని కాబట్టి వేంటనే వీధి దీపాల ఏర్పాటుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఫార్మాకో విజిలెన్స్ పై వర్క్‌షాప్

**గుంటూరు విద్య,జూలై 2,ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో ఫార్మాకోవిజిలెన్స్ పై వర్క్‌షాప్ ను ఫార్మసీ ప్రాక్టీసు మరియు ఫార్మాకాలజీ విభాగం 2025 జూన్ 30,జులై 1,2 తేదీల్లో నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.సమావేశానికి ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ మెడికల్ కాలేజీ,ఒంగోలు ప్రొఫెసర్ హెడ్ డాక్టర్ కె.చంద్రకళ ఫార్మాకోవిజిలెన్స్,కాస్మటో విజలన్స్ మరియు న్యూట్రి విజిలెన్స్ గురించి మాట్లాడుతూ ఔషదాలు,కాస్మోటిక్స్,న్యూట్రాసూటికల్స్ మూలంగా వచ్చే దుష్ప్రచారాలను గుర్తించి ఆడ్వర్స్ డ్రగ్ రియాక్షన్స్ ఫోరం లో వివరాలను ఎలా పొందుపరచాలని అని తెలియజేశారు.తర్వాత సెషన్స్‌లో డాక్టర్ కె.కృష్ణకాంత్,డాక్టర్ టి.వేంకట నరేష్,డాక్టర్ ముత్తు కుమార్,డాక్టర్ టి,గోకుల్,డాక్టర్ ఎస్.సుప్రియ,డాక్టర్ సురభీ,డాక్టర్ శివరామకృష్ణ,డాక్టర్ అమిత్ రంజన్ లు మాట్లాడుతూ ఐసిఎస్ఆర్ ఫోరం,గైడ్ లైన్స్,మెటీరియా విజిలెన్స్,హీమో విజిలెన్స్




గురించి మరియు ఆన్‌లైన్ ద్వారా విజిఫ్లో లో ఏడిఆర్ రిపోర్టింగ్ గురించి అందుబాటులోఉన్న ఫార్మాకోవిజిలెన్స్ సెంటర్‌కు ఎలా పంపించాలనే విషయాలను వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు తెలియజేశారు.అనంతరం ముఖ్య అతిధిని కళాశాల యాజమాన్యం దుశ్శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చైర్మన్ జూపూడి రంగరాజు,సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనంరావు,ఫార్మా డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష,ఫార్మసీ ప్రాక్టీసు హెచ్ఓడి డాక్టర్ ఎన్.హేమ కుమారి,ఫార్మాకాలజీ హెచ్ ఓడి డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాసరావు,తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల ఆంక్షాల నుంచి అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది

**గుంటూరు క్రైమ్,జూన్ 2,ప్రభాతవార్త :** రాష్ట్ర ఖజానా దివాళా తీసివున్న పరిస్థితుల్లో అధికారం చేపట్టిన చంద్రబాబు తన అనుభవం,ప్రతిష్ట, కఠోర కష్టంతో తొలి ఏడాదిలోనే 700లకు పైగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ అన్నారు.అర్బన్ టిడిపి కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఆంక్షల నుంచి అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.తొలి ఏడాదిలోనే మా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 70శాతం అమలుచేసి చూపించామన్నారు.మా కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని,చెడుగా చూపించడమే పనిగా వైసీపీ పెట్టుకుందని మండిపడ్డారు.మేము అమలుచేస్తున్న పథకాలు,కార్యక్రమాలపై ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసినా ప్రజలు మిమ్మలిని నమ్మే పరిస్థితుల్లో లేరని ఎద్దేవ చేశారు.ఎన్డీఏ పథకాలతో పేద ప్రజలు జీవితాలు మారుతున్నాయని గ్రహించి వాటిపై దుష్ప్రచారం చేయడమే అజెండాగా వైసీపీ పనిచేస్తుం దన్నారు. గంజాయి,బెట్టింగ్,రౌడీషీటర్లకు అండ కాస్తూ రాజకీయ ముసుగులో నేరాలను ప్రేరేపిస్తుందన్నారు.అధికారం చేపట్టిన 100రోజుల్లోనే పెన్షన్ పై మాట మార్చడం,పోలవరం రివర్స్ టెండరింగ్,పరిశ్రమలను తరిమేయడం, అమరావతిని నిలిపివేయడం,విద్యుత్ ఒప్పందాలు రద్దు,అన్న క్యాంటిన్లు మూసివేత,ప్రజావేదిక కూల్చివేత వంటి కుట్రపూరిత నిర్ణయాలతో ఏపి భవిష్యత్ ను ప్రశ్నార్ధకం చేశావు.ఉచిత ఇసుకను దూరం చేసి భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశారన్నారు.ఇలా 100రోజుల్లోనే అభివృద్ధి అనే మాట పక్కనబెట్టి కక్ష్యా రాజకీయాలను నడిపించింది నువ్వు కదా జగన్‌రెడ్డి అని ప్రశ్నించారు.ప్రతి రంగంలో విధ్వంసం చేసి,ఆంధ్రప్రదేశ్ ను తిరోగమనంలోకి నెట్టావు.పాలన అనేది ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం ఉండాలి కానీ విద్వంసం,ప్రతీకారానికి మారుపేరుగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయాడన్నారు.

## ఫోటోగ్రాఫిక్ అండ్ ట్రేడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**గుంటూరు విద్య,జూలై 2,ప్రభాతవార్త :** ఫోటోగ్రాఫీ అండ్ ట్రేడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం బుధవారం అమరావతిరోడ్డులోని బండ్లమూడి గార్డెన్స్ సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అసోసి యేషన్




అధ్యక్షులుగా నిమ్మగడ్డ సతీష్‌కుమార్ ,ప్రధాన కార్యదర్శిగా మాటూరి రవికుమార్,కోశాధికారిగా టంకశాల హరిబాబు, ఉపాధ్యక్షులుగా షేక్ ముజీబ్, సహాయ కార్యదర్శిగా సయ్యద్ అహ్మద్ షరీఫ్‌లను సభ్యులు ఎన్ను కున్నారు.ఈ సందర్భంగా కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసింది.నూతన కార్యవర్గ సభ్యులకు మాజీ అధ్యక్షులు మాజీ పాలకవర్గం గౌరవాధ్యక్షులు చిరు సత్కారాలను గావించారు.కార్యక్రమానికి తొలి ఫోటోగ్రాఫిక్ పితామహులు లూయిస్ జాక్వేస్ మండే దాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ఔషధ రంగంలో నూతన వ్యవస్థాపకతలపై సదస్సు

**గుంటూరు విద్య,జూలై 2,ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో మనదేశం లోని బహుళ జాతి ఔషధ సంస్థలు మరియు స్వదేశీ ఔషధ రంగంలో నూతన వ్యవస్థాపకత అంశంపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.సదస్సుకు ప్రిన్సిపాల్ అధ్యక్షత వహించి ముఖ్య అతిధులుగా విచ్చేసిన ఇండియన్ బ్యాంక్ జోనల్‌మేనేజర్ గౌరీశంకర్,సీనియర్ మేనేజర్ ఎ.వి.కళాధర్ లను ఆహ్వానించారు.ముఖ్యఅతిధి గౌరీశంకర మాట్లాడుతూ ఫార మ్సీ వ్యవస్థాపకత అనేది ఫార్మాసిస్టులకు వారి క్లినికల్ నైపుణ్యాన్ని వారి



వ్యవస్థాపక స్ఫూర్తితో మిళితం చేయడానికి, రోగులు,సమాజాల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చటానికి వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుందని విద్యార్థులకు తెలియజేశారు.మరో ముఖ్యఅతిధి ఎ.వి.కళాధర్ మాట్లాడుతూ ఫార్మసీ నిపుణులకు ఔషధ తయారీ,భద్రపరచడం,పంపిణీ రంగాల్లో గల ఉపాది అవకాశాలను,ఔషధ రంగంలో నూతన పెట్టుబడులకు సంభందించి ప్రభుత్వ రంగ బ్యాంకులు అందించే లోన్,ప్రోత్సాహకాల గురించి విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూదనరావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సీతారామయ్య,డాక్టర్ ఎ.ప్రత్యూష, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెల్ కోఆర్డినేటర్,అసిస్టెంట్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాదరావు తదితర అధ్యాపకులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## 150 మీటర్ల మ్యాజిక్ పైలెట్ ప్రాజెక్టు ద్వారా డ్రైన్ నిర్మాణ ఏర్పాట్లు

**కర్లపాలెం,జులై02,ప్రభాతవార్త:** మ్యాజిక్ డ్రైన్ సోకేజ్ ఛానల్ నిర్మాణం వల్ల తక్కువ ఖర్చు తో వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుందని బాపట్ల డ్వామా పిడి ఏ వి విజయలక్ష్మీ అన్నారు. కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం గ్రామం ఎస్టీ కాలనిలో పైలట్ ప్రాజెక్టు కింద మ్యాజిక్ డ్రైన్ సోకేజ్ ఛానల్‌ను నిర్మించేందుకు ఆమె రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో



వర్షపు నీరు బయటకు పోయేందుకు 150 మీటర్ల మేర మ్యాజిక్ పైలెట్ ప్రాజెక్టు కింద డ్రైన్ నిర్మాణంకు పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ పి.సతీష్, ఏ పి ఓ శ్యాం, స్థానిక నాయకులు మాడా శ్రీనివాసరావు, మునిపల్లి చిన్న, గరిగంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## తాహాశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపిడివో శ్రీనివాసరావు

**కర్లపాలెం,జులై02,ప్రభాతవార్త:** కర్లపాలెం నూతన తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన షాకీర్ పాషాను బుధవారం కర్లపాలెం తాహాశీల్దార్ కార్యాలయంలో కర్లపాలెం ఎంపిడివో అద్దురి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ పి ఆర్ డి ఐ శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డును తలపిస్తున్న జిల్లా పరిషత్ స్థలం

**- అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన కళాశాల ప్రాంగణం - కోట్లు విలువ చేసే స్థలం పట్ల అధికారుల నిర్లక్ష్యం**

**కారంపూడి, జులై 2 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని మాచర్ల రహదారి వెంట చర్చి పక్కన కోట్ల రూపాయల విలువ చేస్తే జిల్లా



పరిషత్ స్థలం ఉందది. ఈ స్థలం ప్రస్తుతం డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఈ ప్రాంతంలో స్థానికులు చెత్తాచెదారం వేయడంతో కళాశాల స్థలం అపరిశుభ్రంగా మారింది. కళాశాల ఎదురుగా ఉన్న స్థలం ఇప్పటికే ఆక్రమణకు గురైంది. గతంలో ఈ స్థలంలో సాయికృష్ణ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ స్థలాన్ని లీజుకు తీసుకుని కళాశాల నడిపినట్లు సమాచారం. ఈ స్థలానికి ప్రహరీ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. కారంపూడిలో భూముల ధరలకు రెక్కలు రావడంతో ఖాళీగా ఉన్న జడ్పీ స్థలంపై కబ్జాదారుల కన్ను పడే అవకాశం ఉంది. గతేడాది కారంపూడి చెందిన అక్షర స్కూల్ యాజమాన్యం ఈ స్థలాన్ని లీజుకు తీసుకుని స్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడి గదులను రిపేరు కూడా చేయించి ఇక్కడి వాతావరణాన్ని ఆహ్లాదంగా మార్చారు. దీనిపై కొందరు ప్రభుత్వ స్థలంలో ప్రైవేటు పాఠశాల ఏమిటని ఫిర్యాదు చేయడంతో జిల్లా పరిషత్ అధికారులు హుటాహుటీన ఖాళీ చేయించారు. దీంతో ఖాళీగా ఉన్న స్థలంలో వాహనాలు నిలపడం, చెత్తాచెదారం వేసి డంపింగ్ యార్డుగా మార్చారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. కారంపూడి మండల ప్రజలు ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న డిగ్రీ కళాశాల లేదా జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు చదువుకునే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. మాచర్ల ఎమ్మెల్యే, నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఈ స్థలంపై దృష్టి సారించి ప్రభుత్వ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని కూటమి నాయకులతోపాటు, కారంపూడి ప్రజలు కోరుతున్నారు.

## కేర్‌వెల్ హాస్పటల్లో అత్యాధునిక వైద్యసేవలు

**-3వ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక రాయితీ తో అధునిక వైద్యసేవలు**

**గుంటూరు విద్య,జూలై 2,ప్రభాతవార్త :** నగరంలో అతితక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యసేవలు అందిస్తూ అందరి మన్ననలు పొంది 3వ వార్షికోత్సవం,డాక్టర్స్ డే సందర్భంగా కేర్‌వెల్ హాస్పటల్ నందు ఉచిత ఓపి సేవలు మరియు అన్ని రకాల వైద్య పరీక్షలపై ప్రత్యేక రాయితీ ఇస్తున్నట్లు ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ డాక్టర్ షేక్ నాగూర్ బాష తెలిపారు.3వ వార్షికోత్సవ సందర్భంగా హాస్పటల్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ షేక్ నాగూర్ భాష మాట్లాడుతూ మానవతా దృక్పదంతో సమాజంలోని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో గత 3సంవత్సరాల క్రితం డాక్టర్స్ డే రోజు గుంటూరు నగరంలో కేర్‌వెల్ హాస్పటల్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు.అప్పటి నుంచి ఇప్పటివరకు హాస్పటల్ లో అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యసేవలు అందించడం జరిగిందని ముఖ్యంగా గ్యాస్ట్రో ఎంట్రాలజీనిక సంబంధించిన వ్యాదులకు అత్యాధునిక పరికరాలు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరిగిందని డాక్టర్ నాగూర్ భాషా తెలిపారు.కేర్‌వెల్ హాస్పటల్లో ఈఎన్టీ, కార్డియాలజీ,న్యూరాలజీ,యూరాలజి లకు సంబంధించిన ప్రముఖ డాక్టర్లచే వైద్యసేవలను అందించడం జరుగుతుందని అన్ని రకాల అత్యవసర కేసులకు సంబంధించి 24గంటల అత్యవసర అత్యాధునిక వైద్యసేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ప్రముఖ డాక్టర్లచే లివర్ అండ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ,ఎముకలు,కీళ్ళ మార్పిడి వైద్యసేవలు ,చెవి ముక్కు గొంతు సంబంధించిన వైద్యసేవలను గుంటూరు మరియు పరిసర ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలని కేర్ వెల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్ భాషా తెలియజేశారు.

## సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెదేపా

**గుంటూరు క్రైమ్,జూలై 2,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి,జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,కూటమి ప్రజా రంజక పరిపాలన సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 40వ డివిజన్ పెదపలకలూరు గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైంది.అనంతరం గుంటూరు రూరల్ మండల పరిధిలోకి "ఓబుల నాయుడు పాలెం" గ్రామం నందు కార్యకర్తల ఘన స్వాగతంతో,అభిమానులు కోలాహలంతో ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూర్ల రామాంజనేయులు కి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బూర్ల మాడ్లాడుతూ గత వైసీపీ పాలనో అభివృద్ధి సంక్షేమం పూర్తిగా కుంటుపడిందని ఇచ్చిన మాట తప్పడం వైసీపీ ప్రభుత్వం,ప్రభుత్వానికి చెల్లిందని అమ్మఒడి ఇంట్లో అందరికి ప్రకటించి ఒక్కరికే ఇవ్వడం,ఒకే రాజదాని మద్దతు ఇస్తామని చెప్పి మూడు రాజధానులుగా మారచ్డం,పోలవరం పూర్తిచేయకుండా మాట తప్పడం,బడుగు బలహీనవర్గాల స్కీములు రద్దుచేయడం,రూ.3000లు పింఛన్ ఇస్తానని చెప్పి ఐదు సంవత్సరాలు అరకొర పెంచుతూ మాట తప్పడం వైసీపీ ప్రభుత్వానికి చెల్లిందని కానీ ఇచ్చినమాట ప్రకారం మాట తప్పని నాయకుడు మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.కూటమిప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.3000ల పెన్షన్ రూ.4000లకు చేయడం తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఇంట్లో ఉంటే చదువుకునే ప్రతి ఒక్కరికి తల్లికి వందనంలో రూ.13వేలు ప్రతి పిల్లవాడికి రూ.2000ల సౌకర్యాల కోసం,అన్నా క్యాంటిన్ల ద్వారా పేదలకు ఆహారం అందించడం మూడు సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం.కార్యక్రమంలో గుంటూరు కార్పొరేషన్ పరిధిలో మరియు గుంటూరు రూరల్ మండలం లోని తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ మరియు బిజెపి నాయకలు కార్యకర్తలు అభిమానులు,క్లస్టర్ ,బూత్ యూనిట్ మరియు డివిజన్‌పార్టీల అధ్యక్షులు,కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తాడేపల్లిలో పిన్నెల్లిని కలిసిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, వైసీపీ నేతలు

**కారంపూడి, జులై 2 ప్రభాతవార్త:** తాడేపల్లి ఫార్చున్ గ్రాండ్ హోటల్‌లో జరిగిన పల్నాడు, ఉమ్మడి గుంటూరు జిల్లాల వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. కారంపూడి నుంచి తరలివెళ్లిన వైసీపీ నేతలతోపాటు పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్ పిన్నెల్లిని ఈ సందర్భంగెఆ కలిశారు. ఇటీవల పిన్నెల్లిపై జంట హత్యల కేసు నమోదు కావడంతో గత కొద్ది రోజులుగా పిన్నెల్లి పార్టీ కార్యక్రమాలకు నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. మంగళవారం హైకోర్టు పిన్నెల్లిపై ఎటువంటి చర్యలు చేపట్టవద్దని పోలీసు శాఖకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి తాడేపల్లిలో జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## చికిత్స పొందుతున్న వారికి సైతం పింఛను అందజేసిన నేతలు

**కారంపూడి, జులై 2 ప్రభాతవార్త:** కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఇద్దరు పింఛనుదారులు చాట్ల మహేష్‌పాణి, చాట్ల సులోచనలు అనారోగ్యంతో మంగళగిరి ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న గ్రామ మహిళా పోలీసు కె.షారోని, టీడీపీ ఎస్సీ నాయకులు కోట రాంబాబు బుధవారం మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్‌కు వెళ్లి డయాలసిస్‌తో బాధపడుతున్న చాట్ల మహేష్‌పాణికి రూ.10 వేలు, చాట్ల సులోచనకు వితంతు పింఛను రూ.4 వేలు అందించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కోట రాంబాబు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పంగులూరి పుల్లయ్య ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించామన్నారు. ఈ కార్యక్రమంలో రావినూతల వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.



## విష్ణు స్పన్ పైప్స్ అధినేత యం నాగరాజు భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

**నాదెండ్ల,జులై2,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం హైవే పక్కన ఉన్న విష్ణు స్పన్ పైప్స్ ఫ్యాక్టరీ అధినేత మంతెన నాగరాజు బుధవారం ఉదయం మరణించారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఫ్యాక్టరీలో ఉంచిన మంతెన నాగరాజు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుమారుడు ఫణికృష్ణ,కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు గణపవరం గ్రామానికి చెందిన కాట్రు శ్రీనివాసరావు, పెంటేల వీరయ్యలు పాల్గొని నివాళులు అర్పించారు.



## నరసరావుపేట రోడ్డులో వాహనాలు తనిఖీ

**రూ 47,200 అపరాధ రుసుం వసూలు**

చిలకలూరిపేట,జులై2,ప్రభాతవార్త: చిలకలూరిపేట నుంచి నరసరావుపేట వెళ్లే రహదారిలో




బుధవారం ప్రత్యేకంగా స్కూల్ బస్‌లను మోటారు వాహనాల తనిఖీ అధికారి కె గోపాల్ తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిపికెట్, పన్ను చెల్లించని, యూనిఫాం ధరించని డ్రైవర్లపై కేసులు నమోదు చేశారు. అదేవిధంగా ఫస్ట్‌ఎయిడ్ కిట్‌లేని వాహనాలను, హెల్మెట్ ధరించకుండ ఆ మార్గంలో ద్విచక్ర వాహనాలపై వెళుతున్న వారిపై కూడా కేసులు నమోదు చేసినట్లు యంవిఐ కె గోపాల్ తెలిపారు. మొత్తం 30 వాహనాలు తనిఖీ చేసి 12 వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అపరాధ రుసుం క్రింద రూ 47,200 వసూలు చేసినట్లు వివరించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులందరూ తమ వాహనానికి సంబందించిన అన్ని రికార్డులు తమతో ఉంచుకోవాలని ఆయన తెలిపారు.

## 9వ తేదిన జాతీయ కార్మిక సంఘాల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**చిలకలూరిపేట. జులై 2,ప్రభాతవార్త:** ఈనెల 9వ తేదిన జాతీయ కార్మిక సంఘాల దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. అందులో బాగంగా స్దానిక ఏఐటియుసి అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు బుధవారం మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబును కలిసి ఈనెల 9వ తేదిన సమ్మె చేపడుతున్నట్లు సమ్మె నోటీసును ఆయనకు అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వర్గ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె కార్యక్రమానికి జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కమీషనర్‌కు సమ్మె నోటీసు అందించినవారలో ఏఐటియుసి ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య నాయకురాలు చెరుకుపల్లి నిర్మల, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేల్పుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు చేసే ప్రతి వస్తువుకి బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలి

**వినియోగదారులు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్**

**చిలకలూరిపేటటౌన్,జులై2,ప్రభాతవార్త:** వినియోగదారుడు కొనుగోలు చేసే ప్రతి ఒక్క వస్తువుకు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం స్దానిక ఆర్‌టిసి బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణీకులకు, విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను నేరుగా నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ 1915కి ఫోన్ చేసి చెప్పవచ్చునని,



అదేవిధంగా ఆన్‌లైన్‌లో నేరుగా వివరాలు పిర్యాదు చేయవచ్చునని తెలిపారు. బిఎస్ఐ యాప్ డౌన్లోడ్ చేసుకొని విలువైన వస్తువుల నాణ్యతా ప్రమాణాలను తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్దుల సమస్యలపై ఆర్‌టిసి డియంతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అనంతరం వినియోగదారుల హక్కుల పోస్టర్లను ఆర్‌టిసి డియం ఎస్ రాంబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారల సంఘం ఉపాధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రవినాయక్, కోశాధికారి బేబి విక్రం, కార్యదర్శి గాలయ్య, ఆర్‌టిసి స్టాఫ్‌తో పాటు విద్యార్దులు, ప్రయాణీకులు పాల్గొన్నారు.

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 903 | | | | 0.3 | కొండూరుసుశీలమ్మ (గోవిందు) | 499 | 489 | 500 | 467 | |
| 904 | | | | 0.31 | యల్లంగారిపోలమ్మ (చిన నాగూరు) | 499 | 489 | 500 | 467 | |
| 905 | | | | 0.31 | యల్లంగారిపోలమ్మ (చిన నాగూరు) | 499 | 489 | 500 | 467 | |
| 906 | | | | 0.31 | ప్రళయకావేరిపోలమ్మ (గోవిందు) | 499 | 489 | 500 | 467 | |
| 907 | | | | 0.36 | యల్లంగారిలక్ష్మమ్మ (ఏడుకొండలు) | 499 | 489 | 500 | 467 | |
| 908 | | | | 0.36 | యల్లంగారిలక్ష్మమ్మ (ఏడుకొండలు) | 499 | 489 | 500 | 467 | |
| 909 | | | | 0.35 | కాటంగారిగోవిందమ్మ (సంజీవ రావు) | 499 | 489 | 500 | 467 | |
| 910 | | | | 0.32 | వాయిలముత్యాలమ్మ (పార్వతయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 911 | | | | 0.36 | వాయిలముత్యాలమ్మ (పార్వతయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 912 | | | | 0.36 | ప్రళయకావేరిమస్తాన మ్మ (శ్రీను) | 499 | 489 | 500 | 467 | |
| 913 | | | | 0.35 | ప్రళయకావేరిమస్తాన మ్మ (శ్రీను) | 499 | 489 | 500 | 467 | |
| 914 | | | | 0.3 | పామంజిపాల్టెయ్య (బుజ్జయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 915 | | | | 0.15 | ఇతరులు | 499 | 489 | 500 | 467 | |
| 916 | | | | 0.2 | ఇతరులు | 499 | 489 | 500 | 467 | |
| 917 | 525 | 6.84 | అసైన్మెంట్ | 0.33 | ఆవులకృష్ణమ్మ (తాతయ్య | 499 | 489 | 500 | 467 | |
| 918 | | | | 0.35 | పామంజిపాల్టెయ్య (బుజ్జయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 919 | | | | 0.27 | ప్రళయకావేరి మస్తానమ్మ (శ్రీను) | 499 | 489 | 500 | 467 | |
| 920 | | | | 0.34 | ఆవులపద్మ (గోవిందు) | 499 | 489 | 500 | 467 | |
| 921 | | | | 0.31 | ప్రళయకావేరి లక్ష్మమ్మ (వెంకటేశ్వర్లు ) | 499 | 489 | 500 | 467 | |
| 922 | | | | 0.35 | ప్రళయకావేరి పద్మ (వెంకయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 923 | | | | 0.36 | ప్రళయకావేరి లక్ష్మమ్మ (వెంకటేశ్వర్లు ) | 499 | 489 | 500 | 467 | |
| 924 | | | | 0.38 | ప్రళయకావేరి వెంకటేశ్వర్లు (సోమయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 925 | | | | 0.37 | కాటంగారి పాపమ్మ (నాగరాజు) | 499 | 489 | 500 | 467 | |
| 926 | | | | 0.36 | కాటంగారి పాపమ్మ (నాగరాజు) | 499 | 489 | 500 | 467 | |
| 927 | | | | 0.17 | ప్రళయకావే రిలక్ష్మి (భాస్కర్ ) | 499 | 489 | 500 | 467 | |
| 928 | | | | 0.32 | ఇతరులు | 499 | 489 | 500 | 467 | |
| 929 | 526 | 6.43 | అసైన్మెంట్ | 0.32 | ఇతరులు | 499 | 489 | 500 | 467 | |
| 930 | | | | 0.32 | కాటంగారి మంగమ్మ (తిరుపతి) | 499 | 489 | 500 | 467 | |
| 931 | | | | 0.32 | కాటంగారి గోవిందమ్మ (సుబ్బారావు) | 499 | 489 | 500 | 467 | |
| 932 | | | | 0.32 | ప్రళయకావేరి లక్ష్మి గిరిజ (నరసింహం) | 499 | 489 | 500 | 467 | |
| 933 | | | | 0.32 | ప్రళయకావేరి తిరుపతమ్మ (వెంకటేశ్వర్లు) | 499 | 489 | 500 | 467 | |
| 934 | | | | 0.32 | ప్రళయకావేరి తిరుపతమ్మ (వెంకటేశ్వర్లు) | 499 | 489 | 500 | 467 | |
| 935 | | | | 0.33 | ప్రళయకావేరి నరసమ్మ (నరసింహ ) | 499 | 489 | 500 | 467 | |
| 936 | | | | 0.35 | ప్రళయకావేరి రాహేలమ్మ (తాతయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 937 | | | | 0.33 | ప్రళయకావేరి మేరి (తిమోతి) | 499 | 489 | 500 | 467 | |
| 938 | | | | 0.2 | పామంజి మంగమ్మ (వెంకటేశ్వర్లు ) | 499 | 489 | 500 | 467 | |
| 939 | | | | 0.33 | ప్రళయకావేరి రమణమ్మ (వెంకటేశ్వర్లు) | 499 | 489 | 500 | 467 | |
| 940 | | | | 0.33 | ప్రళయకావేరి పోలమ్మ (తాతయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 941 | | | | 0.22 | ప్రళయకావేరి పద్మ (వెంకయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 942 | | | | 0.32 | ప్రళయకావేరి గోవిందమ్మ (జ్ఞానయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 943 | | | | 0.32 | ఇతరులు | 499 | 489 | 500 | 467 | |
| 944 | | | | 0.32 | ప్రళయకావేరి గోవిందమ్మ (జ్ఞానయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 945 | | | | 0.32 | కాటంగారి లక్ష్మమ్మ (తాతయ్య) | 499 | 489 | 500 | 467 | |
| 946 | | | | 0.32 | ఇతరులు | 499 | 489 | 500 | 467 | |
| 947 | | | | 0.01 | ఇతరులు | 499 | 489 | 500 | 467 | |
| 948 | | | | 0.91 | వాయిల వెంకటేశ్వర్లు (చినసోమయ్య) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 949 | | | | 0.67 | ప్రళయకావేరి చిన్న వెంకటేశ్వర్లు (శ్రీ) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 950 | | | | 0.78 | వాయిల వెంకటేశ్వర్లు (చినసోమయ్య) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 951 | | | | 0.55 | ప్రళయకావేరి వెంకటేశ్వర్లు (రామయ్య) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 952 | 527 | 6.35 | అసైన్మెంట్ | 0.56 | సామంజ రామయ్య (సోమయ్య) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 953 | | | | 0.56 | వాయివ రామయ్య (శ్రీ) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 954 | | | | 0.51 | వాయిల లక్ష్మమ్మ (సోమయ్య) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 955 | | | | 0.58 | పామంజి సోమయ్య (శ్రీ) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 956 | | | | 0.58 | వాయిల సుబ్బయ్య (శ్రీ) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 957 | | | | 0.59 | ప్రళయకావేరి రామయ్య (శ్రీ) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 958 | | | | 0.06 | ఇతరులు | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 959 | | | | | కాటంగారి రామయ్య (పెద సుబ్బయ్య) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 960 | | | | | ప్రళయకావేరి పార్వతమ్మ (శ్రీ) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 961 | | | | | ప్రళయకావేరి సుబ్బయ్య (పార్వతయ్య) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 962 | 528 | 5.58 | అసైన్మెంట్ | 5.58 | వాయిలజయమ్మ (శ్రీ ) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 963 | | | | | కుర్రుగోవిందమ్మ (శ్రీ ) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 964 | | | | | గంగన్నగారి గోవిందమ్మ (యాదగిరి) | 528 | తుమ్మల పెంట | 434 | 22 | |
| 965 | | | | | ఇతరులు | 27 | 22 | 528 | 530 | |
| 966 | | | | | ప్రళయకావేరి గోవిందమ్మ (పెద్ద వీరరాఘవులు) | 27 | 22 | 528 | 530 | |
| 967 | | | | | ప్రళయకారి గోవిందు (పోలయ్య) | 27 | 22 | 528 | 530 | |
| 968 | 529 | 5.4 | అసైన్మెంట్ | 5.25 | ప్రళయకావేరిపోత య్య (శ్రీ) | 27 | 22 | 528 | 530 | |
| 969 | | | | | ప్రళయకావేరిగోవింద్ (తాతయ్య) | 27 | 22 | 528 | 530 | |
| 970 | | | | | ప్రళయకావేరి తాతయ్య (వీర రాఘవులు ) | 27 | 22 | 528 | 530 | |
| 971 | | | | | ఇతరులు | 23-1 | 22-1 | 529 | 21-2 | |
| 972 | | | | | ప్రళయకారి గోవిందు (పోలయ్య) | 23-1 | 22-1 | 529 | 21-2 | |
| 973 | 530 | 4.79 | అసైన్మెంట్ | 4.66 | ప్రళయకారి గోవిందు (పోలయ్య) | 23-1 | 22-1 | 529 | 21-2 | |
| 974 | | | | | ప్రళయకావేరి రామయ్య (శ్రీ) | 23-1 | 22-1 | 529 | 21-2 | |
| 975 | | | | | వాయిలరమణ (శెట్టి) | 23-1 | 22-1 | 529 | 21-2 | |
| | మొత్తం | 511.47 | 492.83 | | | | | | | |

సం/- శ్రీ ఓ.ఆనంద్, ఐ.ఏ.ఎస్.,
కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

# ఆసియా మహిళల టేబుల్ టెన్నిస్‌లో దివ్యాంశికి స్వర్ణం

## చైనాపై విజయంతో టైటిల్ సొంతం

### తానీషా జోడీకి కాంస్యం



**న్యూఢిల్లీ:** ఆసియా జూనియర్ మరియు క్యాడెట్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ యువ ప్యాడ్లర్ దివ్యాంశి భౌమిక్ అండర్ 15 మహిళల సింగిల్స్‌లో స్వర్ణ పతకాన్ని సాధించి, టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా 36 ఏళ్ల తర్వాత భారత్ మళ్లీ ఛాంపియన్‌గా నిలిచింది. ఉజెబికిస్థాన్‌లోని తాస్కెంట్‌లో జరిగిన ఫైనల్లో చైనాకు చెందిన జు కిహుయ్‌తో జరిగిన పోటీలో, 14 ఏళ్ల దివ్యాంశి 54 నిమిషాలకు పైగా కొనసాగిన పోరులో 13-11, 11-8, 8-11, 12-10, 9-11, 11-8 తేడాతో విజయం సాధించింది. అంతకుముందు జరిగిన సెమీఫైనల్లో ఆమె చైనాకు చెందిన లియు జిలింగ్‌ను 4-3 తేడాతో ఓడించింది. ప్రతిభావంతమైన యువ ప్యాడ్లర్లలో ఒకరిగా పరిగణించబడే దివ్యాంశి, 36 సంవత్సరాలలో ఆసియా క్యాడెట్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయురాలిగా నిలిచింది. 1989లో ఢిల్లీలో స్వదేశీ ప్రేక్షకుల ముందు స్వర్ణం గెలిచిన సుబ్రమణియన్ భువనేశ్వరి ఈ టైటిల్ గెలుచుకున్న చివరి భారతీయురాలు. దివ్యాంశి మొదట రెండు వరుస గేమ్‌లతో 30 విజయంతో తన గ్రూప్‌ను అగ్రస్థానంలో నిలిపి నాకౌట్ రౌండ్లకు చేరుకుంది. తర్వాత ప్రీక్వార్టర్స్‌లో జపాన్‌కు చెందిన హిసా ఉరియును 3-0 తేడాతో ఓడించి, క్వార్టర్స్, సెమీస్ మరియు ఫైనల్స్‌లో వరుసగా ముగ్గురు చైనా పాడ్లర్లు యాంగ్ హుయిజ్, లియు, జు లను ఓడించింది. ఇక అంకుర్ తనీషా జోడీ కాంస్య పతకం గెలుచుకుంది. కాగా అంతకు ముందు జరిగిన అండర్19 విభాగంలో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ అంకుర్ భట్టాచార్జీ మరియు తనీషా కోటేచా కాంస్య పతకం సాధించారు. భట్టాచార్జీ మరియు కోటేచా తమ సెమీఫైనల్లో దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గావ్ మరియు పార్క్ గా యోన్ చేతిలో 23 తేడాతో ఓడిపోయి మూడవ స్థానంలో నిలిచింది.



## ఉమెన్స్ ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో

# భారత్ విజయం

**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి మహిళల ఆసియా కప్-2026 క్వాలిఫయర్స్‌లో ఇరాక్‌ను ఓడించిన భారత్ ఫుట్‌బాల్ జట్టు గ్రూప్ బిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. థాయిలాండ్‌లోని చియాంగ్ మాయిలో బుధవారం జరిగిన 2025 ఎఎఫ్‌సి ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు తమ మూడవ మ్యాచ్‌లో ఇరాక్‌తో తలపడింది. ఈ క్వాలిఫయర్స్‌లో ఇరాక్‌పై 5-0 తేడాతో ఘన విజయం సాధించి భారత్ సంచలన విజయాన్ని సాధించింది. సంగీత బస్ఫోర్, మనీషా కళ్యాణ్, కార్తీక అంగముత్తు, నిర్మలా దేవి మరియు రతన్‌బాలా దేవి గోల్స్ బ్లూ టైగ్రెస్‌లను మూడు మ్యాచ్‌లలో తొమ్మిది పాయింట్లకు తీసుకువెళ్లాయి. ఇరాకీ ఆటగాళ్లను దాటుకుని డ్రిబుల్ చేస్తూ సంజు చివరికి మనీషా వైపు వైపునకు పంపడంతో ఆమె మొదటిసారి షాట్ తీసుకుంది. భారత్ దీంతో 1-0 ఆధిక్యంలోకి వచ్చింది. మొదట నిర్మల, ఆ తర్వాత మనీషా ఇద్దరూ తమ షాట్లను లక్ష్యంపైకి మళ్లించడంలో ఇరాకీ ప్లేయర్లు అడ్డుకోవడంతో విఫలమయ్యారు, ఆశాజనకమైన అవకాశాన్ని గోల్‌కిక్‌గా మార్చుకోవడంతో భారత్ 2-0తో స్కోరు రెట్టింపు అయింది. కార్తీక అంగముత్తు మిడ్‌ఫీల్డ్‌లో ఫ్రీ బాల్‌ను కొట్టి జట్టు వైపు అద్భుతమైన షాట్ కొట్టాడు, అది గోల్ కీపర్‌ను చిప్ చేసి గోల్‌గా మార్చింది, భారతదేశం ఆధిక్యాన్ని 3-0కి పెంచింది. ఈ విధంగా భారత్ స్కోరు పెరుగుతూ 5-0కు చేరింది. కాగా 42 సంవత్సరాల తర్వాత పోటీలో వరుసగా రెండు విజయాలు నమోదు చేయడం ద్వారా భారతదేశం ఈ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. దీంతో భారత్ 9 పాయింట్లతో లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది, థాయిలాండ్ తర్వాతి స్థానంలో ఉండగా, ఈ నెల 5న జరిగే వారి చివరి మ్యాచ్‌డేలో కూడా అదే స్థానాన్ని కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోపక్క క్వాలిఫయర్ మ్యాచ్‌లో ఓటమి తరువాత, ఈ గ్రూప్‌లో పోటీ నుండి ఇప్పటికే నిష్క్రమించిన జట్లు మంగోలియా మరియు తైమూర్ లెస్టే జాబితాలో ఇరాక్‌కూడా చేరింది. గ్రూప్‌విజేతను నిర్ణయించేచివరి క్వాలిఫయర్‌లో భారత్ తన చివరి క్వాలిఫయర్‌లో థాయిలాండ్‌తో తలపడుతుంది.

# ఎస్‌బిఐకి రూ.66 లక్షల కోట్ల కేపిటల్!



**ముంబై, జులై 1:** దేశంలోనే దిగ్గజ బ్యాంకింగ్‌వ్యవస్థగా నడుస్తున్న భారతీయ స్టేట్ బ్యాంకు ప్రస్తుత మూలధనం ప్రపంచంలోని 175 దేశాల జిడిపి కంటే ఎక్కువ నమోదు చేసింది. ఏడు దశాబ్దాల చరిత్రకలిగిన ఎస్‌బిఐ వ్యవస్థాపక దినం సందర్భంగా 66 లక్షల కోట్ల రూపా యల మూలధన వృద్ధితో ఉంది. 1955 జూన్ 30వ తేదీతో పోలిస్తే ఇపుడు డిపాజిట్లు 53,82,190 కోట్లుగా ఉన్నాయి. 25,500 రెట్లు వృద్ధి నమోదుచేసింది. 1955లో కేవలం 116.24 కోట్లు మాత్రమే ఉన్న అడ్వాన్సులు నేడు 35,800 రెట్లుపెరిగి 41,63,312 కోట్లకు పెరిగాయి. దేశ జిడిపితో పోలిస్తే 1955లో కేవలం 10,977 కోట్లు మాత్రమే ఉంది. ఇపుడు మూడువేల రెట్లు పెరిగి 3,30,68,145 కోట్లకు చేరింది. అంటే 330 లక్షల కోట్లకు పెరిగింది. ప్రపంచ జిడిపి పరంగాచూస్తే ఎస్‌బిఐ గ్లోబల్‌జిడిపిలో 1.1శాతం వాటాతో ఉంది. భారత జిడిపిలో 16శాతం వాటాతో ఉంది. ఇక గ్లోబల్‌స్థాయిలో భారత్6.7శాతం జిడిపి వాటాతో ఉంది. ఎస్‌బి ఒక్కటే 1.1 శాతం లేదా 44 బిలియన్ డాలర్ల వాటాతో ఉంది. 2025లో ఎస్‌బిఐ వృద్ధి గ్లోబల్ జిడిపిలో 1.1 శాతంగా ఉంది. భారత జిడిపిలో 16శాతంగా ఉంది.బ్యాంకు స్థూల విలు వల జోడింపులోను, ఆర్థికసేవల రంగంలో 8.7శాతం వాటాతో ఉందని తేల్చింది. బ్యాంకు ఆస్తి అప్పుల పట్టీనిచూస్తే 66 లక్షల కోట్లుగా ఉంది. ప్రపంచ బ్యాంకుల్లో 43వ అతిపెద్ద బ్యాంకుగా ఉంది. కస్టమర్లు 53కోట్లమందికిపైగా ఉన్నారు. చైనా తర్వాత భారత్‌లోనే అతి పెద్ద బ్యాంకుగానిలిచింది. ఎస్‌బిఐ అధీకృత మూలధనం 159 రెట్లు పెరిగి 5.62 కోట్ల నుంచి 892 కోట్లకు చేరింది. రిజర్వులు, మిగు లు నిధులు వంటివి 69,300 రెట్లు పెరిగి 6.35 కోట్ల నుంచి 4,40,270 కోట్లకు చేరింది. మొత్తం మూలధన వ్యవస్థను 11.97 కోట్ల నుంచి 4,41,162 కోట్లుగా పెరిగింది. అంటే 36,800 రెట్లు పెరిగింది. బ్యాంకు రాబ డులు కూడా 61,600 రెట్లు పెరిగి 8.5 కోట్ల నుంచి 5,24,172 కోట్లకు చేరింది. నికరలాభం కూడా 52వేల రెట్లుపెరిగి రూ.1.36 కోట్ల నుంచి 70,901 కోట్లకు చేరింది. 15కోట్ల జనధన్ యోజన ఖాతాల్లో 14.6కోట్లమంది జాయిన్‌కాగా పిఎం సురక్ష బీమాయోజనకింద 14.6 కోట్లమంది పిజం జీవన్‌జ్యోతి బీమాయోజన 6.7కోట్లు, అటల్ ఫెన్షన్‌యోజన కింద 1.73కోట్ల మంది చేరారు.

# త్వరలో మిడిల్‌క్లాస్ జిఎస్‌టి శ్లాబ్!

**న్యూఢిల్లీ, జులై 2:** ఆదా యపు పన్ను పరి మితిని రూ.12 లక్షల కు అమాంతం పెంచి మధ్యతరగతికి ఊరట కల్పిం చిన కేంద్రం మరో గుడ్‌న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతోంది. మధ్య తరగతి, తక్కువ ఆదాయం కలిగిన కుటుం బాలు ఎక్కువగా వినియోగించే వస్తువులపై జీఎస్టీ తగ్గించాలని చూస్తోంది. ప్రస్తుతం 12 శాతంగా ఉన్న జీఎస్టీ శ్లాబును పూర్తిగా తొల గించడం లేదా 12 శాతంలో ఉన్న చాలావరకు వస్తువులను 5 శాతం ట్యాక్స్ శ్లాబ్ పరిధిలోకి తీసుకురావడమోచేయాలని కేంద్రం చూస్తోంది. పేద, మధ్యతరగతి ఎక్కువగా వినియోగించే టూత్‌పేస్టు, టూత్ పౌడర్, గొడుగులు, కుట్టు మిషన్లు, ప్రెజర్ కుక్కర్లు, వంటగదిలో విని యోగించే పాత్రలు, గీజర్లు, తక్కువ సామర్థ్యం కలిగిన వాషింగ్ మెషిన్లు, సైకిళ్లు, రూ.1000 పైబడిన రెడీమేడ్ దుస్తులు, ఫుట్‌వేర్, స్టేషనరీ వస్తువులు, వ్యాక్సిన్లు, సిరామిక్ టైల్స్, వ్యవ సాయ ఉపకరణాలు వంటివి జీఎస్టీ తగ్గించా లని డిమాండ్ పెరుగుతోంది. ప్రతిపాదిత వస్తువులపై జీఎస్టీ తగ్గిస్తే అవి తక్కువ ధరకే పేద, మధ్యతరగతి వర్గాలకు లభిస్తాయి. కేంద్రం తీసుకోబోయే ఈ నిర్ణయం వల్ల ఖజానాపై రూ.40వేల నుంచి రూ.50వేల కోట్ల వరకు భారం పడుతుందని అంచనా. అయితే, ఆయా ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గించ డం ద్వారా వినియోగం పెరిగి, ఆర్థిక వ్యవస్థ కు ఊతం లభిస్తుంది. పన్ను పరిధి పెరగడం తో పాటు దీర్ఘకాలంలో జీఎస్టీ వసూళ్లు కూడా పెరుగుతాయని ప్రభుత్వం భావిస్తోంది. దిగువ, మధ్య తరగతికి ఊరట కల్పించే దిశగా జీఎస్టీ రేట్లు హేతుబద్ధీకరించాలని భావిస్తు న్నట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొనడం గమ నార్హం.

BAJAJ FINSERV

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా" మరియు "ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-07-25) అక్కయ్యపాలెం జీఎల్; PI90SGL11917635, 11912771, 11924884, 11928124, 11943831, 11981073, 11981907, 12146713, 12148902, 12149091, 12173056, 12274058. అనంతపూర్ కల్యాణ్‌దుర్గ్ రోడ్ I; PIV9SGL11935726, 12057397. అనంతపూర్ సుభాష్ రోడ్ I; PGA7SGL11861336, 11874154, 11899538, 11947773, 11963408, 12033465, 12074621, 12079386, 12070599, 12070043, 12101694, 12110521, 12168575, 12170415, 12172883, 12181161, 12192974, 12195284, 12240586. బద్వేల్ ఫోర్ రోడ్ సర్కిల్ I; PJU6SGL11834006, 11952610, 12248825, 12272308, 12273641, 12299314. చీరాల సంత బజార్ I; PEJ9SGL11926000, 12000792, 12042254, 12126028, 12156663. డాబాగార్డెన్స్ జీఎల్; PI55SGL11934629. ద్వారకానగర్ జీఎల్; PI52SGL11862092, 11913616, 12067280, 12152622, 12196978, 12197540, 12196780, 12197226, 12196294, 12197097, 12240374, 12234261, 12235499, 12262577, 12275981. కంచర పాలెం జీఎల్; PI54SGL12037583, 12115007, 12114532, 12161544, 12172707, 12173202, 12196205, 12250526, 12275382. మద్రిపాలెం జీఎల్; PI94SGL12276423. (12-07-25) అనకపల్లి భార్గవి ప్లాజా జీఎల్; PBV8SGL11364508, 11838304, 11934209, 11992282, 12241434, 12297140. ఏలూరు వసంత మహల్ స్ట్రీట్ జీఎల్; PEG8SGL12139654, 12141851, 12150626, 12178903, 12171822, 12179292. గుడివాడ బిజీఎల్; P563SGL6282590, 11533468, 11936008, 11932377, 11928443, 12037615, 12052224, 12150653, 12200747, 12241524. గూడూర్; P5N7SGL10940907, 11077555. గుంతకల్ వెజిటేబుల్ మార్కెట్ జీఎల్; PBV9SGL12298880. గుంటూర్ అరుండేల్ పేట్ జీఎల్; PEK1SGL11944378, 12151889, 12239182, 12238617. హిందూపూర్ లక్ష్మి ఎన్‌క్లేవ్ జీఎల్; PEG4SGL11914075, 11966622, 11961983, 11991802, 12000400, 12069520, 12153331, 12150649. కూర్మన్నపాలెం జీఎల్; PI57SGL11836231, 11858804, 11858549, 11943999, 11984193, 12049815, 12049458, 12095769, 12178873, 12198620, 12231598. నర్సీపట్నం మైన్ రోడ్ I; PIW7SGL11743523, 11835738, 11983362, 12067161, 12093398, 12098311, 12272885. కొత్త గాజువాక జీఎల్; PI53SGL11853173, 11849210, 11911965, 11957638, 12007495, 12036854, 12035389, 12053917, 12101145, 12149737, 12298300. పాత గాజువాక జీఎల్; PB47SGL11855132, 11908325, 12076159, 12075750, 12100919, 12100588, 12130561. తుని సినిమా రోడ్ జీఎల్; PBW9SGL11854289, 11929919, 12251314. (14-07-25) బొబ్బిలి పెద్ద బజార్ మైన్ రోడ్ I; PKI4SGL11839068, 11838855, 11837248, 12058377, 12058676, 12115537, 12297843. కదిరి ఎన్‌టీఆర్ సర్కిల్ I; PIW8SGL11822803, 11929769, 11930447, 12001354, 12033070, 12074245, 12073848, 12089177, 12099586, 12094869, 12116928, 12260443, 12297471. కొత్తపేట గుంటూర్; P73FSGL12051719, 12154531, 12242503. కర్నూల్ గాంధీ నగర్ జీఎల్; PBW2SGL12033851, 12037758, 12032841, 12171694. మదనపల్లె ఎన్‌టీఆర్ సర్కిల్ I; PEG6SGL11857664, 11852816, 11880159, 11893925, 11894156, 11925413, 11952700, 11979985, 12039614, 12054966, 12048298, 12171314, 12195908, 12196068, 12195156, 12251219, 12284060, 12273824. శ్రీకాకుళం రామలక్ష్మణ జీఎల్; PBW5SGL11840568, 11943109, 12253514, 12250270, 12279201. విజయనగరం ఏ జీ రోడ్ జీఎల్; PBX1SGL10989129, 11579711, 11897469, 11897686, 11898398, 12113756, 12113654, 12113041, 12279603, 12276302, 12279232. విజయనగరం ఎంజీ రోడ్ జీఎల్; PCZ4SGL11842797, 12042727, 12192100. (15-07-25) మధురవాడ జీఎల్; PI93SGL11991820, 12060456, 12231851. మార్కాపూర్; PW03SGL10853131. నంద్యాల్ శ్రీనివాస్ నగర్ జీఎల్; PE01SGL11838401, 11889850, 12088894, 12089694, 12232834, 12233837, 12261466, 12272553. నరసారావుపేట అరుండేల్ పేట్ జీఎల్; PE02SGL11927999, 12134564. నెల్లూర్ బీజీఎల్; P468SGL12174254, 12177494. నెల్లూర్ జీఎల్; P19ISGL11855377, 11853279, 12033920, 12137503, 12194105, 12242051. నెల్లూర్ స్టోన్‌హౌస్‌పేట్ జీఎల్; PXB4SGL11875561, 11879928, 12000746, 12249935. పెందుర్తి జీఎల్; PI92SGL11812710, 11823728, 11890156, 11926022, 11969202, 11991673, 11991778, 11993232, 11983225, 12038121, 12053188, 12073164, 12095046, 12092031, 12091745, 12092316, 12109053, 12136900, 12177828, 12230634, 12280545, 12275638, 12295060, 12296980. శృంగవరపు కోట కస్పా వీధి జీఎల్; PBW6SGL11961188, 12033995, 12039416, 12052081, 12076218. తగరపువలస భీమిలి రోడ్ I; PIW6SGL11944865, 11963646, 12051660, 12079027, 12147355, 12188085. వైజాగ్ గోపాలపట్నం జీఎల్; PB91SGL11854401, 11895376, 12113468, 12153357. (16-07-25) హెచ్‌బీ కాలోనీ జీఎల్; PI58SGL11949102, 11981418. నెల్లూర్ వేదయపాలెం జీఎల్; PXB5SGL11918756, 11910953, 11910621, 11944790, 12012161, 12120520, 12131301, 12131797, 12172775, 12178368, 12240128, 12263819, 12263494. ఒంగోలె కర్నూల్ రోడ్ జీఎల్; PEJ8SGL11930110, 11944562, 11948411, 12091034, 12091558, 12277793. పెద్దవాల్టెర్ జీఎల్; PI56SGL12009762, 12078764, 12119700, 12119457, 12261125, 12261473, 12299249. పీలేరు కడప రోడ్ జీఎల్; PEG3SGL11839294, 11934274, 12073254, 12110482, 12147461, 12159501, 12188314, 12194175, 12276032. రైల్వే కోడూరు నేతాజీ రోడ్ జీఎల్; PGC5SGL11918233, 11960907, 12050260, 12074983, 12088290, 12102301, 12111906, 12168651, 12234052, 12272682. రవీంద్ర నగర్ జీఎల్; PI95SGL11933161, 12282472. వైజాగ్ బీజీఎల్; P408SGL11813525, 11947331, 12002053, 12075898, 12071277. (17-07-25): జంగారెడ్డిగూడెమ్ ఏలూరు మైన్ రోడ్ జీఎల్; PGH1SGL12300054. కాకినాడ జగన్నాయిక్‌పూర్ జీఎల్; PBW1SGL12091907. రాజమండ్రి దేవీ చౌక్ జీఎల్; PBW3SGL12148404, 12291910. రాయచోటి బంగ్లో రోడ్ జీఎల్; PBW4SGL11686432, 11819380, 11818453, 11819197, 11870517, 11880031, 11925897, 11966491, 11983239, 11987161, 12005208, 12036436, 12036006, 12068556, 12067178, 12108835, 12111573, 12160286, 12149808, 12168001, 12196651, 12251901, 12275309, 12271334, 12302325. శ్రీకాళహస్తి మైన్ రోడ్ I; PGC6SGL11989636, 11990360, 12075198, 12087443, 12201019, 12199448, 12259424, 12258783, 12259064, 12259240, 12258532, 12295367, 12294897. సూళ్లూర్‌పేట పాండు రంగ స్ట్రీట్ జీఎల్; PBW7SGL11860481, 11952499, 12001779, 12029721, 12087409, 12088012, 12132307, 12194845, 12274668. తాడిపత్రి కృష్ణ పురం జీఎల్; PBW8SGL11899973, 11958504, 12035366, 12112058, 12112836. (18-07-25) తిరుపతి బైరాగి పట్టెడ జీఎల్; PMB8SGL12065865, 12241398, 12277582. తిరుపతి బీజీఎల్; P442SGL11839509, 11895972, 11951425, 11945326, 11968615, 11986266, 12003489, 12056263, 12055776, 12158687, 12253495, 12251860, 12254152, 12277613. తిరుపతి లీలమహల్ జీఎల్; PNB1SGL11873352. తిరుపతి ఆర్‌సీ రోడ్ జీఎల్; PNB2SGL12195530, 12239678. విజయవాడ అడిషనల్ గురునానక్ కాలోనీ జీఎల్; PGH4SGL11857637, 11898902, 12037288, 12276329. విజయవాడ అజీత్ సింహ్ నగర్ జీఎల్; PLB9SGL12099186, 12170034, 12230632. విజయవాడ భవానీపురం జీఎల్; PMB1SGL11694618, 11989848, 12156748, 12195298, 12239172, 12251477, 12257191, 12300473. విజయవాడ ఎలూరు రోడ్ జీఎల్; PMB2SGL11290616, 11898366, 11912437, 12138024, 12178700, 12192478, 12256029, 12257057. విజయవాడ గవర్నర్‌పేట్ జీఎల్; PMB7SGL 11988995, 12076181, 12077270, 12116396, 12259664. (19-07-25) విజయవాడ ఇబ్రాహింపట్నం జీఎల్; PMB6SGL11873287, 11873120, 12040654, 12035906, 12093361, 12095808, 12140124, 12278045, 12283162, 12292177. విజయవాడ లబ్బీపేట్ జీఎల్; PGA8SGL11860092, 11873641, 11986602, 12037820, 12154012, 12155751, 12154943, 12234774, 12235746, 12235281, 12272963. విజయవాడ వన్ టౌన్ జీఎల్; PMB3SGL11765649, 11842628, 11877295, 11950330, 11993793, 12071567, 12241516, 12242066, 12262370, 12281795. విజయవాడ రామవరపాడు జీఎల్; PMB5SGL12276073. విజయవాడ సత్యనారాయణపురం జీఎల్; PMB4SGL12235301, 12237510, 12274158.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14

## సుపరిపాలనలో తొలి అడుగు : ఎమ్మెల్యే కన్నా



**సత్తెనపల్లి, జులై 2 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం నిర్వహించారు. స్థానిక 11వ వార్డులో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రజల వద్దకు వెళ్ళి ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వివరించారు. రాబోయే కాలంలో ప్రజలకు మరింత మేలు చేస్తామని, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు
## తాడేపల్లిలో నారా లోకేష్ పర్యటన

-నిండూ నూరేళ్ళు చల్లగా వర్ధిల్లాలని దీవెనలు

**తాడేపల్లి,జులై 2,ప్రభాతవార్త :** ఇంటికి పట్టా వచ్చింది,రిజిస్టర్ కూడా చేశారు,నెల నెలా మొదటి



తేదినే పెన్షన్ ఇంటికి తెచ్చి ఇస్తున్నారు.గత నెల రేషన్ ఇంటికే తెచ్చి ఇచ్చారు.ఇకపై నెల నెలా ఇంటికే తెచ్చి రేషన్ సరుకులు అందజేస్తామని డీలర్ చెప్పారు.గ్యాస్ సిలిండర్ డబ్బులు పడ్డాయి,పాలన బాగుంది.మళ్ళీ మళ్ళీ మీరే మా ఎమ్మెల్యేగా గెలవాలని ఆశీర్వదించిన బొందిలి భాగ్యలక్ష్మీ బాయి.

## బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ

**తాడేపల్లి,జులై 2,ప్రభాతవార్త :** గుంటూరు పల్నాడు జిల్లాల కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి అధ్యక్షతన బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గం ఇన్‌చార్జీ దొంతిరెడ్డి వేమారెడ్డి మీడియాతో మాట్లాడుతూ బాబు





ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమం రెండు జిల్లాల ముఖ్యనాయకులు సమన్వయకర్తలు పాల్గొన్నారు.దిశా నిర్దేశాలు ఎలా నిర్ణయించాలో వాటిపై చర్చలు జరుగుతున్నాయి,నియోజకవర్గ స్థాయి నుండి మండల స్థాయి,మండల స్థాయి నుండి గ్రామస్థాయి,గ్రామ స్థాయి నుండి వార్డుల స్థాయి వరకు ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు ప్రభుత్వం పెత్తందారులకు దోచి పెట్టే విధంగా నడుస్తుంది.ప్రతి ఒక్క పేదవారికి అర్థమయ్యే రీతిలో బాబు బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్తాం అన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక సమీక్షా సమావేశం

**గుంటూరు తూర్పు, జులై 1 (ప్రభాతవార్త) :** నగరంలో మైక్రోప్లాన్ మేరకు నూరు శాతం మెరుగైన పారిశుధ్యం అందించేలా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తామని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్‌తో కలిసి తూర్పు నియోజకవర్గంలో కార్పోరేటర్లు, ప్రజారోగ్య





కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లతో పారిశుద్ధ్యం మెరుగు కోసం ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఎలక్షన్ డివిజన్ల వారీగా ఒక్కొక్క వార్డ్‌ని ఒక్కొక్క శానిటేషన్ డివిజన్‌గా చేస్తూ శానిటరీ సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. గత 2రోజులు క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ శాఖపై సుదీర్ఘ సమీక్ష చేశారని, అందులో పలు అంశాల్లో గుంటూరు నగరపాలక సంస్థ రాష్ట్రంలో ముందుందన్నారు. నగరంలో ప్రతి 350ఇళ్ళ పరిధిలోని రోడ్ల స్వీపింగ్ చేసుకుంటారన్నారు. అనంతరం ఇళ్ళ నుండి తడిపొడిగా వేర్వేరుగా చెత్త కెలక్షన్ చేసుకోవాలన్నారు. మధ్యాహ్నం తమ మైక్రో ప్యాకెట్ ప్రాంతంలోని డ్రైన్స్‌ని నూరు శాతం శుభ్రం చేసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో కార్మికులు, కార్యదర్శులు పనితీరుపై ప్రజలు, ప్రజా ప్రతినిధుల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని వారి పనితీరు పర్యవేక్షణకు ప్రతి వార్డ్‌కి జీఎంసి నుండి నోడల్ అధికారిని నియమించామన్నారు. రాబోయే నెల రోజుల్లో కమాండ్ కంట్రోల్ రూమ్‌ని సిద్ధం చేసుకోనున్నాము దాని ద్వారా ఏఐ టెక్నాలజీ డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించుకుని వర్కర్స్ హాజరు క్షేత్రస్థాయిలో పనితీరు, ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేస్తుంది, లేనిది కూడా కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేస్తామన్నారు. ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగ చెత్త మీద పన్ను విధించి ప్రజలను ఇబ్బందికి గురి చేసిందని, ప్రస్తుతం పన్ను లేకుండా చెత్త నుండి సంపద సృష్టించే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రోత్సహిస్తున్నారన్నారు. గుంటూరు నగరంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచుకొని, పరిశుభ్రమైన వాతావరణాన్ని తీసుకురావడానికి నగరపాలక సంస్థ శానిటరీ విభాగం ఇన్‌స్పెక్టర్స్‌తో పాటు కమీషనర్, సిఎంఒహెచ్, శానిటరీ సిబ్బంది యావత్తుతో కలిసి కార్పోరేటర్స్‌తో ఒక ఇంటరాక్షన్ ప్రోగ్రామ్‌ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఇంటి నుండి చెత్త కలెక్ట్ చేసుకునేటువంటి కార్యక్రమంతో పాటు ప్రధాన కూడళ్ళలో పరిశుభ్రంగా ఉంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో షుమారు 73కిలో మీటర్ల ప్రధాన రహదారులను స్వయం సహాయక సంఘాల పారిశుద్ధ్యాన్ని నిర్వహించేలా కేటాయించడం జరుగుతుందన్నారు. కార్పోరేటర్స్ ఆలోచనలు, స్థానికుల ఫీడ్ బ్యాక్ తీసుకుని కమీషనర్, సిఎంఒహెచ్ సిబ్బంది కలిసి ఒక మంచి ఆలోచనతో ముందుకు వెళ్ళడం ద్వారా క్లీన్ గుంటూరు సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో సిఎంఒహెచ్ డాక్టర్ అమృతం, ఇన్‌చార్జి ఎంహెచ్ఓ జె.రామారావు, ఎస్ఎస్‌లు ఆయుబ్‌ఖాన్, సాంబయ్య, కార్పోరేటర్లు, ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

**బాపట్ల,జులై 1,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అలవి కాని హామీలతో అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను నేరవేర్చకుండా ప్రజలను పూర్తిగా మోసం చేసిందని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో అర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. బాపట్లపట్టణంలో నూతనంగా

-అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించే ఘనత జగన్‌కే దక్కింది
-పేద ప్రజల వెన్ను విరుస్తున్న చంద్రబాబు ప్రభుత్వం
-వైకాపా రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి



ఏర్పాటుచేసిన వైసిపి కార్యాలయంలో బుధవారం జిల్లాలోని నియోజక వర్గ ఇన్‌చార్జీల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పార్టీ రీజనల్ కో అర్డినేటర్ వైవిసుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయినా ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో ఘోరంగా విఫలమైందన్నారు. గత వైసిపి పాలనలో వైఎస్ జగన్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీనే కాకుండా ఇవ్వని హామీలను సైతం అలము చేశారన్నారు. కూటి ప్రభుత్వం ఇప్పటి వరకు రెండు హామీలను మాత్రమే అమలుచేయడం బాధాకరం అన్నారు. అందువలననే బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అనే నినాదంతో ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు,అమలు చేయకపోవడాన్ని ప్రజల్లోకి తీసుకువేళ్తూ,రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ జిల్లా,నియోజకవర్గ,మండలస్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిపాలన సందర్భంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన హామీల అమలుపై ప్రజలు ప్రశ్నించాలన్నారు.వైసిపి జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున మాట్లాడుతూ పేద ప్రజల వెన్నువిరిచేందుకు చంద్రబాబు నాయుడు సర్కారు కంకణం కట్టుకుందన్నారు.రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయకపోగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు.చంద్రబాబు నాయుడు చేసిన మోసాలను ఇంటింటికి వెళ్ళి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.సూపర్ సిక్స్ పేరుతో 140కిపైగా వాగ్దానాలు చేసిన చంద్రబాబు నాయుడు వాటిని నేరవేర్చేందుకు సిద్దంగా లేరన్నారు.ప్రతిపక్షం అడుగు బయటకు వేయనివ్వకుండా చూసేందుకు చంద్రబాబు నాయుడు సర్కారుకు సమయం సరిపోవటంలేదన్నారు.అక్రమ కేసులు పెట్టి ప్రజలను, నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. బాపట్ల సమన్వయకర్త కోన రఘుపతి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక,ప్రజలకు సమాధనం చెప్పుకోలేని దైనందిన పరిస్థితిలో ఉందని చంద్రబాబు నాయుడు, ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే గట్టిగా నిలదీస్తానని చెప్పిన పవన్ కళ్యాణ్ ఇతర రాష్ట్రాలు పట్టుకుని తిరుగుతున్నారన్నారు.ఈ సమావేశంలో వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు,పర్చూరు నియోకవర్గ సమన్వయకర్త గాదె మధుసూధన రెడ్డి,చీరాల సమన్వయకర్త కరణం వెంకటేష్ బాబు,అద్దంకి సమన్వయకర్త పాన్నెం చిన్నహనిమిరెడ్డి,పార్టీ నాయకులు వరికూటి అమృతపాణి,తూమాటి మాధవరావు, నాయకులు కాగిత సుధీర్ బాబు,మరుప్రోలు ఏడుకొండలరెడ్డి,కొక్కిలిగడ్డ చెంచయ్య,మేరుగ చందనాగ్,దొంతిబోయిన సీతారామిరెడ్డి,జయభరత్ రెడ్డి,సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఎల్‌బి ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై2, ప్రభాతవార్త: వర్సిటీ పరిధిలో 3ఏళ్ళ ఎల్‌ఎల్‌బి కోర్సు 2/3 3వ సెమిస్టర్, 5ఏళ్ళ ఎల్‌ఎల్‌బి 4/5 3వ, 7వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సిఇ ఆలపాటి శివప్రసాద రావు విడుదల చేశారు. ఫలితాలకు సంబందించి రీవాల్యుయేషన్‌కు ఈనెల 8వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.2070, జిరాక్స్ కాపీలకు రూ.2190లను చెల్లించి దరఖాస్తులను 9వ తేదీలోగా కోఆర్డినేటర్ కార్యాలయానికి అందేలా పంపాలని సూచించారు.

# ఏఎన్‌యులో విజిలెన్స్ కలకలం

- సివిల్ పనులు, అకడమిక్స్ కార్యకలాపాలపై వివరాల సేకరణ
- ఇంజనీరింగ్ సెక్షన్, పరీక్షా భవన్‌లో పలు రికార్డుల తనిఖీలు!

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై2, ప్రభాతవార్త:** వర్సిటీలో విజిలెన్స్ విచారణ కలకలం రేపుతోంది. మంగళవారం పలువురు అధికారులు బృందాలుగా ఏర్పడి పలు విభాగాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా పరీక్షా భవన్‌లో బియిడి పరీక్షలకు సంబందించి ప్రశ్నాపత్రాల





రూపకల్పన, పరీక్షల నిర్వహణ, అబ్జర్వర్‌ల నియామకం, స్వాడ్ బృందాల నియామకంలో ఎవరెవరు అర్హులు, గడిచిన కొంతకాలంగా ఎంతమంది స్క్వాడ్, అబ్జర్వర్ విధులకు వెళ్తున్నారు.. ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ, పేపర్ లీకేజికి దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు. పరీక్షల నిర్వహణలో వస్తున్న విమర్శలపై విజిలెన్స్ విచారణ చర్చనీయంశంగా మారింది. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసినట్లు సమాచారం. అలాగే ఇంజనీరింగ్ విభాగానికి వెళ్ళి సివిల్ పనులు, వాటికి అనుమతులు, బిల్లుల చెల్లింపులు, అకౌంట్స్ రికార్డులు వంటి దస్త్రాలను పరిశీలించారు. విజిలెన్స్ విచారణ జరుగుతున్న సమయంలో కొందరు ఉద్యోగులు సీట్లు వదిలి బయటకు వెళ్లినట్లు సమాచారం.

# కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి,సంక్షేమం

ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ,జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన

**వినుకొండ,జులై2,ప్రభాతవార్త:** గత వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షేమం కుంటుపడటమే కాకుండా రాష్ట్రం గాడితప్పితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళల్లో నడిస్తున్నారని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం శావల్యాపురం మండలం కనమర్లపూడి గ్రామంలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావుతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అమలు చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. పాలనపై ప్రజలను అభిప్రాయాలను ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం పూర్తిగా నాశనం అయిందని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది సమయంలో ఇచ్చిన హామీల మేరకు చాలా వరకు అమలు చేస్తున్నామన్నారు. ఏడాది పాలనలో పింఛన్లు పెంపు,తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండరు పథకాలు అమలు చేయడం



జరిగిందన్నారు. త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ, ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇతరిత్రా పథకాలన్నింటిని సీఎం చంద్రబాబు అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. కూటమి పాలనకు వస్తున్న ప్రజా మద్దతును ఓర్వలేని మాజీ సీఎం జగన్‌రెడ్డి తప్పుడు ప్రచారాలకు తెరతీస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కార్యక్రమంలో పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి : అంబటి రాంబాబు



**పొన్నూరు, జులై 2,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు పొన్నూరు నాయకులకు సూచించారు. తాడేపల్లిలో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపు నిచ్చారు. అంబటి రాంబాబును కలిసినవారిలో మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్, జిల్లా ఉపాధ్యక్షురాలు డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, మండల పార్టీ అధ్యక్షుడు చింతలపూడి మురళీకృష్ణ తదితరులున్నారు.

## ప్రభుత్వశాఖలలో విధులు నిర్వహించే కార్మికులకు వేతనాల పెంపు : పల్నాడు కలెక్టర్

**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని ప్రభుత్వశాఖలలో నాన్ మస్టర్ రోల్ విధానంలో పని చేసే కార్మికుల వేతనాల పెంపుదలకు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆమోద ముద్ర వేశారు. 2025 -26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కార్మికుల వేతనం రోజుకు రూ.864ల నుండి రూ.899లకు పెంచారు. అదే విధంగా పాక్షిక నైపుణ్య కార్మికుల వేతనం రూ.742లకు, నైపుణ్యం లేని కార్మికుల వేతనం రూ.619లకు పెంచారు. జిల్లాలో తాత్కాలిక అవసరాల కోసం ఆయా ప్రభుత్వశాఖలలో రోజువారీ విధులు నిర్వహించే కార్మికులకు ఈ వేతనాలు అమలు చేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశాలిచ్చారు. సమావేశంలో జిల్లాస్థాయి



నాన్‌మస్టర్ రోల్ వేతనాల స్థిరీకరణ సమావేశంలో కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, సిపిఓ శ్రీనివాస్, డిఈవో చంద్ర కళ, సాగర్ ఎస్.ఈ. కృష్ణమోహన్ పాల్గొన్నారు.

**పంటల భీమా పథకాలపై పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్**

రైతుల ప్రయోజనార్ధం పంటల భీమా పథకాల వివరాలను తెలియజేసే పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆవిష్కరించారు. ప్రధానమంత్రి ఫసల్ భీమాయోజన, వాతావరణ ఆధారిత పంట భీమా పథకం, పత్తి పంటకు సంబంధించిన పథకాలు, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా అమలు చేస్తున్న పథకాలను పోస్టర్ ద్వారా తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. రైతులందరూ ఈ పథకాల ప్రయోజనాలను పొందాలన్నారు. వివిధ మార్గాల ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అనుకోని నష్టాల నుండి పంటలను కాపాడుకోవాలని, ప్రభుత్వ సహాయం పొందాలని కలెక్టర్ అరుణ్‌బాబు తెలియజేశారు.

## రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలుచేస్తాం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జులై2,ప్రభాతవార్త: నియోజకవర్గంలో మొట్టమొదటిగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పట్టణంలో 13,14,17 వార్డులలో బుధవారం సాయంత్రం పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొని ప్రజలతో మమేక మయ్యారు. ప్రత్తిపాటి ఆయా వార్డులలో ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం రాబోయే రోజులలో



మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలుచేస్తామని ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మీకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వృద్ధులను కలుసుకొని మాట్లాడుతూ ఫించన్లు సక్రమంగా అందుతున్నాయా అని అడుగగా 1వ తారీఖు రోజునే తీసుకుంటున్నామని వారు బదులిచ్చారు. నెలవారీ వృద్ధాప్య ఫించన్లు, తల్లికి వందనం వంటి పథకాలు అందుతున్నాయా అని మహిళలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆగస్టులో అమలుచేయనున్న ఉచిత బస్‌ప్రయాణం, మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లు పంపిణీ వంటి కార్యక్రమాలపై సుపరిపాలన కార్యక్రమంలో ప్రత్తిపాటి ప్రజలకు అవగాహన కల్పించారు. కూటమి ప్రభుత్వం మంచి పథకాలు అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు బురదచల్లే ప్రయత్నాలు చేస్తున్నాయని ప్రత్తిపాటి విమర్శించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనను రాక్షసపాలనగా ప్రత్తిపాటి అభివర్ణించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీకి చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీస్థాయిలో పాల్గొన్నారు. ప్రత్తిపాటికి ఆయా వార్డులలో మహిళలు, యువకులు ఘనస్వాగతం పలికారు.

## సూర్య ఘర్ పథకం నమోదు పెంచాలి : బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల,జులై02,ప్రభాతవార్త:** సూర్య ఘర్ పథకం నమోదు పెంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. సూర్య ఘర్ పథకం, పారిశుద్ధ్య కార్యక్రమాల అమలుపై మండల స్థాయి అధికారులతో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రజలందరికీ సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్ అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ పథకం ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలను విస్తృతంగా చైతన్య పరచాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల నమోదు, రుణ సదుపాయం, యూనిట్ రౌండింగ్ పై సెర్ప్, మెప్మా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణతోనే పురోగతి సాధ్యమన్నారు. చుండూరు, చీరాల, చినగంజాం మండలాల్లో సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి సాధించడంపై కలెక్టర్ అభినందించారు. కొరిశపాడు, యద్దనపూడి మండలాలలో పురోగతి తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు సమన్వయంతో పనిచేయడం లేదా అంటూ నిలదీశారు. బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. యూనిట్లు వేగంగా గ్రౌండింగ్ అయ్యేలా ఎంపీడీవోలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారుల వెంట చెత్త లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.నిబంధనల ప్రకారం కాకుండా చెత్తను ఇష్టం వచ్చినట్లు డంపు చేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చెత్తను కాల్చడం, రహదారుల వెంట చెత్తను డంప్ చేయడం సరైనది కాదన్నారు. నిబంధనల ప్రకారం చెత్త సంపద కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలన్నారు.తడి, పొడి చెత్త విభజించడం ప్రతి ఇంటి వద్ద నుంచే జరిగేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.భూమిలో కుళ్లిపోయే చెత్తను వేరుగా, గాజు, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి చెత్త నుంచి సంపద సృష్టించే



ప్రక్రియ చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రక్షాళన జరగాలన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని, నిబంధనల ప్రకారం చెత్తను తొలగిస్తూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు.నిర్లిప్తంగా వ్యవహరిస్తే వారిపై క్రమ శిక్షణ చర్యలు ఉంటాయన్నారు.ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఈఓపిఆర్డీలు, సెర్ప్, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీటి పారుదలకు ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలి : మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 2,ప్రభాతవార్త :** వర్షాకాలం డీ సిల్టింగ్ పనుల్లో ఎటువంటి జాప్యం ఉండకూడదని,డెంటల్ కళాశాల వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను,సిల్ట్‌ను చూసి త్వరగా పూర్తి చేసి మురుగునీటి పారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన బుధవారం ప్రకాశం బ్యారేజి నుండి రామవరప్పాడు రింగ్ వరకు,ఏలూరు రోడ్లులలో పారిశుధ్య నిర్వహణ,కృష్ణలంక, రాణీగారితోట, ఈఎస్ఐ హాస్పటల్ రోడ్డు,డెంటల్ కళాశాల రోడ్డు పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి అలసత్వం ఉండరాదని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం కృష్ణలంక,రాణీగారి తోటలో ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. ఆహారంలో నాణ్యత, సమయ పాలన,పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా నోడల్ ఆఫీసర్లు



ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు,బయాలజిస్ట్ కామేశ్వరరావు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సుపరిపాలనలో తొలి అడుగు

**తిరువూరు, జులై 2, ప్రభాతవార్త :** తిరువూరు పట్టణంలోని 10 11 13 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొమ్మసాని ఉమా మహేష్ మరియు కౌన్సిలర్లు బుధవారం పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను



వివరించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కూటమి ప్రభుత్వానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొలికపోగు నిర్మల కౌన్సిలర్ కాకర్లమూడి సుందర్‌కుమార్ మరియు తెదేపా సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 5న 'టిక్ టాక్ చేద్దామా' విడుదల



మాస్ బంక్ మూవీస్ పతాకంపై కొండా వెంకట రాజేంద్ర, మనిషా జష్నాని, సుస్మిత అనాలా, సాంచిరాయ్ హీరో హీరోయిన్లుగా లక్ష్మీ గణేష్, వెంకట రాజేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కొండా వెంకట రాజేంద్ర హీరోగా నటించడమే కాకుండా ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారు. లోపలికి రా చెప్తా చిత్రం ఈ నెల 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కాబోతోంది. తాజాగా ఈ సినిమా నుంచి నాలుగవ పాట టిక్ టాక్ చేద్దామా..ను యంగ్ టాలెంటెడ్ హీరో శ్రీ విష్ణు చేతుల మీదుగా రిలీజ్ చేశారు. టిక్ టాక్ చేద్దామా.. పాట ఈ సినిమాకు ఆకర్షణ కాబోతోంది. టైటిల్ అనౌన్స్ మెంట్ నుంచే లోపలికి రా చెప్తా సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన ప్రతి కంటెంట్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. మ్యూజిక్ డైరెక్టర్ దేవ్ జాండ్ కంపోజ్ చేసిన పాటలన్నీ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. రీసెంట్ గా ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన లోపలికి రా చెప్తా ట్రైలర్‌ను ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. హారర్ కామెడీ జానర్‌లో ఈ సినిమా ఓ కొత్త ట్రెండ్ క్రియేట్ చేస్తుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ నెల 5న థియేటర్స్‌లోకి గ్రాండ్ రిలీజ్ కు వస్తున్న లోపలికి రా చెప్తా సినిమా విజయంపై మూవీ టీమ్ పూర్తి నమ్మకంతో ఉన్నారు. నటీనటులు: కొండా వెంకట రాజేంద్ర, మనీషా జష్నాని, సుస్మిత ఆనాల, సాంచిరాయ్, అజయ్ కార్తీక్, ప్రవీణ్ కటారి, రమేష్ కైగూరి, వాణి ఐడా, తదితరులు టెక్నికల్ టీమ్: మ్యూజిక్: దేవ్ జాండ్ డిఓపి: రేవంత్ లేవాక, అరవింద్ గణేష్, ఎడిటర్: వంశీ, పి ఆర్ ఓ: బి. వీరబాబు ప్రొడ్యూసర్స్: లక్ష్మీ గణేష్ చేదెళ్ళ, కొండ వెంకట రాజేంద్ర కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: కొండా వెంకట రాజేంద్ర.

సరికొత్త హారర్ కామెడీ మూవీగా ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. లోపలికి రా చెప్తా సినిమా. ఈ చిత్రాన్ని

# లాంఛనంగా 'ప్రొడక్షన్ నం.2' షురూ

పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ మీద ప్రొడక్షన్ నెం.2గా నిహారిక కొణిదెల నిర్మిస్తున్న చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించనున్నారు. ఈ చిత్రానికి కథను మానస శర్మ అందించగా, స్క్రీన్ ప్లే, డైలాగ్స్‌ను మానస శర్మ, మహేష్ ఉప్పాల అందించారు. ఈ మూవీకి మన్యం రమేష్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాల్ని బుధవారం నాడు అన్నపూర్ణ స్టూడియోస్ గ్లాస్ హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సినిమా ప్రారంభోత్సవ వేడుకకు ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్, కళ్యాణ్ శంకర్, మల్లిది వశిష్ట వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఇక ముహూర్తపు సన్నివేశానికి నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టగా, వశిష్ట కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి సన్నివేశానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి సంబంధించిన రెగ్యులర్ షూటింగ్ జూలై 15 నుంచి హైదరాబాద్, పరిసర ప్రాంతాల్లో జరగనుంది. ఫ్యాంటసీ, కామెడీ జోనర్ తెరకెక్కనున్న ఈ మూవీకి అనుదీప్ దేవ్ సంగీతాన్ని అందిస్తుండగా, అన్వర్ అలీ ఎడిటర్‌గా పని చేయనున్నారు. రాజు ఎదురోలు సినిమాటోగ్రఫర్‌గా, పుల్లా విష్ణు వర్దన్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, యాక్షన్ కొరియోగ్రఫీగా విజయ్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన ఇతర విషయాల్ని ప్రకటించనున్నారు. నటీనటులు: సంగీత్ శోభన్, నయన్ సారిక, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్



శీను, సుఖ్వీందర్ సింగ్, అరుణ భిక్షు, రమణ భార్గవ్, వాసు ఇంటూరి, రోహిణి(జబర్దస్త్), రోహన్. సాంకేతిక బృందం: బ్యానర్ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, కథ మానస శర్మ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్: మానస శర్మ మహేష్ ఉప్పాల, ప్రొడ్యూసర్: నిహారిక కొణిదెల, దర్శకత్వం: మానస శర్మ, మ్యూజిక్: అనుదీప్ దేవ్, సినిమాటోగ్రాఫర్: రాజు ఎదురోలు, యాక్షన్ కొరియోగ్రాఫర్: విజయ్, ఎడిటర్: అన్వర్ అలీ, ప్రొడక్షన్ డిజైనర్: రామాంజనేయులు, ఆర్ట్ డైరెక్టర్: పుల్లా విష్ణు వర్ధన్, కాస్ట్యూమ్ డిజైనర్: సంధ్య సబ్బావరపు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: మన్యం రమేష్, ఈవెంట్ పార్టనర్: యు వి మీడియా, డిజిటల్ మార్కెటింగ్: టికెట్ ఫ్యాక్టరీ, పి.ఆర్.ఓ: సురేంద్ర కుమార్ నాయుడు, ఫణి కందుకూరి (బియాండ్ మీడియా).

# 'వార్2' ప్రమోషన్లకు యష్ రాజ్ ఫిల్మ్స్ న్యూ స్ట్రాటెజీ..

వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ సినిమాలను యష్ రాజ్ ఫిల్మ్స్ ఎప్పుడూ కూడా ప్రత్యేకంగా ప్రమోట్ చేస్తుంటాయి. ఈ మేరకు వైఆర్ఎఫ్ ప్రత్యేకమైన వ్యూహాలను అమలు చేస్తుంటుంది. వార్ 2లో హృతిక్ రోషన్, ఎన్టీఆర్ తొలిసారిగా తెరపైకి కలిసి రాబోతోన్నారు. ఈ క్రమంలో వైఆర్ఎఫ్ ప్రమోషన్ల విషయంలో మరింత జాగ్రత్తగా ఉంటోంది. ఇద్దరితో సపరేట్‌గా ప్రమోషన్స్ చేయించాలని టీం భావిస్తోంది. హృతిక్, ఎన్టీఆర్ కలిసి వార్ 2ని ప్రమోట్ చేయరు. ఏ ఈవెంట్‌లో గానీ ఈ ఇద్దరూ కలిసి కనిపించరు. అసలు వార్ 2 చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ ఆ ఇద్దరు. అలాంటిది ఆ ఇద్దరినీ ఒకేసారి చూడాలంటే అది తెరపైనే చూడాలి. అంతే గానీ ప్రమోషన్స్‌లో ఏ ఒక్క చోట కూడా ఈ



ఇద్దరూ కలిసి కనిపించరు. నేరుగా తెరపైనే ఆ ఇద్దరినీ ఒకే సారి చూస్తేనే ఆ థ్రిల్ ఉంటుంద్ది అని యష్ రాజ్ ఫిల్మ్స్ టీం అనుకుంటోందని ఓ సీనియర్ ట్రేడ్ అనలిస్ట్ చెప్పుకొచ్చారు. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ ఎప్పుడూ కూడా తమ సినిమాలను ప్రత్యేకంగా ప్రమోట్ చేస్తుంటుంది. వార్ విషయంలోనూ ఇలాంటి ఓ స్ట్రాటజీనే ఫాలో అయింది. సినిమా రిలీజ్‌కు ముందు ఎక్కడా కూడా ఇంటర్వ్యూలు ఇవ్వలేదు. హీరోలిద్దరూ కలిసి కనిపించలేదు. వార్ సక్సెస్ సెలెబ్రేషన్స్‌లోనే హీరోలిద్దరూ కనిపించారు. పఠాన్ విషయంలో షారుఖ్ ఖాన్ ఇదే పద్ధతిని ఫాలో అయ్యారు.

# 'ప్రేమిస్తున్నా' ఫస్ట్ లుక్



వరలక్ష్మి పప్పుల ప్రజెన్స్‌లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమా ప్రేమిస్తున్నా. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్, ఫస్ట్ సాంగ్‌ను చిత్ర యూనిట్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకులు భీమ్స్, దర్శకులు అశోక్.జి, అనుదీప్ కె.వి, భాను బోగవరుపు, కాసర్ల శ్యామ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐబిఎమ్ మెగా మ్యూజిక్ ఆడియో కంపెనీను లాంచ్ చెయ్యడం విశేషం. ఈ సందర్భంగా నిర్మాత కనకదుర్గారావు పప్పుల మాట్లాడుతూ, అన్ని ప్రేమకథల్లోనూ ప్రేమ ఉంటుంది, కానీ ఈ ప్రేమకథలో ఆకాశమంత ప్రేమ అనంతమైన ప్రేమ ఉంటుంది, లవ్‌లో ఇదివరకు ఎవ్వరూ టచ్ చెయ్యని ఒక డిఫరెంట్ పాయింట్‌తో ప్రేమిస్తున్నా సినిమాను తెరకెక్కించారు దర్శకుడు భాను. యంగ్ జనరేషన్ మళ్ళీ మళ్ళీ చూడాలనుకునే అనేక ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండబోతున్నాయి. ఈ చిత్రం నుండి అరెరె సాంగ్‌ను భీమ్స్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. సుద్దాల అశోక్ తేజ అద్భుతంగా రాశారు, అనురాగ్ కులకర్ణి ఈ పాటను తనదైన శైలిలో పాడడం జరిగింది, సిద్ధార్థ్ సాలూర్ మంచి సంగీతం అందించారని తెలిపారు. దర్శకుడు భాను మాట్లాడుతూ, ఎన్నో చిత్రాల్లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించిన సాత్విక్ వర్మ ప్రేమిస్తున్నా సినిమాతో హీరోగా లాంచ్ అవుతున్నారు. అలాగే తెలుగమ్మాయి ప్రీతి నేహా హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. ఇద్దరూ పోటీపడి బాగా నటించారు. నిర్మాత కనకదుర్గారావు సినిమాను ప్రేమించే మంచి టేస్ట్ ఉన్న మనిషి, మమ్మల్ని నమ్మి ఈ సినిమాను ముందుకు తీసుకొని వెళ్లారు. మంచి లవ్ స్టోరీతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాము. ప్రేమిస్తున్నా అందరికి కనెక్ట్ అయ్యే సినిమా అవుతుందని తెలిపరు. సాలూరి రాజేశ్వర రావు కుటుంబం నుండి వస్తోన్న సిద్ధార్థ్ సాలూరి ఈ సినిమాకు అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. ఇదొక మ్యూజికల్ లవ్ స్టోరీ కాబోతోంది. భాస్కర్ శ్యామల ఈ సినిమాకు తనదైన స్టైల్‌లో సినిమాటోగ్రఫీ అందించారు, అనిల్ కుమార్ అచ్చు గట్ల ఈ సినిమాకు ఆలోచింప జేసే విధంగా సంభాషణలు రాయడం జరిగింది, ఈ సినిమాకు నిర్వహణ మర్రి రవికుమార్, ఎడిటర్ శిరీష్ ప్రసాద్. సంగీతమే ప్రధానంగా సాగే ఈ ప్రేమకథలో వచ్చే సన్నివేశాలు చాలా ఆసక్తికరంగా, నెక్స్ట్ ఏం జరుగుతుందో అనే సస్పెన్స్‌తో దర్శకుడు భాను రూపొందించారు.

# 'శశివదనే'లో కోమలి ప్రసాద్ హీరోయిన్

కోమలి ప్రసాద్ నటిగా తెలుగు తెరపై తనకు వచ్చి అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటూ మంచి నటిగా పేరు సంపాదించుకున్నారు. ఇక త్వరలోనే శశివదనే చిత్రంతో తెరపైకి రాబోతోన్నారు. ఈలోపు కోమలి ప్రసాద్ మీద సోషల్ మీడియా, మీడియాలో ఓ అసత్య ప్రచారం మొదలైంది. యాక్టింగ్ కెరీర్‌ను వదిలి పెట్టారని, డాక్టర్ వృత్తిలోకి వెళ్లారని కోమలి ప్రసాద్ మీద రూమర్లు క్రియేట్ చేశారు. దీంతో ఈ వార్తల్ని ఖండిస్తూ కోమలి ప్రసాద్ సోషల్ మీడియాలో పోస్ట్ వేశారు. అందరికీ నమస్కారం. నేను డాక్టర్ అయ్యానని, నటనకు పూర్తిగా దూరం అయ్యానంటూ అసత్య ప్రచారాలు, తప్పుదోవ పట్టించే వార్తల్ని ప్రచురిస్తున్నారు. ప్రముఖ మీడియా సంస్థలు కూడా ఈ రూమర్లను నిజం అన్నట్టుగా ప్రచారం చేస్తున్నాయి. కానీ ఇందులో



ఎలాంటి నిజం లేదని అందరికీ స్పష్టంగా తెలియజేయాలని అనుకుంటున్నాను. ఎన్నో కష్టాలు ఎదుర్కొని, ఎంతో కష్టపడి ఇప్పటి వరకు సినిమాల్లో కెరీర్‌ను కొనసాగిస్తూ ఈ స్థాయి వరకు వచ్చాను. ఆ శివుని ఆశీస్సులతో నా కెరీర్‌ను ముందుకు సాగిస్తున్నాను. నాలో, నా శ్రేయోభిలాషులలో అనవసరమైన ఆందోళనలను రేకెత్తించేలా ఈ రూమర్లను ప్రచారం చేస్తున్నారు. ఇలా తప్పుదారి పట్టించే సమాచారం వ్యాప్తి చెందకూడదని నేను కోరుకుంటున్నాను. అందుకే ఈ స్పష్టతనిస్తూ పోస్ట్ వేస్తున్నాను. ఆ విధే నన్ను ఈ మార్గంలోకి తీసుకు వచ్చిందని నేను భావిస్తుంటాను. చివరి శ్వాస వరకు నటిగా నా బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాను. ఈ ప్రయాణంలో నా వెన్నంటే ఉన్న నా శ్రేయోభిలాషులందరికీ, నా కంటే నన్ను ఎక్కువగా నమ్మిన వారందరికీ ధన్యవాదాలు. నేను ప్రస్తుతం నా స్క్రిప్టులను జాగ్రత్తగా ఎంచుకుంటున్నాను.





# 'హిరణ్యకశిపు' ప్రోమో రిలీజ్

పాన్ ఇండియా నిర్మాణ సంస్థ హోంబాలే ఫిల్మ్స్ క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ప్రతిష్టాత్మకమైన, సెన్సేషనల్ వెంచర్ మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ (విఎఫ్ఎక్స్) కోసం



చేతులు కలిపింది. ఈ విజనరీ యానిమేటెడ్ ఫ్రాంచైజీ విష్ణువు దశ అవతారాల పురాణ గాథను జీవం పోస్తుంది. ఇది అత్యాధునిక యానిమేషన్, భారతీయ పురాణాల బెస్ట్ కంటెంట్‌లో ఇంతకు ముందు ఎన్నడూ ప్రయత్నించని సినిమాటిక్ స్కేల్‌తో అలరించబోతోంది. దర్శకుడు అశ్విన్ కుమార్ దర్శకత్వంలో శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్ నిర్మాతలు నిర్మిస్తున్న మహావతార్ నరసింహ, మొదటి భాగం జూలై 25, 2025న ఐదు ప్రధాన భారతీయ భాషలలో అత్యాధునిక 3డి ఫార్మాట్‌లో విడుదల కానుంది. తాజాగా విడుదలైన ప్రోమో ప్రపంచాన్ని గందరగోళంలోకి నెట్టే ప్రమాదం ఉన్న హిరణ్యకశిపును పరిచయం చేస్తుంది. కళ్ళు చెదిరే విజువల్స్, అద్భుతమైన సంగీతం, కాలాన్ని ప్రతిధ్వనించే పౌరాణిక వైభవంతో ఈ ప్రోమో అధర్మం రాజ్యమేలుతున్న యుగం యొక్క తీవ్రతను ప్రజెంట్ చేస్తోంది. అత్యాధునిక విఎఫ్ఎక్స్, 3డి విజువల్స్, పవర్ ఫుల్ బీజీఎంతో, మహావతార్ నరసింహ భారతీయ సినిమాలో పౌరాణిక కథ చెప్పే స్కేల్‌ని రీడిఫైన్ చేస్తోంది. ఇది డివైన్ యూనివర్స్, విష్ణువు దశ అవతారాల అద్భుతంగా ప్రజెంట్ చేస్తోంది.

# 'తమ్ముడు'లో పవర్‌ఫుల్ వుమెన్ క్యారెక్టర్స్

సంక్రాంతికి వస్తున్నాం బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ తమ్ముడు. నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తమ్ముడు సినిమా ఈ నెల 4న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్‌తో పాటు రత్న క్యారెక్టర్‌లో నటించిన తన ఎక్సిపీరియన్స్ తెలిపారు హీరోయిన్ సప్తమి గౌడ. కాంతార సినిమా తర్వాత దర్శకుడు శ్రీరామ్ వేణు దగ్గర నుంచి తమ్ముడు మూవీ కోసం కాల్ వచ్చింది. హైదరాబాద్ వచ్చి లుక్ టెస్ట్ ఇచ్చాను. లుక్ టెస్ట్‌లో ఓకే అయ్యాక, డైలాగ్ వెర్షన్ చెప్పారు. అప్పటికే రత్న క్యారెక్టర్ గురించి కంప్లీట్‌గా స్క్రిప్ట్ ఉంది. హార్స్ రైడింగ్ నేర్చుకోమని చెప్పారు. అరకులో షూటింగ్ చేశాం. నితిన్ భుజానికి గాయం వల్ల షూటింగ్ కొంత ఆలస్యమైంది. తమ్ముడు మూవీకి వర్క్ చేయడం మంచి ఎక్సిపీరియన్స్ ఇచ్చింది. అంబరగొడుగు అనే ఊరిలో ఉండే రత్న అనే అమ్మాయి క్యారెక్టర్ నాది. తను పవన్ కల్యాణ్ అభిమాని. నా క్యారెక్టర్ కు ఒక డిఫరెంట్ లవ్ స్టోరీ కూడా ఉంటుంది. కాంతారతో చూస్తే లుక్ వైజ్ నా క్యారెక్టర్ ఒకేలా ఉంది అనిపించవచ్చు కానీ



హీరోయిన్ సప్తమి గౌడ

క్యారెక్టర్‌గా చూస్తే పూర్తిగా భిన్నమైనది. తమ్ముడు కాస్త సీరియస్ సబ్జెక్ట్..ఇందులో నా క్యారెక్టర్ ద్వారా ఫన్ క్రియేట్ అవుతుంది. లయ, నితిన్ కొన్ని పరిస్థితుల్లో అంబరగొడుగు అనే ఊరికి వస్తారు. వారి జర్నీలో రత్న ఎలా భాగమైంది అనేది ఆసక్తికరంగా ఉంటుంది. నితిన్, లయ ఉన్న సిచ్యువేషన్ తెలియకుండా వారితో నా తరహాలో జోవియల్‌గా ఉంటాను. అది ఆడియెన్స్‌కు హ్యూమర్‌ఇస్తుంది. రత్న రేడియో జాకీ కాదు. తను పాత్ర ఎలా ఉంటుందో మూవీలో చూడాలి. కొండలు, గుట్టల్లాంటి ప్రాంతంలో హార్స్ రైడింగ్ చేయాల్సి వచ్చింది. రోజూ మూడు, నాలుగు గంటలు హార్స్ రైడింగ్ చేయడంతో ఇబ్బందిపడ్డాను. కానీ ఆ సన్నివేశాలన్నీ బాగా వచ్చాయనే సంతృప్తి ఉంది.పవన్ కల్యాణ్ తమ్ముడు సినిమా గురించి నాకు ఐడియా ఉంది. వేణు చెప్పారు. ఆ సినిమాతో పవన్ ఎంత పెద్ద సక్సెస్ ఇచ్చారో మనందరికీ తెలుసు. నేను కంప్లీట్ మూవీ చూడలేదు. మా మూవీ రిలీజ్ లోపు పవన్ తమ్ముడు మూవీ చూస్తాను.

# 'సోలోబాయ్' ప్రీరిలీజ్

సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై శ్రీమతి వినాద్రి, బేబీ నేహా శ్రీ సమర్పణలో సెవెన్ హిల్స్ సతీష్ నిర్మాతగా నవీన్ కుమార్ దర్శకత్వంలో జులై 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సోలో బాయ్. బిగ్ బాస్ సీజన్ 7 ఫేమ్ గౌతం కృష్ణ హీరోగా రమ్య పసుపులేటి, శ్వేత అవస్థి హీరోయిన్లుగా నటిస్తూ అనిత చౌదరి, పోసాని కృష్ణ మురళి, అరుణ్ కుమార్, భద్రం, షఫీ, ఆర్కే మామ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించనున్నారు. త్రిలోక్ సిద్దు ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా ప్రవీణ్ పూడి ఎడిటింగ్ చేశారు. జుడా సంధ్య ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. జులై 4వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వివి వినాయక్ ముఖ్య అతిథిగా హాజరు కాగా రఘు కుంచే, కేఎల్ దామోదర్ ప్రసాద్, ప్రసన్నకుమార్ తదితరులు హాజరై సోలో బాయ్ చిత్ర రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్ సక్సెస్ చేశారు. ఈ సందర్భంగా వివి వినాయక్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ఈ చిత్ర నిర్మాత సతీష్ ఒక దర్శకునిగా ఇండస్ట్రీకి వచ్చి బట్టల రామస్వామి బయోపిక్ ద్వారా నిర్మాతగా మారారు. చాలా సాధారణ స్థాయి నుండి ఈరోజు నిర్మాతగా మారడానికి ఎంతో కష్టపడి సతీష్ ఇక్కడ వరకు వచ్చారు. ఈ చిత్రంలో నటించిన గౌతమ్ కృష్ణకు మంచి భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను. అలాగే చిత్ర బృందం అందరికీ ఆల్ ద బెస్ట్. ఈ సినిమా మంచి విజయం సాధించి సతీష్ ప్రయాణానికి తోడ్పడాలని కోరుకుంటున్నాను అన్నారు. రఘు కుంచే మాట్లాడుతూ, చిత్ర ఈవెంట్‌కు వచ్చిన అందరికీ నమస్కారం. నిర్మాత సతీష్ నాకు ఎంతోకాలంగా పరిచయంఉన్నారు. దర్శకుడుకావాలని వచ్చి నిర్మాతఅయ్యారు. ఆయన ఓటిటి ద్వారా విడుదల చేసిన బట్టల రామస్వామి బయోపిక్ ఎంతో మంచి విజయాన్ని సాధించింది. ఆ తర్వాత ఆర్పి పట్నా యక్ గారితో కలిసి చేసిన కాఫీ విత్ ఎ కిల్లర్ ఎంతో పాపులర్ అయింది. ఇప్పుడు సోలో బాయ్ ద్వారా వెండితెర పైకి రానున్నారు. ఈ సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. చిత్ర బృందం అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమాలు అందరూ ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నాను అన్నారు. కె ఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, నాకు ఈరోజే సతీష్ దర్శకుడు కావాలని వచ్చి నిర్మాత వేయాలని తెలిసింది. ఇటువంటిది వినడం ఇదే మొదటిసారి. ప్యాషన్‌తో వచ్చి సినిమాలు చేసే అతి తక్కువ మందిలో సతీష్ ఒకరు.



## విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ పరిశోధన పట్ల అంకితభావంతో చదువుకోవాలి

**నరసరావుపేట టౌన్, జూన్ 2 ప్రభాతవార్త:** ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు వీడ్కోలు



కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ముఖ్యఅతిథిగా వైస్ ఛాన్సలర్ కె.ఎస్.జగన్నాధరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ పరిశోధన పట్ల అంకితభావంతో చదువుకోవాలన్నారు. భారతదేశంలో అనేక రకాలైన ఫార్మా పరిశోధనలు జరుగుతున్నట్లు తెలిపారు. వాటికి అనుగుణంగా విద్యార్థులు తమ ఆలోచనలను మెరుగుపరచు కోవాలన్నారు. దేశ పురోగతిలో విద్యార్థులదే ముఖ్య పాత్ర అని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను ఒమ్ము చేయవద్దని సూచించారు. లక్ష్యం ఏర్పాటు చేసుకోవడంతో పాటు అందుకు అనుగుణంగా క్రమశిక్షణతో దానిని చేరుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మల్లికార్జున, పి.భార్గవ భూషణ్‌రావు, కె.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

**నరసరావుపేట టౌన్, జూన్ 2 ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున యూనివర్శిటీ విడుదల చేసిన పిజీ ఫలితాల్లో కృష్ణవేణి విద్యార్థులు మంచి ప్రతిభను చూపారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఎంబిఏ, ఎంసిఏ ఫస్ట్ సెమ్ ఫలితాలలో ఎంసిఏ గ్రూప్‌లో 94 శాతం, ఎంబిఏ గ్రూపులో 80 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంబిఏలో ఎం.రాణి 545 మార్కులు, ఎస్.శ్రీలక్ష్మి 532 మార్కులు, భావన 529 మార్కులను అత్యధికంగా 700 మార్కులకు సాధించారన్నారు. అదే విధంగా ఎంసిఏలో 750 మార్కులకు గాను ఎస్.కె.రేష్మా 655 మార్కులు, అఖిలభారతీ 654 మార్కులు, అనూష 631 మార్కులను సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుతో పాటు డాక్టర్ యోగేశ్వరరావు, టి.సురేఖ, సర్దార్ విద్యార్థులను అభినందించారు.

## ఏపిపి సురేష్‌కు అభినందనలు తెలిపిన ప్రముఖులు

**నరసరావుపేట టౌన్, జూన్ 2 ప్రభాతవార్త :** నరసరావుపేట న్యాయస్థానంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన గూండాల సురేష్‌కు బిసి సంక్షేమ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు. స్థానిక బార్ అసోసియేషన్ భవనంలో బుధవారం నూతనంగా ఏపిపిగా బాధ్యతలు స్వీకరించిన సురేష్‌ను ఘనంగా సత్కరించారు. సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ అనేక సామాజిక ఉద్యమాలలో ఆయన భాగమయ్యారని తెలిపారు. పేద, మధ్యతరగతి సమస్యల పక్షాన నిలిచి న్యాయవాద వృత్తికి వన్నె తెచ్చారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆశీస్సులతో ఏపిపిగా అవకాశం రావడం సంతోషంగా ఉందని బాదుగున్నల శ్రీను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలాజీ, విశ్వేశ్వరరావు, సాంబశివరావు, బోసుబాబు, గోపి, చల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడులు చెల్లించుకున్న తెలుగు మహిళలు

**సత్తెనపల్లి, జూలై 2 ప్రభాతవార్త :** సాగర్‌లోని సాగర్‌మాత వద్ద బుధవారం



తెలుగు మహిళలు మొక్కుబడులు చెల్లించుకున్నారు. సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన తెలుగుమహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రావాలని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని మొక్కు కోవడం జరిగిందన్నారు. అదే విధంగా సత్తెనపల్లి నుండి కన్నా లక్ష్మీనారాయణ శాసనసభ్యునిగా గెలుపొందాలని సాగర్‌మాతను వేడుకున్నట్లు తెలిపారు. భగవంతుని కరుణతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందని ఈ సందర్భంగా తెలుగు మహిళలు తెలియజేశారు.

## మాజీ సిఎం వై.ఎస్.జగన్‌ను కలిసిన జయవర్ధన్‌రెడ్డి కుటుంబసభ్యులు

**సత్తెనపల్లి, జూలై 2 ప్రభాతవార్త :** వైకాపా కేంద్ర కార్యాలయంలో మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి



బుధవారం సత్తెనపల్లికి చెందిన పాపసాని వెంకట జయవర్ధన్‌రెడ్డి తల్లిదండ్రులు సావిత్రి, భాస్కరరెడ్డి, సోదరుడు మణికంఠరెడ్డిలు కలిశారు. ఇటీవల వై.ఎస్.జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ళ పర్యటనలో పాల్గొన్న జయవర్ధన్‌రెడ్డి ఆకస్మికంగా గుండ పోటుకు గురై మరణించారు. జయవర్ధన్‌రెడ్డి కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఇప్పటికే రూ.10 లక్షలను ఆర్థిక సహాయంగా అందజేసింది. అదే విధంగా వారి కుటుంబానికి పూర్తి భరోసాను వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారు. ఇప్పుడు ఏ అవసరం వచ్చినా తనను నేరుగా కలవవచ్చని మాజీ సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

### -మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్

**పొన్నూరు, జూలై 2,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులను చేర్పించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని మండల విద్యాశాఖాధికారి కొల్లి విజయభాస్కర్ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలోని పాఠశాలను సందర్శించిన ఆయన పలువురు చిన్నారులకు పాఠశాలలో ప్రవేశాలను కల్పించారు. సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడు తూ ప్రభుత్వం పేద విద్యార్థుల విద్యాభ్యాసానికి పెద్ద ఎత్తున



నిధులు కేటాయించి అమలు చేస్తుందన్నారు. ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రితోపాటు యూనిఫాం దుస్తులు, మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో మెరుగైన విద్యాబోధన జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల సేవలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యుత్తు సరఫరా నిలిపివేత

**తెనాలి, జులై 2 (ప్రభాతవార్త) :** విద్యుత్ సబ్ స్టేషన్లో మరమ్మత్తులు మరియు విద్యుత్ లైన్లను అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించు పనుల జరుగుతున్న కారణంగా, గురువారం పట్టణంలో పలు ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏపీసీపిడీసీఎల్ డిప్యూటీ ఇంజనీర్ బి.అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని చినరావూరు రైల్వేస్టేషన్ రోడ్డు, డొంకరోడ్డు, డిపోరోడ్డు, చినరావూరు, రామలింగేశ్వరపేట, ఇండస్ట్రియల్స్ ఎస్టేట్, సుందరయ్య నగర్, గాంధీచౌక్, ప్రకాశం రోడు , నారాయణ స్వామి హాస్పిటల్‌రోడ్డు, రజక చెరవు రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, కావున వినియోగదారులు గమనించి విద్యుత్‌శాఖ వారికి సహకరించవలసిందిగా కోరారు.

## రైతులు తప్పనిసరిగా బిల్లులు అడిగి తీసుకోవాలి

### -మండల వ్యవసాయాధికారి ఆర్.వెంకటేశ్వరరావు

**పొన్నూరు, జూలై 2,ప్రభాతవార్త:** రైతులు వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, విత్తనాలు, ఇతర సామాగ్రి కొనుగోలు చేసే సమయంలో సంబంధిత షాపుల యజమానుల వద్ద నుంచి




కొనుగోలు చేసిన వాటికి బిల్లులు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఆర్. వెంకటేశ్వరరావు సూచించారు. మండల పరిధిలోని గోళ్ళమూడి పాడు గ్రామంలో బుధవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడా రు. వరి విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా అధీకృత డీలరు వద్దనే బిల్లు తీసుకోవాలన్నారు. వరి విత్తనాలను విత్తన శుద్ధి చేసిన తర్వాత మాత్రమే చల్లాలని సూచించారు. కిలో వరి విత్తనాల కు మూడు గ్రాములు కార్బండి జమ్ మందును కలిపి వరి విత్తనాలను శుద్ధి చేసి వెద పద్ధతిలో సాగు చేయాలన్నారు. దీని ద్వారా వరిలో వచ్చే పాముపొడ తెగులు, అగ్గి తెగులును తొలి దశలో నివారించ వచ్చన్నారు. కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్సీ కార్డులు పొందాలన్నారు. ఈ పంట నమోదును తప్పనిసరిగా చేయిం చుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, సర్పంచి పరుచూరి రాజ్యలక్ష్మి, వ్యవసాయ సహాయకులు ఎ.అరుణ, ఎంపీఈవో ఎస్. సురేష్‌బాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తెదేపాతోనే సాధ్యం

### -మైనార్టీ నాయకుడు పఠాన్ పిరోజ్‌ఖాన్

**పొన్నూరు, జూలై 2,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సుపరిపాలన చేయగల సత్తా ఒక్క టిడిపి ప్రభుత్వానికే ఉందని ఆ పార్టీ నియోజకవర్గ మైనార్టీ నాయకుడు పఠాన్ పిరోజ్‌ఖాన్ అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు



కార్యక్రమంలో భాగంగా పట్టణంలో పలు వార్డుల్లో నాయకులు, కార్యకర్తలు పర్యటిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేస్తున్న పథకాలను, అభివృద్ధిని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్నీ హామీలను నెరవేరుస్తున్న ఘనత టిడిపిదేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. గత వైకాపా హయాంలో రాసక్ష పాలన సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలందరూ సుఖసంతోషాలతో హాయిగా జీవిస్తున్నారన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు ఏ మేరకు అందాయో అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ బాజిసాహెబ్, షేక్ బాబ్జి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా ఏపిలో సభ్యత్వ రుసుం రద్దు

### -దర్శకులు దిలీప్‌రాజా

**తెనాలి, జులై 2 (ప్రభాతవార్త) :** మూవీ ఆర్టిస్ట్స అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ 24విభాగాల (మా-ఏపి) యూనియన్‌లో సభ్యులుగా చేరడానికి ఎలాంటి సభ్యత్వ రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, మా ఏపి వ్యవస్థపకులు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. స్థానిక మా ఏపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ సినీ పరిశ్రమలో 24 విభాగాల్లో పని చేస్తున్న నటీ నటులు, సాంకేతిక నిపుణులు మా ఏపీలో సభ్యత్వం తీసుకోవచ్చని ఆయన



పేర్కొన్నారు. మధ్యలో దళారుల ప్రమేయం లేకుండా సరాసరి ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలి పట్టణంలో గల మా ఏపి ప్రధాన కార్యాలయంతో నేరుగా సంప్రదించవచ్చని ఆయన సూచించారు. అయితే సభ్యత్వం తీసుకుంటే సినామాల్లో ఛాన్సులు ఇప్పిస్తామని తాము భరోసా ఇవ్వడం లేదని దిలీప్‌రాజా స్పష్టం చేశారు. ఆయా వ్యక్తుల ప్రతిభ ప్రాతిపదికనే అవకాశాలు వస్తాయన్నారు. మా ఏపిలో సభ్యత్వం నూరుశాతం గుర్తింపు కార్డుగా వేరెవ్వరూ ఆంధ్రాలో అభ్యంతరాలు పెట్టకుండానూ అలాగే ఆంధ్రాలో అభ్యంతరాలు పెట్టకుండానూ అలాగే ఆంధ్రాలో సభ్యులు సంక్షేమం కోసం పని చేస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. పారదర్శకతకు లోబడి సభ్యత్వం కోసం ఎవరి దగ్గర నుండి సభ్యత్వం రుసుం రెండు వేల రూపాయలు తీసుకోకుండా మా ఏపీ తీర్మానాన్ని బుధవారం ఆమోదించినట్లుగా ఆయన వివరణ ఇచ్చారు. గతంలో రెండువేల రూపాయలున్న సభ్యత్వం రుసుమును నేటి నుండి రద్దు చేస్తున్నట్లుగా ఆయన ప్రకటించారు. తాజాగా ఆగస్ట్‌లో సంస్థాగత ఎన్నికలను నిర్వహిస్తుందని ఇందులో ప్రొడక్షన్ బాయ్ నుండి దర్శకుడు వరకు ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చని దిలీప్‌రాజా చెప్పారు. 24విభాగాల సాంకేతిక నిపుణులు ఎన్నికల్లో పోటీకి అర్హులని తెలిపారు. ఆసక్తిగల వారు తెల్లకాగితంపై వివరాలతో మా ఏపీ కార్యాలయం, ఆలపాటి నగర్ సుల్తానాబాద్ తెనాలి 522201గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్‌కు ఆధార్ కార్డు, మూడు పాస్ పోర్టు ఫోటోలు జతపరుస్తూ ఆయా రంగాల్లో వారికున్న అనుభవాన్ని నమోదు చేసి ఈనెల 31లోగా పంపించవలసిందిగా ఆయన కోరారు. ఈ సమావేశంలో నటులు మిలటరీ ప్రసాద్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

### - పాస్టర్లు జాన్‌మార్కు,ప్రమీలారాణి

**కొల్లిపర,జూలై 2 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని పాస్టర్లు జాన్‌మార్కు,ప్రమీలారాణి అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపరలో 160 వ రక్షణ సైన్య వ్యవస్థాపక దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాస్టర్లు జాన్‌మార్కు,ప్రమీలారాణి మాట్లాడుతూ ఉన్నదానిలో తోటివారికి



సాయం చేయటమే క్రీస్తు బోధనల పరమార్థం అన్నారు.అనంతరం పాస్టర్లు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో సంఘస్తులు,వైద్యాధికారులు,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమతో ఆహ్వానిస్తున్నాం..బెదిరింపులతో కాదు : ఎమ్మెల్యే జూలకంటి

### - తెదేపాలోకి భారీగా చేరిన వైకాపా నేతలు

**మాచర్ల, జులై 2 ప్రభాతవార్త:** మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేతృత్వంలో శిరిగిరిపాడులో బుధవారం ప్రారంభించిన సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం ప్రజల హర్షధ్వానాల మధ్య సంబరంగా సాగింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అప్రతిహతంగా జరుగుతున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమాన్ని చూసి ఆకర్షితులైన వెల్దుర్తి మండల వైసీపీ నాయకులు పెద్దఎత్తున టీడీపీలోకి క్యూ కట్టారు. వైసీపీ సీనియర్ నాయకులు, మండల పరిషత్ అధ్యక్షులు అలుగుమల్లి సంజీవ్‌రెడ్డి, గంగలకుంట ఎంపీటీసీ దాసరి చిన శ్రీనివాసరావు, వెల్దుర్తి ఎంపీటీసీ రాయనూతల లక్ష్మి, శిరిగిరిపాడు-2 ఎంపీటీసీ రమావత్ బోడిబాయి, శిరిగిరిపాడు హాస్పిటల్ ఛైర్మన్ దిర్శినాల హనిమిరెడ్డి, గంగలకుంట మాజీ సర్పంచ్ వెంకటరామయ్య, మాజీ ఎంపీటీసీ గండూరి వెంకటమ్మలతోపాటు పెద్దసంఖ్యలో వార్డు వమెంబరున్ల, మాజీ ప్రజాప్రతినిధులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితోపాటు మండలంలోని పలు గ్రామాల నుంచి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులైన దాదాపు 100 కుటుంబాలకుపైగా టీడీపీ కండువా కప్పుకున్నారు. పార్టీలోకి వస్తున్న వారికి ఎమ్మెల్యే జూలకంటి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**ప్రేమతో ఆహ్వానిస్తున్నాం.. బెదిరింపులతో కాదు!**

కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే హద్దుగా పెట్టుకుని పనిచేస్తున్న



విధానాలు మెచ్చి వైసీపీ నాయకులు ఆ పార్టీని వదిలి టీడీపీలోకి వస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. వైసీపీ వీడుతున్న నాయకులను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయడం కానీ, భయభ్రాంతులకు గురిచేయడం కానీ లేదన్నారు. ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో మాత్రమే టీడీపీలోకి వస్తున్నారన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన రాజకీయాలను ఉద్దేశించి ఆయన విమర్శించారు. ఐదేళ్ల కాలంలో పిన్నెల్లి సోదరులు టీడీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టించి మరీ కండువా మార్పిడి రాజకీయాలకు తెర తీశారని గుర్తు చేశారు. చంద్రబాబు దార్శనికతతో మాచర్ల నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో పాలన, రాజకీయాలు నడుస్తుంటే పచ్చని పల్లెల్లో చిచ్చు రాజేయాలని మాజీ ఎమ్మెల్యే ప్రయత్నాలు సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడి కేసులో నిందితునికి14 రోజుల రిమాండ్



**మాచర్ల, జులై 2 ప్రభాతవార్త:** టీడీపీ కార్యకర్తపై దాడి కేసులో మాచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్, వైసీపీ నేత తురకా కిషోర్‌కు 14 రోజుల రిమాండ్ విధించారు. 2019లో దుర్గి మండలం జంగమహేశ్వరపాడులో టీడీపీ కార్యకర్త పాశం అమరయ్యపై దాడి కేసులో కిషోర్ నిందితుడు. దుర్గి పోలీసులు కిషోర్‌ను మాచర్ల జూనియర్ సివిల్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి శ్రీనివాస్ కల్యాణ్ రిమాండ్ విధించారు.

## మంగళగిరి రోటరీ క్లబ్‌కు అవార్డుల పంట

**మంగళగిరి, జులై 2, ప్రభాతవార్త:** హైదారాబాద్ హైదవ గౌరిక్ కన్వెన్షన్ లో 29 జూన్ 2025 ఆదివారం జరిగిన రోటరీ జిల్లా 3150 అవార్డ్స్ నైట్



ఎక్స్‌ట్రా మైలర్స్ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి 25 అవార్డులను కైవసం చేసుకుంది. బుధవారం ఉదయం మంగళగిరి గణపతి నగర్ లోని రోటరీ ఆఫీసులో జరిగిన విలేకరుల సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి 202425 సంవత్సరపు అధ్యక్ష కార్యదర్శులు గాజుల శ్రీనివాసరావు, అందె మురళీ మోహనరావు, రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి గెలుచుకున్న అవార్డులను ప్రదర్శించి వివరాలు తెలియచేసారు. రోటరీ యాక్షన్ ప్లాన్ చాంపియన్ తో సహ పలు విభాగాలలో ప్రతిష్టాత్మక గోల్డ్ అవార్డులు, పలు అంశాలలో సిల్వర్ అవార్డులు మరియు ప్రశంసా పత్రాలు రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కైవసం చేసుకుందనీ, క్లబ్ ప్రెసిడెంట్ గాజుల శ్రీనివాసరావు రోటరీ జిల్లా 3150 ఆంధ్రా రీజియన్ లో ఉత్తమ ప్రెసిడెంట్ గోల్డ్ అవార్డు, క్లబ్ సెక్రెటరీ అందె మురళి మోహన రావు రోటరీ జిల్లా 3150 మొత్తంలో ఉత్తమ సెక్రెటరీ గోల్డ్ అవార్డు, అనిల్ చక్రవర్తి ఔట్ స్టాండింగ్ డిస్ట్రిక్ట్ కొ ఛైర్మన్ అవార్డు పొందారని తెలియచేసారు. రోటరీ క్లబ్ మంగళగిరి నిర్వహించిన కృత్రిమ కాళ్ళ పంపిణీ ప్రొజెక్టు, పశు వైద్యశాల నవీకరణ ప్రొజెక్టు, స్కూల్లలో ఆర్వో ప్లాంట్లు నెలకొల్పటం వంటి ప్రతిష్టాత్మక ప్రొజెక్టులకు ప్రత్యేక ప్రశంసా పత్రాలు లభించాయని తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రొజెక్టులను గుర్తిస్తూ జిల్లా గవర్నరు శరత్ చౌదరి అవార్డుల కమిటీ ఛైర్మన్ డా విష్ణు బాబు ఈ అవార్డులను అందించారని రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి డైరెక్టర్లు, సభ్యులు భారీ ప్రొజెక్టులను నిర్వహించడానికి అహర్నిశలూ శ్రమించారనీ తెలియచేసారు.ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి, ప్రెసిడెంట్ ప్రెగడ రాజశేఖర్, సెక్రెటరీ పరెపల్లి నిరంజన్ గుప్తా, డైరెక్టర్లు వడ్లమూడి శ్రీనివాసరావు, రావెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష ఘన సన్మానం

**మంగళగిరి, జులై 2, ప్రభాతవార్త :** మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్త్ సెంటర్ సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. హెల్త్ సెంటర్ సిబ్బంది, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష ను శాలువాలతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. వైద్యులు



నిస్వార్థ సేవకు అంకితభావానికి ప్రత్యేకతలు అన్నారు. మాతృ గర్భంలో నలుసుగా జీవితం ప్రారంభమైనప్పటి నుంచి బ్రతుకు నావ తీరం దాటేదాకా ప్రతి మజిలీలో ఏదో రకంగా వైద్యుడు సేవలు మానవాళికి అవసరమన్నారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా సృష్టించిన కల్లోలంలో ప్రాణాలకు తెగించి సేవలందించారన్నారు. హెల్త్ సెంటర్ కు నిర్ణీత సమయాలకు తూచా తప్పక హాజరై, పేద బడుగు వర్గాల ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు సిబ్బందిని కూడా తన సొంత మనుషుల చూసుకుంటూ రోగులు, సిబ్బంది ఆదరాభిమానాలు పొందుతున్న మా మంచి డాక్టర్ అనూష మేడం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ వరలక్ష్మి, డీఈఓ సత్య, ఎల్ టీ దిల్షా, ఎంపీహెచ్ఏఫ్ విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, ఎల్జీఎస్ ఇమ్రాన్, శ్రీమతి శాంతి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై ఇస్తున్న వరి విత్తనాలను రైతులు సద్వినియోగించుకోవాలి

### -మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి

**కొల్లిపర,జూలై 2 ప్రభాతవార్త:** సబ్సిడీపై ఇస్తున్న వరి విత్తనాలను రైతులు సద్వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి




అన్నారు.బుధవారం మండల పరిధిలోని అత్తోట,కుంచవరం గ్రామాలలో వ్యవసాయాధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వరి విత్తనాలు నాటేటప్పుడు రైతులు తప్పనిసరిగా వ్యవసాయాధికారుల సూచనలు..సలహాలు పాటించాలన్నారు .వరి విత్తనాలు 25 కిలోల బస్తా ధర రూ.1075లు ఉండగా రైతులకు సబ్సిడీపై రూ.950 లకు ఇస్తున్నట్లు తెలిపారు.రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలను పంపిణీ చేసి విత్తనాలు నాటేటప్పుడు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తగిన సూచనలు..సలహాలు ఇచ్చారు.కార్యక్రమంలో నాయకులు వ్యవసాయ విస్తరణాధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకై ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ప్రచారం

**విజయవాడ, జూలై 2, ప్రభాతవార్త :** ఖరీఫ్ 2025 సీజన్‌కోసం అమలు చేస్తున్న రాష్ట్రాల్లో తమ 'పంట బీమా వారం' అవగాహన ప్రచారాన్ని ప్రారంభించినట్లు ఎస్‌బిఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండి అండ్ సిఇఒ నవీన్ చంద్ర తెలిపారు. ప్రధానమంత్రి పసల్ బీమా యోజన కింద రైతులకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమంలో నమోదును ప్రోత్సహిస్తున్నామనా న్నారు. వాతావరణ ప్రమాదాల నుండి రక్షణకు జూలై 1నుండి 7 వరకు యుపి, ఎంపి, ఉత్తరాఖండ్, అస్సాం, తమిళనాడు, ఏపి తో సహా ఆరు కీలక రాష్ట్రాల్లో ప్రచారం చేస్తూ నమోదు కార్య క్రమం నిర్వహిస్తున్నామని, మహిళారైతులకు ప్రత్యేక అవుట్‌రీచ్ సెషన్లుంటాయన్నారు.

## పొదుపు చేసుకోండి అధిక రుణం పొందండి

### - డీఆర్‌డిఏ ఏపిఎం రమాదేవి

**కొల్లిపర,జూలై 2 ప్రభాతవార్త:** డ్వాక్రా సంఘాలు బ్యాంకులలో సక్రమంగా పొదుపు చేసుకుంటే అధిక రుణం పొందటానికి అవకాశం ఉందని డీఆర్‌డిఏ ఏపిఎం రమాదేవి పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర స్త్రీశక్తిభవనంలో డ్వాక్రా మహిళలతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు ప్రతి నెలా సక్రమంగా సమావేశాలు నిర్వహించటం వలన సంఘం మరింత బలోపేతం అవుతుందన్నారు.బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలన్నారు.సమావేశంలో సీసీలు విజయకుమార్,మధు,పూర్ణిమ,ఎమ్ఎస్ఏ సీతామహాలక్ష్మీ పాల్గొన్నారు.



## ప్రాణం పోసే వైద్యుడు దైవంతో సమానం అందుకే వైద్యనారాయణో హరి అన్నారు

**గుంటూరు క్రైమ్,జూలై 2,ప్రభాతవార్త :** ప్రాణం పోసే వైద్యుడు దైవంతో సమానమని అందుకే వైద్యనారాయణో హరి అన్నారని ఆంధ్ర ప్రైమ్ హాస్పటల్ చైర్మన్ దేగల ప్రభాకర్ అన్నారు.వైద్యుల దినోత్సవాని




న్ని పురస్కరించుకొని నాజ్ సెంటర్‌లోని ఆంధ్ర ప్రైమ్ హాస్పటల్లో ప్రపంచ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.హాస్పటల్ చైర్మన్ దేగల ప్రభాకర్ వైద్యులతో కలసి కేక్ కట్‌చేసి వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యులను ప్రజలు ప్రత్యక్ష దైవాలుగా భావిస్తారని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైద్య వృత్తిని అంకిత భావంతో నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమాజంలో వైద్యులు అందిస్తున సేవలకుగుర్తింపుగా ప్రపంచంలోనే అత్యంత గొప్పవైద్యులు,బెంగాల్ రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ బిదన్ చంద్రరాయ్ జ్ఞాపకార్థం వారు అందించిన సేవలకు గుర్తుగా వారి జయంతి,వర్ధంతి రోజు జూలై 1న ప్రతి ఏడాది దేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నట్లు వివరించారు.కనిపించని దేవుడు మనకు జన్మనిస్తే,మన కళ్ళముందు కనిపించే వైద్యుడు అనుక్షణం మన ఆరోగ్యాలు కాపాడుతూ ఎన్నో పునర్జన్మలు ప్రసాదిస్తున్నాడని అన్నారు.కార్యక్రమంలో హాస్పటల్ వైద్యులు అచ్చంశెట్టి అన్వేష్,కాసుల సాయి రాజశేఖర్,జల్లెపల్లి తేజస్వీ,చెరుకూరి జగదీష్,బడుగు పవన్‌కుమార్,అందె కోటి వెంకటేశ్వరరావు, మాధవిలత,ఊటుకూరి గోపి,కె.సునీల్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు అందిన నూతన ఏకరూప దుస్తులు

**తిరువూరు, జులై 2, ప్రభాతవార్త :** జగన్నాధపురం కాలనీలో ఎంపియుపి ప్రాథమిక పాఠశాలల నందు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఏకరూప దుస్తులు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశానుసారం 18వార్డు కౌన్సిలర్ జీడిమళ్ల సత్యవతి, ఉదారపు



మార్కండేశ్వరావు, వార్డు తెదేపా అధ్యక్షులు సోమవరపు శ్రీనివాసరావు, పులిశేఖర్ ప్రధాన కార్యదర్శి టిడిపి నాయకులు సోమవరపు నాగేశ్వరరావు, ఆలపాటి గంగరాజు, సుంకర లత, వార్డు నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం

## నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు

**గురజాల, జూలై 2 ప్రభాతవార్త:** మండలంలోని మాదుగులలో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు



అన్నారు. బుధవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుతో కలిసి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యాన రాష్ట్రంలోని విద్యార్థులకు ఇబ్బంది లేకుండా, నాణ్యమైన విద్య కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్, మధ్యాహ్న భోజనం పథకం నాణ్యత, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం, ఒక సంవత్సరం కాలంలోనే అనేక మార్పులు సాధించామన్నారు. విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.

**యేడాది పాలనలో ఎంతో అభివృద్ధి : ఎమ్మెల్యే యరపతినేని**

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన యేడాదిలోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. విద్యా వ్యవస్థలో గత ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో ఒకరికే ఇచ్చే వారని, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యాన ప్రతి విద్యార్థికి తల్లికి వందనంతో ప్రతి కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే వారందరికీ అందించారన్నారు. దేశ చరిత్రలో ఇది ఎక్కడా లేదని, కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందన్నారు. విద్య వ్యవస్థలో పెనుమార్పులు, విద్యార్థులకు ఇచ్చే స్కూల్ దుస్తుల నుంచి బ్యాగు, పుస్తకాలు అన్నిట్లో నపాణ్యత, స్కూల్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన కోసం ఉపాధ్యాయుల నియామకం, మారుమూల పల్లెల్లో స్కూల్స్ ఏర్పాటు, వాటి అభివృద్ధి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఒక్క సంవత్సరం కాలంలోనే పిల్లల ఉజ్వల భవిష్యత్ కోసం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు



చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ కుడికాలువ చైర్మన్ పులుకూరి కాంతారావు, టీడీపీ గురజాల మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, పదో వార్డు కౌన్సిలర్ నేలవల్లి బొల్లయ్య, పోటు నాగేశ్వరరావు, టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సుపరిపాలనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, జులై 2 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అందిస్తున్న సుపరిపాలనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇంటింటికీ



టీడీపీ కార్యక్రమాన్ని వెల్దుర్తి మండలం శిరిగిరిపాడు నుంచి ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను మండల పార్టీ శ్రేణులు ఘనంగా ఆహ్వానించాయి. గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని గ్రామంలో ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్రంలో, మాచర్ల నియోజకవర్గంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం, దోపిడీ, రాష్ట్రంపై, ప్రజలపై వేసిన ఆర్థిక భారాల గురించి వివరించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడారు.

**సూపర్‌సిక్స్ పథకాల హామీకి కట్టుబడి ఉన్నాం**

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా లక్షల కోట్లు ఖర్చు చేసి సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి అమలు చేస్తుందని ఎమ్మెల్యే వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా ప్రజలకు ఏం కావాలో వాటిని తుచ తప్పకుండా సీఎం చంద్రబాబు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రూ.40 కోట్లతో రాజధాని పనులు ప్రారంభించి రాష్ట్రానికి రాజధాని ఆవశ్యకతను చంద్రబాబు చాటారన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వంతో దగాపడ్డ ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలను తిరిగి చెల్లిస్తున్నామన్నారు. సామాజిక పింఛన్లు, కార్పొరేషన్ల రుణాలు, ఉచిత గ్యాస్ సిలిండరల్లు, తల్లికి వందనం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశానికే ఏపీ ప్రభుత్వం తలమానికంగా నిలిచిందన్నారు. అన్నదాన సుఖీభవ, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం పథకాలు త్వరలో అమలు కానున్నాయని ధీమా వ్యక్తం చేశారు.

**నేరస్తులు, గంజాయి బ్యాచ్, బెట్టింగ్ రాయుళ్లే దోస్తులు!**

ప్రపంచం సైతం చీదరించుకునే నీచ రాజకీయ వేత్త జగన్‌రెడ్డి అని. ఆయనకు నేరస్తులు, గంజాయి బ్యాచ్, బెట్టింగ్ రాయుళ్లే దోస్తులని ఎమ్మెల్యే జూలకంటి ఎద్దేవా చేశారు. ఈవీఎంలు ధ్వంస రచనకర్త, మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి విఘాతకుడైన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లిని జైల్లో ములాఖత్‌తో ప్రారంభించిన జగన్ ఓదార్పుల పరాకాష్ట బెట్టింగ్ రాయుడి విగ్రహం ప్రారంభోత్సవం వరకు వచ్చిందన్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి సొంత బాబాయి హత్య కేసునే గాలికొదిలేసిన దౌర్భాగ్యుడు జగన్ అని విమర్శించారు. రూ.10 లక్షల కోట్లు అప్పులు చేయడమే కాకుండా మైన్స్, ల్యాండ్, శ్యాండ్, వైన్ అంటూ కాదేదీ దోపిడీకనర్హం అన్నట్లు అయిదేళ్ల రాష్ట్రాన్ని హోల్‌సేల్‌గా లూటీ చేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండలం, తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి కుర్రి శివారెడ్డి, కళ్లం రామాంజిరెడ్డి, వజ్రం నాయక్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొలిఏకాదశి వినుకొండ తిరునాళ్లను ఘనంగా నిర్వహిస్తాం

## -చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీవీ,జీడీసీసీబీ చైర్మన్ మక్కెన

**వినుకొండ,జులై2,ప్రభాతవార్త:** ఈ నెల 6తేది తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని వినుకొండ కొండపై వేంచేసి ఉన్న రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని దరి ్శంచుకొనేందుకు కొండకు తరలివచ్చే లక్షలాది మంది



భక్తులకు ఎటువంటి ఇబ్బందులు,అసౌకర్యం తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. కొండపై ఈ మేరకు కొండపై జరుగుతున్న తిరునాళ్ల ఏర్పాట్లను జీడీసీసీబీ చైర్మన్ మక్కెనతో కలిసి జీ.వీ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ భక్తులు కొండపైకి వెళ్లడంలో ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా పోలీసులు సెక్యూరిటి కలి ్పంచేలా చర్యలు చేపట్టామన్నారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ, అన్నదానం, మెడికల్ స్టాల్ ్సను ఏర్పాటు చేయాలని ఏ ఒక్కరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. అలాగే మెట్ల మార్గం ద్వారా చిన్న కొండపైకి కూడా భక్తులు వెళ్లేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. హిమాలయ గురూజీ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి దర్శనం ఉంటుందన్నారు. అందరి సహకారంతో కలిసికట్టుగా పని చేసి పండగను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు మానుకొండ శివప్రసాద్, మున్సిపల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్,జూలై 2,ప్రభాతవార్త :** ఏపి ప్రజలకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.నియోజకవర్గ పరిధిలోని 18వ డివిజన్



రామనామాక్షేత్రం 5వ లైన్‌లో రూ.93లక్షలతో సిసి రోడ్డు,సీసి డ్రైను ్ల, 24వ డివిజన్‌లోని పీకల వాగుపై రూ.28లక్షలతో కల్వర్టు నిర్మాణానికి మొత్తం రూ.1.21కోట్లు అంచనాల వ్యయంతో నిర్వహించ తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి,నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర (నాని)లు శంకుస్థాపన చేశారు.అనంతరం లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.అదే విధంగా డాక్టర్ ్డే సందర్భంగా చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ సుస్మితను ఎమ్మెల్యే,మేయర్‌లు సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రజలువిధ్వంసం నుండి వికాసం వైపు నడిచి ఏడాది పూర్తయిందని అభివృద్ధి సంక్షేమం అమలు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని గడిచిన వైసీపీ పాలనలో మంత్రులు,ఎమ్మెల్యేలు 4సంవత్సరాల తర్వాత కూడా ప్రజల్లోకి వెళ్ళడానికి భయపడ్డారని,వారు చేసిన అనినీతి,విధ్వంసం,హత్యారాజకీయాలు అలా ఉండేవని,తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన ఏడాది సందర ్భంగా ప్రజలు సంబరాలు చేసుకున్నారని,ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తూ తాము "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి గర్వంగా వెళ్తున్నామని ప్రజలు చేత "ఇది మంచి ప్రభుత్వం" అనిపించేలా ముందుకు వెళ్తున్నామని,ప్రజలందరి మద్దతు తమ ప్రభుత్వానికే ఉంటుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల రమణ,అడకా పద్మావతి,ఉప్పుథల సాంబ,రాజీవ్ ఆనంద్,ఉల్లి గోపాలకృష ్ణ,వజ్రాణం హరిబాబు,జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,ఆళ్ళ హరి,అడపా బాబు,బాబు,బుడే,తుమ్మల నాగేశ్వరరావు,కోటేశ్వరరావు, జానీభాషా,ప్రమీల,ఈడే మురళీ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పలు ప్రాంతాలలో పర్యటించిన నగర కమిషనర్

**గుంటూరు తూర్పు, జులై 2 (ప్రభాతవార్త) :** నగరపాలక సంస్థ పరిధిలో ప్రధానంగా శివారు ప్రాంతాల్లో అవుట్‌ఫాల్ డ్రైన్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, అంతర్గత డ్రైన్‌లు మేజర్ డ్రైన్లలో కలిసే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెష్‌ల వద్ద నిలిచే వ్యర్థాలను తొలగించాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. బుధవారం కమీషనర్ రెడ్డిపాలెం, విష్ణుశనగర్, పోస్టల్ కాలనీ, వర్కర్స్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుద్ధ్య పనుల డ్రోన్ ద్వారా పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ల వారీగా తమ పరిధిలో డ్రైన్ల శుభ్రంపై దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య కార్మికులు తప్పని సరిగా మధ్యాహ్నం సమయంలో అంతర్గత డ్రైన్ల శుభ్రం చేయాలని ఆదేశించారు. వార్డ్‌ల వారీగా ఖాళీ స్థలాలు యజమానులను గుర్తించి స్థలాలు శుభ్రం చేసుకోవాలని నోటీసులు ఇవ్వాలన్నారు. స్పందించని వారి స్థలాల్లో జీఎంసి బోర్డ్‌లను ఏర్పాటు చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులను ఆదేశించారు. ప్రజల నుండి అందే ఫిర్యాదులను ప్రాధాన్యతగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిఎంసి పిజిఆర్ఎస్ లేదా నేరుగా అందే ఫిర్యాదులు, అర్జీల్లో కొన్నింటికి నేరుగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తామన్నారు. సచివాలయ కార్యదర్శులు, ప్రజలకు మరింత జవాబుదారీగా ఉండాలన్నారు. ఆయన వెంట డిఈఈ రమేష్‌బాబు, కార్పొరేటర్ కె.రంగారెడ్డి, ఇంజనీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్ష

**సత్తెనపల్లి, జూలై 2 ప్రభాతవార్త :** సత్తెనపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అధికారులతో కలిసి



సమీక్ష నిర్వహించారు. స్థానిక ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో వివిధశాఖల ఆధ్వర్యంలో నిర్వహించే సంక్షేమం గురించి వివరించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను లబ్ధిదారులకు అందించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు.

# అంగన్‌వాడీలను సమర్థవంతంగా నిర్వహించాలి

## -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జూలై 2,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలోని



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న నిత్యావసరాలను, గ్రుడ్లను, పాలు తదితరాలను ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఎంత మంది చిన్నారులున్నారు, వారికి అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకొన్నారు. గతంలో కంటే ప్రస్తుతం అంగన్‌వాడీ సేవలు పారదర్శకంగా ఉన్నాయని చెప్పారు. అంగన్‌వాడీ నిర్వాహకులు చిన్నారులకు ఆట, పాటలతో చిన్న చిన్న పదాలను, పద్యాలను, కథలను నేర్పించాలన్నారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ వెంట నాయకులు, కార్యకర్తలున్నారు.

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం వేడుకలు

## -ముజావర్ల కమిటి సభ్యుడు మొల్లా కరీమ్

**పొన్నూరు, జూలై 2,ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీక మొహర్రం వేడుకలని ముల్లా ముజావర్ల కమిటి సభ్యులు మొల్లా కరీమ్ అన్నారు. తొమ్మిది రోజులపాటు ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తు



న్నట్లు చెప్పారు. ఏడవ రోజును పురస్కరించుకొని పీర్ల చావిడిలో హాజరత్ అలీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ నెల 4వ తేదీన తొమ్మిదవ రోజును పురస్కరించుకొని చిన్న షరగతులు, పెద్ద షరగతులు, నౌబాత్, సన్నాయి, బ్యాండ్ తాషా పకీర్ల మేళ వాయిద్యాలతో పూలతో అలంకరించి పీర్ల గుండంలో నడవడం అత్యంత ప్రసిద్ధమైన వేడుకని చెప్పారు. ఈ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కమిటి కోరారు. ఈ కార్యక్రమంలో హైదర్, గబ్బర్‌బాషా, సంధాని, నజీర్, ఖాదర్, అల్లాబక్షి, నజుముద్దీన్, ఖలీల్‌బాషా, బాజి, గౌస్, రహంతుల్లా, అర్షద్, జలీల్, ఇమ్రాన్, జైనులాబద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన డిఐఈవో గా పదవి బాధ్యతులు చేపట్టిన జికె జుబేర్

**బాపట్ల,జులై2,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా నూతన డిఐఈవో గా జికె జుబేర్ బుధవారం బాధ్యతులు చేపట్టారు.ఇప్పటి వరకు డిఐఈవో గా పదవి నిర్వహిస్తున్న ఏర్రయ్య పదివి విరమణ చేయడంతో పిట్టలవానిపాలెం ప్రభుత్వ



కళాశాల ప్రిన్సిపాల్ పనిచేస్తున్న జికె జుబేర్‌ను డిఐఈవోగా బాధ్యతలను ఉన్నతాధికారులు ఉత్తర్వులును అందించారు.నూతనం గా బాధ్యతలు చేపట్టిన జుబేర్ జిల్లా కలెక్టర్ జె వెంకట మురళిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు

## - 12 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**చిలకలూరిపేట,జులై2,ప్రభాతవార్త:** పట్టణంలో ఇటీవల కాలంలో ద్విచక్రవాహనాల దొంగతనాలు ఎక్కువయ్యాయి. వీటిపై ప్రత్యేక దృష్టి సారించిన పట్టణ సిఐ పి రమేష్, పట్టణ ఎస్ఐలు ఈ



దొంగతనాలపై నిఘా ఏర్పాటు చేశారు. కాగా బుధవారం ఉదయం 6 గంటల సమయంలో పోలిరెడ్డి పాలెం కొత్త హైవే బ్రిడ్జి వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒకరు నరసరావుపేట వైపునుంచి స్కూటిపై వస్తూ పోలీసులను చూసి స్కూటి వెనుకకు తిప్పుకొని వెళ్లిపోవటానికి ప్రయత్నించారు. పట్టణ ఎస్ఐ హజరత్తయ్య, తనిఖీ చేస్తున్న పోలీసులు అతనిని వెంటపడి పట్టుకున్నారు. అతనిని పూర్తిస్థాయిలో పట్టణ సిఐ పి రమేష్ విచారించగా చిలకలూరిపేట పట్టణం, మరియు చుట్టుప్రక్కల ప్రాంతాలలో మోటార్ సైకిళ్లు దొంగతనాలు చేసినట్లు తెలిపారు. దొంగతనం చేసిన మోటారు సైకిళ్లను నరసరావుపేట రోడ్డులో ఉన్న పాడుబడిన డబ్బాల వారి గౌడౌన్ పక్కన ఉన్న చెట్ల పొదలలో దాస్తున్నారు. ముద్దాయిలకు డబ్బులు అవసరమైనప్పుడు ఒకొక్కక్కదాన్ని తీసి అమ్మటానికి దాసిపెట్టినట్లు వారు విచారణలో తెలియచేశారు. మొత్తం ముగ్గురు కలిపి ఈ దొంగతనాలు చేసినట్లు మొదట పట్టుకున్న ముద్దాయి తెలిపారు. వీరిలో పట్టణంలోని పురుషోత్తమపట్నానికి చెందిన పోలాసు ఉదయ్‌కిరణ్, పట్టణంలోని సుగాలీ కాలనీకి చెందిన బాణావత్ జస్వంత్ నాయక్, సుగాలికాలనీకి చెందిన మరొకరు పొడావత్ బాలస్వామి నాయక్‌లు ఉన్నారు. వీరు ముగ్గురు కలసి పట్టణం, చిలకలూరిపేట పరిసర ప్రాంతాలలో దొంగతనం చేసిన 12 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో గతనెల 1వ తేదిన విశాల్‌మార్ట్ ఎదురు పార్క్‌చేసిన రెండు స్కూటీలు, జూన్23వ తేదిన కళామందిర్ సెంటర్ వద్ద సురక్షస్టోర్స్ ఎదురుగా పార్క్ చేసిన రెండు స్కూటీలు, జూన్ 24వ తేదిన చైతన్య కళాశాల ఎదుట పార్క్‌చేసిన ఒక బుల్లెట్, జూన్ 19వ తేదిన శ్రీనివాస ఫంక్షన్ హాల్ ఎదురు పార్క్‌చేసిన రెండు ద్విచక్ర వాహనాలు, మే 27 వతేదిన మార్కండేయనగర్‌లో ఇంటిముందు పార్క్ చేసిన ఒక మోటార్ సైకిల్, మే 24వ తేదిన పురుషోత్తమపట్నంలో ఇంటిముందు పార్క్ చేసిన ఒక స్కూటీ, 2024 నవంబర్ 1వ తేదిన పెదకాకానీలో దొంగతనం చేసిన ఒక బుల్లెట్, మే 30 వతేదిన తెనాలి రూరల్ మండలం వెలుగు గ్రామంలో దొంగతనం చేసిన మోటార్ సైకిళ్లను వీరి వద్దనుంచి స్వాధినం చేసుకున్నట్లు పట్టణ సిఐ పి రమేష్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలియచేశారు. ఈ దర్యాప్తులో పట్టణ సిఐకు సహకరించిన వారలో పట్టన ఎస్ఐ పి హజరత్తయ్య, కానిస్టేబుల్ ఎస్ వేణుకుమార్, వి హరీష్‌లు ఉన్నారు. కాగా ముద్దాయిలను స్థానిక కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు.

# ఏడాది కూటమి పాలనలో లక్షాయాభైవేల గృహాలు పూర్తి

## -జనసేన రాష్ట్ర నాయకులు పెంటేల బాలాజీ

**చిలకలూరిపేట,జులై 2,ప్రభాతవార్త:** గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుక



ున్నారని, కూటమి ప్రభ ుత్వం అధికారంలోకి వచ్చాక నాటి పాలనలో జరిగిన సంఘటనలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో ప్రజలు విస్తుపోతున్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో వైసిపి ప్రభుత్వం చేసినదంతా అర్భాటమేనని, ఇళ్లుకాదు ఊళ్లు కడుతున్నామని చెప్పిన జగన్ గత ఐదు సంవత్సరాల కాలంలో కేవలం పూర్తిచేసింది రెండు లక్షల అరవై వేల గృహాలు అన్న నిజం ఇప్పుడు వెలుగులోకి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలోనే లక్షా యాభైవేల గృహాలు పూర్తిచేసిందని వివరించారు. జగనన్న కాలనీ పేరుతో అప్పట్లో కొండలు, గుట్టలు, స్మశానాల దగ్గర, ఊరు చివరనున్న స్థలాలను అధికధర వెచ్చించి, కొనుగోలు చేసి వైసిపి నేతలు జేబులు నింపుకున్నారని, ఆ కాలనీల పేరుతో అంతులేని అవినీతి చేశారని బాలాజీ ఆరోపించారు. చిలకలూరిపేటలో సైతం ఇటువంటి అవినీతి చోటు చేసుకుందని, ఈ విషయంలో కోట్ల రూపాయిలు చేతుల మారాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల మంజూరు చేసిన 12లక్షల మందిలో మూడు లక్షల 54వేల గృహాలలో ఒక్క ఇటుక కూడా పడలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మధ్యలో నిలిచిపోయిన ఎస్‌సి,ఎస్‌టి,బిసి, ఆదివాసి గిరిజనులకు గత ప్రభుత్వం కేటాయించిన నిధులకంటే అదనపు సాయం ప్రకటించిందన్నారు. ఎస్‌సి, బిసిలకు రూ 50వేలు, ఎస్‌టిలకు రూ 75వేలు, ఆదివాసీలకు రూ లక్ష రూపాయిలు అదనపు సాయం అందించిన ఇళ్ల నిర్మాణం వేగవంతం చేసిందని తెలిపారు.

# పౌరాణిక ఏకపాత్రాభినయం పోటీలలో భద్రా అవార్డు సాధించిన సింగరకొండయ్య చౌదరి

**చిలకలూరిపేట,జులై2,ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ పట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి పౌరాణిక ఏకపాత్రాభినయ పోటీలలో మండలంలోని మద్దిరాల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా గోరంట్ల సింగరకొండయ్య చౌదరి తన అత్యుత్తమ ప్రదర్శనను ప్రదర్శించి భద్రా అవార్డును సాధించారు. ఈ అవార్డును అశ్వారావుపేట,



వైరా శాసనసభ్యుడుజె ఆదినారాయణ, రాందాసు నాయక్ చేతులమీదుగా సింగరకొండయ్య చౌదరి అందుకున్నారు. జాతీయ స్థాయి పౌరాణిక నాటకపోటీలు ఎక్కడ జరిగినప్పటికి సింగరకొండయ్య చౌదరి అక్కడకు వెళ్లి తన ప్రదర్శనలతోఅక్కడ వారిని రంజింపచేసి ప్రథమ బహుమతులు సాధించడం సింగరకొండయ్యకు ఆనవాయితీగా వస్తుంది. సింగరకొండయ్య చౌదరి ఈ అవార్డు సాధించడం పట్ల మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, నాతాని ఉమామహేశ్వరరావు, తెలప్రోలు వీరయ్యచౌదరి, జక్కంపూడి సీతారామారావు, కళాపోషకులు చిట్టిపోతు మస్తానయ్య, పేర్ని వీరనారాయణ, జంపని భాస్కరరావులు అభినందనలు తెలియచేశారు.

# ఘనంగా నేషనల్ డాక్టర్స్ డే

**పిడుగురాళ్ల, జూలై 2 ప్రభాతవార్త:** పిడుగురాళ్ల పట్టణంలో డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన నేషనల్ డాక్టర్స్ డే కార్యక్రమాన్ని మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ భరత్‌కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోటూరి చంద్రబోస్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పిడుగురాళ్ల డాక్టర్స్ లోగోను ఆవిష్కరించి డాక్టర్ బీసీ రోయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రబోస్ మాట్లాడుతూ పల్నాటి ప్రజలకు జీవిత కాలంగా ఎంతో సేవలు అందిస్తున్న సీనియర్ వైద్యులకు డాక్టర్ ఆఫ్ డిస్టింక్షన్ అవార్డులు 2025 సంవత్సరంకు గాను డాక్టర్స్‌ను ఎంపిక చేసి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కారంపూడికి చెందిన శ్రీవెంకటేశ్వర నర్సింగ్ హోం డాక్టర్ నాయుడు వసంతరావు, పిడుగురాళ్లకు చెందిన చిగురుపాటి హాస్పిటల్ డాక్టర్ సీసీ సుబ్బారావు, నీరజ నర్సింగ్ హోం డాక్టర్ బాదం శివారెడ్డి, విజయ నర్సింగ్ హోం డాక్టర్ కెవి సుబ్బారావు, రామకృష్ణ నేత్రాలయం డాక్టర్ ఆలా సాంబశివరావులకు అవార్డులను అందించారు. 40 యేళ్లుగా ప్రజలకు ఎంతో సేవలు అందిస్తూ మానవ సేవే మాధవ సేవగా తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ప్రజలకు వైద్య సేవలందించిన డాక్టర్స్‌ను సన్మానిచుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 99 బ్రాంచ్‌లు ఉండగా పిడుగురాళ్ల బ్రాంచ్ డాక్టర్



భరత్‌కుమార్ అధ్యక్షతన 17వ స్థానంలో ఉందన్నారు. డాక్టర్ భరత్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైద్య విధానానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వ్యతిరేకమన్నారు. దాని వల్ల ప్రజలకు సరైన వైద్యం అందదు అన్నారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి, గురజాల, కారంపూడి మండలాలకు చెందిన డాక్టర్లు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలపై తీసుకున్న ఏకపక్ష చర్యలు మానుకోవాలి

**పిడుగురాళ్ల, జూలై 2 ప్రభాతవార్త:** కొందరు అధికారులు ప్రైవేటు పాఠశాలలపై అతిగా స్పందించడం పాఠశాలలపై త్రీ మెన్ కమిటీలు తనిఖీలను అమలు చేయడం దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు పాఠశాల జేఏసీ సభ్యులు బుధవారం అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ కొంత మంది తప్పుడు ఫిర్యాదుల వలన నోటీసులు జారీ చేయడం వాటిని వెంటనే అమలు చేయమనడం కొంత మంది అధికారులు అగౌరవ హెచ్చరికలు జారీ చేయడం పాఠశాల యాజమాన్యాల హక్కులను కాలరాస్తున్నార న్నారు. వాటి వలన పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు కూడా కలవరపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం 55 శాతం కంటే ఎక్కువ మందిని విద్యార్థులకు విద్యస్తున్నారని, 85 శాతం ప్రైవేటు స్కూల్స్ ప్రభుత్వం చేసే ఖర్చు కంటే తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. కొందరు అధికారులు తీసుకునే చర్యల వలన ప్రైవేటు పాఠశాలలకు అంతరాయం కలిగితే 10 వేల మంది యాజమాన్యంతో పాటు మూడు లక్షల మంది సిబ్బంది, 40 లక్షల మంది విద్యార్థులపై ప్రభావం పడుతుందని, ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు మానుకోవాలని కోరారు. ఈ చర్యలను ఖండిస్తూ గురువారం రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల బందును పాటిస్తున్నాయని కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పల్నాడు ప్రైవేటు స్కూల్స్ జేఏసీ సభ్యులు పీజేఎన్ దన్, ఎం వెంకట్రామయ్య, జి శ్రీనివాసరెడ్డి, వి సతీష్‌రెడ్డి, ఏ రామకృష్ణ, రామయ్య, చంద్రశేఖర్, అడపా శ్రీనివాసరావు పాల్గొన్నారు.